

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వసంతంలోకి
వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం.. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 52 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, జూన్, 8, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


# నేడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ



- కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి చోటు..!
- మీనాక్షి నట రాజన్‌తో రెండు గంటల పాటు చర్చలు..!

**హైదరాబాద్, జూన్,7,తెలంగాణ పత్రిక:** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం .. దీంతో రేపే కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతలు అంటున్నారు. ఇప్పటికే గవర్నర్ రేపు అందుబాటులో ఉండాల్సింది గా ప్రభుత్వం గవర్నర్ కార్యదర్శికి సమాచారం ఇచ్చింది. ఇక హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొత్త మంత్రుల ఎంపిక కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ మంత్రులతో, టిపిసిసి అధ్యక్షుడితో మంతనాలు జరుపుతున్నారు.. ఇదే విషయంపై శుక్రవారం నాడు రేవంత్ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ తో రెండు గంటల పాటు చర్చలు జరిపారు.. హైకమాండ్ మంత్రి వర్గ విస్తరణపై తెలిపిన అభిప్రాయాలను రేవంత్ తో మీనాక్షి పంచుకున్నారు.. ఇక రేవంత్ మంత్రి వర్గంలో ఆరుగురికి చోటు ఉండగా ప్రస్తుత విస్తరణలో ముగ్గురికి లేదా నలుగురికి అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం .. కొత్త మంత్రి వర్గంలో రెడ్డి, ఎస్సీ, బిసి, మైనార్టీలకు చోటు దక్కవచ్చని అంటున్నారు.. దీనిపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

## జూలై నెలలో కొత్త మున్సిపాల్టీ ఎన్నికలు..!



**హైదరాబాద్, జూన్,7,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల కు ప్రభుత్వంఈనెల చివరి వారం లేదా జులై తొలి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధి కారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు,వార్డు మెంబర్ల పదవీ కాలం 2024 జనవరి 31న ముగిసింది. జిల్లా, మండల పరిషత్తులంటే ఎంపీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన, జెడ్పీటీసీల పదవీకాలం జులై 3వతేదీన ముగిసింది.మున్సిపాలిటీలు, కార్పొరేషన్లవిషయానికి వస్తేచాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం జనవరి 26,2025న ముగిసింది.కొన్నింటికి2021లోఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం ఇంకాఉంది. ఈపదవీకాలం ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్,ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలకు 2021లోఎన్నికలు జరిగాయి. వీటి పదవీకాలం 2026లో ముగియనుంది.



## ముస్లింలకు గవర్నర్, సీఎం రేవంత్ బక్రీద్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, జూన్,7,తెలంగాణ పత్రిక:** ముస్లిం సోదరులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవం త్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈద్ ఉల్అజ్ పండుగ త్యాగ స్ఫూర్తిని, అత్యున్నత భక్తిని సూచిస్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశాలని పేర్కొన్నారు.

## మీలాగే పెళ్లి చేసుకోను

రాహుల్ గాంధీతో యువతి ఆసక్తికర సంభాషణ

- బీహార్ పర్యటనలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- మహిళా సంవద్ కార్యక్రమంలో యువతితో ఆసక్తికర చర్చ
- రాహుల్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానన్న రియా పాశ్వాన్
- ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేసిన యువ కార్యకర్త..



**న్యూఢిల్లీ, జూన్,7:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఒక యువతి మధ్య వివాహం అంశం గురించి జరిగిన సంభాషణ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. బీహార్ రాష్ట్ర పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ, అక్కడ ఏర్పాటు చేసిన 'మహిళా సంవద్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన యువతతో ఆయన ముచ్చటించారు. ఈ క్రమంలోనే, రియా పాశ్వాన్ అనే యువతి రాహుల్ గాంధీతో జరిపిన సంభాషణకు సంబంధించిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. రియా పాశ్వాన్ ఒక సామాజిక కార్యకర్త. ముఖ్యంగా నెలసరి సమయంలో పాటించాల్సిన పరిశుభ్రతపై ఆమె సోషల్ మీడియా వేదికగా అవగాహన కల్పిస్తుంటారు. బీహార్‌లో జరిగిన మహిళా సంవద్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, రాహుల్ గాంధీతో మాట్లాడుతూ పెళ్లి అంశంపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

## నిందలు, దండాలు, చందాలు..

### ఇదే కాంగ్రెస్ పాలన: కేటీఆర్



**హైదరాబాద్, జూన్,7,తెలంగాణ పత్రిక:** గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దండాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కార్ నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది అంటు మండిపడ్డారు కెటీఆర్.

## రూ.7 కోట్లతో ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి



- మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ,తెలంగాణ పత్రిక:** కనగల్ మండలం ధర్వేశిపురంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని రూ.7 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం పరిసమాప్తి అయ్యాయి. మూడు రోజులుగా పూజాది కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. చివరి రోజు శనివారం ఉదయం ఆలయం వద్ద 108 కళాశాలలతో అష్టోత్తర శతక అభిషేకం కార్య క్రమ ంతో పాటు మహా పూర్ణ హుతి, త్రిశూల స్థానం, నిరాజ నం, మంత్రపుష్పం వంటి కార్యక్ర మాలు నిర్వహించారు.

## నేడు మాగంటికి కేసీఆర్ పరామర్శ..

### ఏఐజీకి వెళ్లనున్న బీఆర్ఎస్ అధినేత



**హైదరాబాద్, జూన్,7,తెలంగాణ పత్రిక:** గుండె సమస్యతో తీవ్ర అస్వస్థతకు గురై దవాఖానలో చేరిన బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీ నాథ్‌ను పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరామర్శించనున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఆదివారం హైదరాబాద్ లోని ఏఐజీ దవాఖానకు వెళ్లనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. తీవ్రమైన ఛాతీ నొప్పితో బాధపడిన గోపీనాథ్ గురువారం సాయంత్రం కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయనకు అక్కడ వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతున్నది. మాగంటి ఆరోగ్యం విషమంగా ఉన్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు కేసీఆర్ దవాఖానకు వెళ్లి పరామర్శించనున్నారు.

## బార్లకు దరఖాస్తులు..

### ఎక్సైజ్ శాఖకు రూ.36.68 కోట్ల భారీ ఆదాయం..!



**హైదరాబాద్, జూన్,7,తెలంగాణ పత్రిక:** జీహెచ్ఎంసీ, రాష్ట్రంలోని ఇతర జిల్లాల పరిధిలో కొత్తగా ఏర్పాటు చేయనున్న బార్ల కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. ఈ దరఖాస్తుల రుసూం ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.36.68 కోట్ల ఆదాయం సమకూరింది. జీహెచ్ఎంసీ పరిధిలో 24 బార్లు, రంగారెడ్డి, మహబూబ్ నగర్,నిజామాబాద్ జిల్లాలో4బార్లు ఏర్పాటు చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఇటివలే ఓ ప్రకటన జారీ చేసింది. ఈ నెల 6వరకు దరఖాస్తులకు గడువు విధించింది. ప్రకటించిన ప్రాంతాల్లో బార్లు ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు దారులు పెద్ద ఎత్తున పోటీ పడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో 24 బార్లకు 3,520దరఖాస్తులు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్,నిజామాబాద్ జిల్లాలో 4బార్లకు 148 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులతో ఎక్సైజ్ శాఖకు రూ.36.68 కోట్ల ఆదాయం వచ్చిందని ఆశాఖ పేర్కొంది.

## ఇంటర్ స్టూడెంట్స్ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం..

### మొదటి సంవత్సరంలో చేరేందుకు 15 వరకు గడువు పెంపు..



**హైదరాబాద్, జూన్,7,తెలంగాణ పత్రిక:** ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఈ నెల 15 వరకు గడువు పెంచుతున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి డా.వి.ఎస్. అలగు వర్షిణి తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వున్న 239 విద్యా సంస్థల్లో 2025- 26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థులు చేరేందుకు (రిపోర్టింగ్) చివరి తేదీ ఈ నెల7 వరకు ఉంది. తాజాగా ఈ గడువును 15 వరకు పొడిగించినట్లు టీ.జీ.ఎస్.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ.ఎస్ కార్యదర్శి డా. వి.ఎస్. అలగు వర్షిణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఠాణా వద్దే భార్య నరికివేత



**మైసూరు:** చామరాజనగర పట్టణ పోలీసు స్టేషన్‌వద్ద భార్యను కొడవలితో నరికి చంపిన కిరాతక భర్త గి రీష్‌ను పట్టణ స్టేషన్ పోలీసులు బంధించారు. సోమవారపేటె స్టేషన్ మఠం వద్ద ఉండగా పట్టుకుని జిల్లాస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. తరువాత హత్యాస్థలానికి తీసుకెళ్లి స్థల మహజరు జరిపారు. కేసు గురించి అతని నుంచి సమాచారం సేకరించి జిల్లా జైలుకు తరలించారు. పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో గిరీష్ తన భార్య విద్య ను బుధవారం మధ్యాహ్నం ఇష్టానుసారంగా వేటకొడవలితో నరికి చంపి పరారు కావడం తెలిసిందే. ఠాణా దగ్గరే మహిళ హత్యకు గురికావడంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అతని వేధింపులను తట్టుకోలేక ఆమె కోయంబత్తూరులో తలదాచుకుంది. గిరీష్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు గాలించి తీసుకొచ్చారు. మళ్లీ సతాయించడంతో బాధితురాలు పోలీసులకు మొరపెట్టుకోగా ఆమెను ఆశ్రయ కేంద్రంలో ఉంచారు. అక్కడకు కూడా వెళ్లి సైకో భర్త గొడవపడేవాడు, ఆమె ఫోన్‌ని కూడా లాక్కున్నాడు. దీంతో ఆ రోజు ఠాణాలో ఫిర్యాదు చేసి ఆశ్రయ కేంద్రానికి ఒంటరిగా వెళ్తుండగా కిరాతకుడు నరికి పరారయ్యారు.

## మేడిగడ్డ బరాజ్‌లో ఆరుగురు గల్లంతు

- ఈతకు వెళ్లిన సమయంలో ఘటన
- కొనసాగుతున్న గాలింపు చర్యలు
- అంబట్‌పల్లి, కొర్లకుంటలో విషాదఛాయలు



**మహదేవపూర్, జూన్,7,తెలంగాణ పత్రిక:** ఈతకు వెళ్లి ఆరుగురు యువకులు గల్లంతైన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధి అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బరాజ్‌వద్ద జరిగింది. స్థానికుల కథనం ప్రకారం..శనివారం 8మంది స్నేహితులు మేడిగడ్డ బరాజ్‌లోకి ఈతకు వెళ్లారు. ఆరుగురు గల్లంతు కాగా, ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. అంబట్‌పల్లికి చెందిన పత్తి మధుసూదన్ (18),పట్టి శివ మ నోజ్ (15),తొగరి రక్షిత్(13), కర్నాల సాగర్ (16), మ హాముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన పండు (18), రాహుల్ (19) మేడిగడ్డ బరాజ్‌లోకి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. వారితోపాటు వెళ్లిన పట్టి శివమణి, పట్టి వెంకటస్వామి సురక్షితంగా బయటప డ్డారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి,ఎస్పైపవన్‌కు మార్ ఘటనా స్థలానికి చేరుకొని గాలింపుచర్యలు చేపడుతున్నారు.

## ఫిట్‌నెస్‌లేని స్కూల్ బస్సులపై చర్యలు

### ట్రాన్స్‌పోర్టు జాయింట్ కమిషనర్ ఎం చంద్రశేఖర్‌గౌడ్

**హైదరాబాద్, జూన్,7,తెలంగాణ పత్రిక:** ఈనెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులను రవాణా చేసే విద్యాసంస్థల వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలని రవాణాశాఖ విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,677 విద్యాసంస్థల బస్సులు ఉంటే ఇప్పటి వరకు 17,020 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని,మిగిలిన 8,657 బస్సులు కూడా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు.

# దండేపల్లి కేంద్రంలో మృగశిర కార్తి సందర్భంగా ఉచిత చేప మందు పంపిణీ



తెలంగాణ పత్రిక జూన్ 7 దండేపల్లి:మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రానికి చెందిన రంగసాయి ప్రేమ్ రాజ్ - భూలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఈనెల 9న సోమవారం మృగశిర కార్తి సందర్భంగా ఉచిత చేప మందు పంపిణీ చేయడానికి దండేపల్లి మండల కేంద్రంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈరోజు చేపమందు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. చేపముందు వేసుకోవడానికి ఇతర రాష్ట్రాల నుండి ఒకరోజు ముందు వచ్చే వ్యాధిగ్రస్తులకు కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రేమ సాగర్ భోజన వసతి కల్పించడం జరుగుతుంది. వివరాలకు ఈ క్రింది సెల్ నంబర్లకు కాల్ చేయండి. సెల్ నంబర్స్ 9866885308,9440707416,9640376530-9908401985

# బక్రీద్ ఈద్ అల్-అధా ప్రార్ధనలో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి



తెలంగాణ పత్రిక.,(ఆసిఫాబాద్): ఈ రోజు బక్రీద్ (ఈద్ అల్-అధా ) సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆహ్వానమేరకు ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన ఈద్గాలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు బీ ఆర్ ఎస్ యువ నేత కోవ సాయినాథ్ గారు ముస్లిం సోదర సోదరిమనులకు రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బక్రీద్ ప్రార్ధన లో పాల్గోని ముస్లిం మత పెద్దలను ఆప్యాయంగా పలకరించి ఒకరినొకరు మంచి మనసుతో కలిసి ఉండాలని కోరారు. త్యాగం, దాతృత్వం, కరుణ వంటి మంచి విలువలను ఈ పండుగ తెలియజేస్తుందని . ఈ పవిత్రమైన రోజున ప్రతి ఒక్కరి కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలని శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేములవాడ లో ప్రైవేట్ పాఠశాలపై చర్యలు శూన్యం

## పాఠశాలల దోపిడీ మొదలైంది.పోతు అనిల్



వేములవాడ, జూన్,7, తెలంగాణ పత్రిక. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో బిఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ లో ప్రైవేట్ పాఠశాలలో దోపిడీ మొదలైందిని బుక్స్ పేరుతో 5000 నుండి 12000 వేల వరకు మరియు ఫీజుల పేరుతో దోపిడీ మొదలు పెట్టిందిని విద్యాశాఖ మాత్రం ఇంకా నిద్ర లోనే ఉన్నారుని ఇప్పటికైనా కలెక్టర్ ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలు నిర్వహించి పర్మిషన్ మౌలిక వసతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలిని అమ్మకాల పన్నుల శాఖ వారు వెంటనే వేములవాడ పట్టణంలోని బుక్ సెల్లర్స్ తనిఖీ చేయాలిని వేములవాడ విద్యా అధికారి పట్టణంలో పుట్టగొడు గుల్ల వెలుస్తున్న పాఠశాలలు పర్మిషన్ లేకున్నా అడ్మిషన్స్ తీసుకుంటు అధిక డబ్బులను వసూలు చేస్తునరుని పాఠశాల లో విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యను విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలిని మాట్లాడారు ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు మీరు కట్టే ప్రతి రూపాయికి పూర్తి సమాచారం అడగలిని వేములవాడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో బుక్స్ అమ్ముతూ నిబంధనల కు విరుదంగా పాఠశాలలు నడుస్తున్నాయిని వాటి తీసుకోకపోతే బి ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 07):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ,14,15,16, తేదీలలో మూడు రోజుల పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. రాజకీయ శిక్షణ , తరగతుల ముఖ్య ఉద్దేశం రాబోయే రోజుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజాకర్షక వ్యతిరేక విధానాల వ్యతిరేకతను ఎండగట్టడానికి , పోరాటాలకు వేదికగా జిల్లా నాయకులకు ఈ శిక్షణ తరగతులు ఎంతో దోహద పడతాయి అని భావిస్తూ, ఈ రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లాలోని ప్రజానీకం, వ్యాపార వర్గాలు, బిజినెస్ దారులు, కాంట్రాక్టర్ లు మీ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని జిల్లా సిపిఎం పార్టీ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, పార్టీ నాయకులు రామంచా అశోక్, కుడుకల గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## -టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ -ఉద్యోగ,ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం -ఐదు డిఏలకు ఒక డి ఎ ప్రకటించడం విడ్డూరం హామీలు నెరవేర్చాలి



పాలకుర్తి,జూన్ 07(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారిని నిర్లక్ష్యం చేస్తున్నాడు. ఇది ముఖ్యమంత్రికి తగదు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం దాటవేత వైఖరి ప్రదర్శిస్తున్నది, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం డిఏ ప్రకటించిన వెంటనే దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం డిఏ ప్రకటించాలి.దాని ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో ఐదు డిఏలు పెండింగ్లో ఉండగా కేవలం ఒక డి ఎ ప్రకటించడం విడ్డూరంగా ఉంది.ఎన్నికలకు ముందు అప్పటికే బకాయి ఉన్న మూడు డి ఏ లను అధికారంలోనికి రాగానే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతము 5 వాయిదాల డి ఎ లు బకాయి ఉండగా ఒక వాయిదా డి ఏ మాత్రమే మంజూరు చేసి, మరో పది నెలల తర్వాత మరో డిఏ ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. పది నెలల తర్వాత ఇవ్వబోయే కరువు భత్యాన్ని ఇప్పుడే ఇచ్చినట్టుగా ప్రకటించుకోవడం ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపిస్తుంది. ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలి.ఉద్యోగుల జిపిఎఫ్ టీఎస్ జిఎల్ఐ లలో తాము దాచి పెట్టుకున్న సొమ్మును వారి ఆర్థిక అవసరాలకు వాడుకుని ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా, వైద్య బిల్లులు చెల్లించకుండా, సంవత్సరాల తరబడి పెండింగ్లో పెట్టడం ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందించి రిటైర్డ్ అయిన వారికి పెన్షనరీ ప్రయోజనాలు చెల్లించకుండా ఆర్థికంగా వేధించడం శోచనీయము. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరచిన హామీలనే డిమాండ్ గా చేసుకుని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తుండగా ప్రభుత్వం అనేకమార్లు ఉద్యోగ జేఏసీతో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి క్యాబినెట్ సమావేశంలో కేవలం ఒక డి ఎ చెల్లిస్తామని చెప్పి ఉద్యోగులకు మొండి చేయి చూపడం ఉద్యోగులను వంచించడమే.

# ప్రజాపాలనలో పేదల సొంతింటి కల సాకారం

## -కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి-ఆరుట్లలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన నాయకులు



మంచాల జూన్ 07 (తెలంగాణ పత్రిక):-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆరుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన నూతన ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు వచ్చేలా చూస్తామని పేదోడు సొంతింట్లో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచులు సుంకరి పాండరీనాథ్, అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసిలు నూకం సత్తయ్య, లాల గారి శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార బౌరమ్మ, లక్ష్మణ్, కోరే యాదమ్మ, బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్ మంచాల మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండి బురాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం



సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 07 తెలంగాణ పత్రిక : ఆస్తమా రోగులకు బత్తిన సోదరులు ప్రతీ ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో రేపటి నుండి అంటే ఆదివారం నుండి రెండు రోజుల పాటు జరిగే చేప ప్రసాదం పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. చేప ప్రసాదం నిర్వాహకుడు బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రోగులు, వారి సహాయకుల కోసం భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. మృగశిర కార్తె సందర్భంగా బత్తిన సోదరులు పంపిణీ చేసే చేప ప్రసాదం పంపిణికి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమయ్యే చేప మందు పంపిణీ సోమవారం కూడా కొనసాగనుంది. దీనితో ఈ చేప ప్రసాదం పంపిణీకి కేవలం తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఒడిసా, చత్తీస్ ఘఢ్ తదితర రాష్ట్రాల నుంచి అస్తమా బాధితులు వస్తుంటారు. ఫిష్ మెడిసిన్ తీసుకునేందుకు గాను ఇప్పటికే ఎగ్జిబిషన్ మైదానానికి ఉబ్బస వ్యాధి గ్రస్తులు రావడం మొదలు కాగా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు షెడ్లు, ఫ్లడ్ లైట్లు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచారు. జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్, జలమండలి మంచినీటి సరఫరా ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీని దివంగత బత్తిన హరినాథ్ గౌడ్ కుమారుడు అమర్ నాథ్ గౌడ్, సోదరుడు గౌరీశంకర్ లు పంపిణీ చేయనున్నారు..

# మెరుగైన విద్య ప్రభుత్వం పాఠశాలలోనే సాధ్యం



తెలంగాణ పత్రిక :మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బడిబాట కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు జూలూరి వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ మెరుగైన వసతుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక చేయబడిన ఉపాధ్యాయులచే స్వచ్ఛమైన ఇంగ్లీష్ మీడియం బోధన, విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం ఇలాంటి వసతులు విద్యార్థులకు కనిపిస్తూ మెరుగైన విద్య రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, కనుక విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయాలంటే ప్రభుత్వ బడిలోనే చదివించి పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతున్నాను. బడిహీడు పిల్లలను బడిలోచేర్పించాలని, పిల్లల భవిష్యత్తుకు గ్రామ యువత ముందుండి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ బడులకు సహకరిస్తారని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు..

## త్యాగాన్ని చాటే ఖుర్బానీ.. దాని ప్రత్యేకత...



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 07 :- ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈద్ అల్ అజ్హా (బక్రీద్ ) పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పంజా కట్టుకున్న ముస్లిలు సంప్రదాయ దుస్తుల్లో మసీదులను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం 8 గంటల నుంచే మసీదుల్లో నమాజ్ నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో మసీదులో వేలాదిమంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇచ్చోడ మండలం లో ని కోకస్ మన్నూర్ గ్రామం లో ప్రార్థనలు అనంతరం ఒకరికొకరు ఆలింగనంతో శుభాకాంక్షలు తెలుపుకుంటూ సౌభ్రాతృభావాన్ని చాటుకున్నారు. మోల్ సాబ్... మహమ్మద్ ఇబ్రహీం బక్రీద్ పండగ బక్రీద్ పండుగకు ఇస్లామిక్ పవిత్ర గ్రంథాల్లో విశేష ప్రాధాన్యత వివరణ... హజరత్ ఇబ్రాహీం అల్లాహ్‌కు తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడ్డ త్యాగానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. అల్లాహ్ ఆ త్యాగాన్ని గుర్తించి, కుమారుడి స్థానంలో గొర్రెను పంపాడన్న నమ్మకం ఉంది. ఆ విధంగా ముస్లింలు బక్రీద్ రోజున జంతువులను బలి ఇస్తారు. ఆ మాంసాన్ని కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, పేదలతో పంచుకుంటారు. ఇది త్యాగం, సేవ, సమానత్వానికి ప్రతీకగా భావిస్తారు. అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు భాగంగా పండుగ నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాయి.

# అనంతపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం









బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,07):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం లో భాగంగా ప్రయివేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిలుపునిచ్చారు. బడి బాటలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖా ముఖి కలుసుకొని ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరేలా చూడండి అని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామసభ కార్యక్రమంలో పాల్గొని ఎన్రోల్మెంట్ గురించి, ప్రయివేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి కలిసి వారికి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను వసతులను ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి వివరించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి గురుదేవ్,తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి రాజశేఖర్, ఏఏపిపి చేర్మెన్ నాయిని అంజలి, అంగన్వాడీ టీచర్ భారతి, అంజలి, తల్లిదండ్రులు, గ్రామప్రజలు, పాల్గొన్నారు.

# భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీక :జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 07 తెలంగాణ పత్రిక : కంటోన్మెంట్ లో బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బోయినపల్లి పెన్షన్ లైన్ ఈద్గా లో సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం స్మశానవాటికల్లో తమ కుటుంబ సభ్యులకు సమాధుల వద్ద పూలమాలలను సమర్పించి ప్రార్ధనలు చేసారు. ఈ సందర్భంగా బక్రీద్ పురస్కరించుకుని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హజ్రాత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీక గా ముస్లింలు బక్రీద్ జరుపు కుంటారని, వేటలను వేసి మాంసాన్ని పేదలకు, బందువులకు పంచుతారని ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో షకీబ్ హుస్సేన్, ఇమ్రాన్, చోటు, మౌలా, ఫారాద, సాయిబాబాయాదవ్, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా బక్రీద్ పండుగ

సంగారెడ్డి కాంసెన్సీ తెలంగాణ పత్రిక ) జూన్ 7:బక్రీద్ పండుగ సందర్భం గా సదాశివపేటలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల అభిమంది ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రెండు ప్రధాన పండుగలలో రంజాన్ తర్వాత అంతటి ప్రాముఖ్యమైన పండుగ ఈదుల అజా దీనినే బక్రీద్ గాని కూడా అంటారు. ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ ను జరుపుకుంటారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలు కుర్బానీ ఇవ్వడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఒక గొర్రె పొట్టేలు మా%శీ%సాన్నీ మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని నిరుపేదలకు పంచి పెడతారు, మిగిలిన భాగాలలో రెండో దాని బంధువులకు, మూడో భాగాన్ని తమ కోసం ఉంచుకుంటారు. ఇది పురాతన కాలం నుండి సాంప్రదాయంగా కొనసాగుతుందన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

కొండపాక, జూన్7 (తెలంగాణ పత్రిక):సిఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరంగా మారిందని, ఈ పథకంతో నిరుపేదలకు ఎంతోమేలు జరుగుతుందని బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని దుద్దెడ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు షేక్ మదర్ బి. 58000 రూపాయలు. బూర్గుల లక్ష్మి గారికి 12000 రూపాయలు. ఆరేళ్ల అభిరామ్ 7500 రూపాయ లు చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చిక్కుడు భాను ముదిరాజ్, నాయకులు తిరుపతి శ్రీనివాస్, బసవరాజు నవీన్,చందు, కిమ్మసారం సంతోష్, గుర్రాల రాజు, గాదగోని రాకేష్ గౌడ్, ఆరేళ్ల అఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## అమెరికన్ అణు రియాక్టర్లు ప్రమాదంలో ప్రజా ప్రయోజనాలు

అణు ఇంధన రంగంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చెయ్యడానికి వీలుగా మోడీ ప్రభుత్వం మన చట్టాలను సవరించేందుకు సిద్ధపడుతున్నదని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (మే 19), తదితర వార్తా పత్రికలు వెల్లడిచేశాయి. అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన యంత్ర సాధనాల దిగుమతులతో పాటు ప్రతిపాదిత ప్లాంట్ల యాజమాన్య హక్కుల విషయమై కూడా చట్టాలలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వార్తా మాధ్యమాలు వివరించాయి. అణు ప్రమాదాలు సంభవిస్తే పౌర నష్టాలను భరించడానికి ఉద్దేశించిన 2010 నాటి చట్టం, అణు ఇంధన శక్తి చట్టం–1962లో సర్కారు వారు సవరణలు తీసుకు రానున్నారని ఆ వార్తా కథనాలు సూచిస్తున్నాయి. పార్లమెంట్‌ను ఉద్దేశించి నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఉదహరించినట్లు అణు ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు అవసరం అయ్యాయని, కొత్తగా నెలకొల్పనున్న చిన్న తరహా అణు రియాక్టర్ల కేంద్రాల (యస్.యం.ఆర్) యాజమాన్య హక్కులు ప్రైవేట్ సంస్థలకు దఖలు పరచడానికి అనువుగా 1962 నాటి అణు ఇంధన శక్తి చట్టాన్ని కూడా మోడీ సర్కారు సవరించే అవకాశం ఉన్నదని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక నివేదించింది. అణు ఇంధనానికి సంబంధించిన రెండు చట్టాలలో తీసుకురానున్న సవరణలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయన్న ప్రశ్నతో పాటు అణుశక్తి కేంద్రాల స్థాపనలో మన దేశానికి లేని, అమెరికా దగ్గర ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యం ఏమిటని కూడా మనం ప్రశ్నించాలి. అణుశక్తి ఉత్పత్తిలో అమెరికన్ ప్రైవేటు కంపెనీలు ఈ మధ్య కాలంలో సాధించిన మనం ఎరుగని ప్రత్యేక ప్రగతి ఏమన్నా ఉన్నదా? ఉంటే తప్పకుండా మనం అలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి మన పౌర నష్టాల పరిహార చట్టాన్ని పలుచన చేస్తున్నాం అన్నా%?%దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈ నాటి వరకు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అణు ఇంధన రంగాన్ని ప్రైవేటు యాజమాన్యానికి అప్పగిస్తున్నాం అన్నా అర్థం ఉండేదేమో. అలాంటి అవకాశాలు ఏమీ లేకుండానే మనం అమెరికన్ ప్రైవేటు వ్యాపార ప్రయోజనాల కోసం ఇంత ఉదారంగా మినహాయింపులు ఇవ్వడానికి దేనికి తహతహలాడుతున్నాం? ప్రజా ప్రయోజనాలకు, భద్రతకు నికరమైన రక్షణ కల్పించే చర్యలు చేపట్టకుండా హానికరమైన ఉత్పత్తుల తయారీకి ప్రైవేటు పరిశ్రమలకు అనుమతి ఇచ్చిన మూలంగా చవిచూసిన దారుణ పర్యవసానాలు ఏమిటో భోపాల్ విష వాయువుల ప్రమాదానంతరం మనం అనుభవించాం. చెర్నోబిల్ (రష్యా), ఫుకుషిమా (జపాన్) అణు కేంద్రాలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాద తీవ్రత భోపాల్ విష వాయు ఉదంతం మాదిరి స్థానికానికే పరిమితం కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా పెను ప్రభావం చూపిస్తాయి. ఆ ప్రభావాలు సుదీర్ఘ కాలంపాటు వెంటాడతాయి. ఇప్పుడు ఒక్కో ప్రశ్నకు తగిన జవాబు ఏమిటో పరిశీలిద్దాం. ప్రస్తుతం అమెరికన్ ప్రైవేటు అణు పరిశ్రమలు మన దేశానికి ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పరిజ్ఞానాన్ని అందివ్వనున్నాయా? మన దగ్గర లేని ఏ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడానికి మనం రూపొందించుకున్న పౌర నష్ట పరిహారాల చట్టాన్ని సడలించాలనుకుంటున్నాం? మనం ఉదారంగా ఏ అమెరికన్ కంపెనీలకు ఇంత భారీ రాయితీలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాం? అమెరికా గత 25 సంవత్సరాలలో కేవలం మూడంటే మూడు, అణు కేంద్రాలను నెలకొల్పి వినియోగంలోకి తెచ్చుకున్నది. టెన్నిస్ వ్యాలీ అథారిటీ ఆధ్వర్యంలో వాట్స్ బార్ యూనిట్–2ను 2016లో వినియోగంలోకి తీసుకు వచ్చింది. తదనంతరం జార్జియాలో ఓగ్‌టెల్ యూనిట్1, యూనిట్2 పేరిట మరో రెండు అణు కేంద్రాలను వరుసగా 2023, 2024 సంవత్సరాలలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ మూడు అణు కేంద్రాలను 'వెస్టింగ్ హౌస్' అనే ప్రైవేటు అమెరికన్ కంపెనీ నెలకొల్పింది. 2023లో వినియోగంలోకి వచ్చిన ఓగ్ టెల్ యూనిట్ 1 నిర్మాణం పూర్తి చేయ్యడానికి 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి పదిహేనేళ్ళ సమయం పట్టింది. నిర్మాణ వ్యయం తొలి అంచనాల కన్నా రెట్టింపయి 37 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. దక్షిణ కరోలినా రాష్ట్ర ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్ అథారిటీ కూడా ఇదే 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి రెండు ఎ.పి 1000 యూనిట్ల అణు కేంద్రాల నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ రెండు కేంద్రాలు 2020 నాటికి వినియోగంలోకి రావాలి. కానీ వెస్టింగ్ హౌస్ కంపెనీ ఈ అణు కేంద్రాల నిర్మాణానికి 9 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాక ఇక తమ వల్ల కాదని చేతులు ఎత్తేసింది. ఆర్థిక సమస్యల రీత్యా దివాళా తీసి తిరిగి దివాళా చట్టం చాప్టర్ 11 కింద రక్షణ పొంది 2018లో మరలా ఉనికిలోకి వచ్చింది. అణు కేంద్రాల నిర్మాణంలో పక్కా డిజైన్లు, పటిష్టమైన ప్రణాళిక, పరిమిత వ్యయం, నిర్ధారిత సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం అమెరికన్ కంపెనీలకు పెట్టింది పేరనేది కేవలం ప్రచార పటాటోపం అని వెస్టింగ్ హౌస్ రుజువు చేసింది. అణు కేంద్రాల నిర్మాణంలో బాగా పేరు మోసిన రెండు అమెరికన్ ప్రైవేటు కంపెనీలైన జి.ఇ, వెస్టింగ్ హౌస్‌లు దివాళా తీసిన కంపెనీలే. జి.ఇ కంపెనీ అణు విభాగాన్ని జపాన్‌కు చెందిన హిటాచీ కంపెనీ స్వాధీనం చేసుకుంటే, ఉత్తర అమెరికాలో అతి పెద్ద ఇంధన వ్యాపార సంస్థ అయిన కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ కంపెనీ వెస్టింగ్ హౌస్ అణు విభాగాన్ని స్వాధీనం చేసుకున్నది. ఒకసారి దివాళా ఎత్తి జాపాన్, కెనడా దేశాల స్వాధీన పెట్టుబడులతో తిరిగి వాణిజ్య కార్యకలాపాల కోసం తెరిచిపెట్టిన ఈ రెండు కంపెనీలు అణు కేంద్రాల నిర్మాణంలో మన దేశానికి కొత్తగా ఏం ఒరగబెడతాయి? మధ్య తరహా అణు కేంద్రాల (యస్.యం.ఆర్) గురించి అమెరికా ఊదరగొట్టుడు ప్రచారం చేస్తుంటే, మోడీ ప్రభుత్వం వంత పాడుతున్నది. సంకేతికంగా చూస్తే ఈ రియాక్టర్లు కొత్తగా ఎలాంటి ప్రధానమైన మార్పులు తీసుకొచ్చేవి కాదు. ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించి, భవిష్యత్తులో అవసరాలకు తగినట్లు ఇలాంటివి ఎన్ని కావాలంటే అన్ని నెలకొల్పుకోవచ్చు అంటూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సమర్థింపు వాదనలు పసలేనివి. 300–500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి నిర్దేశించిన ఈ అణు కేంద్రాలు సర్కారు వారు వాదిస్తున్నట్లు చిన్న చిన్న (అణు) విద్యుత్ కేంద్రాలు కాదు. భారీ అణు విద్యుత కేంద్రాలు నెలకొల్పడానికి భారీగా వ్యయం చెయ్యాల్సి వస్తుంది. దాని మూలంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు అధికంగా ఉంటుంది. అదే యస్.యం.ఆర్ ల ద్వారా అయితే ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది అనే వాదన కూడా కేవలం ఊహ మాత్రమే. పైన చెప్పుకున్నట్లు అణు కేంద్రాల నిర్మాణానికి అయిన వ్యయం ప్రాథమిక అంచనాల కన్నా రెట్టింపు అయితే అప్పుడు ప్రభుత్వం చేస్తున్న లాభనీతి వాదన అంతేసంగతులు. అలాగే ముందు మధ్యతరహా కేంద్రాలను స్థాపించుకుని భవిష్యత్ అవసరాల రీత్యా కేంద్రాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. తద్వారా నిర్మాణ, నిర్వహణా వ్యయాలు భారీగా ఆదా చేసుకోవచ్చు అనే వాదన కూడా అణు ఇంధన పరిశ్రమల వరకు చూస్తే రుజువుకి నిలబడేది కాదు. అమెరికన్ కంపెనీలు అణు ఇంధన ప్లాంట్ల సామర్థ్యాన్ని 500 మెగావాట్ల నుండి 1600 మెగా వాట్లకు పెంచిన సందర్భంలో సంక్లిష్టమైన డిజైన్లు, మార్పులతో ఖర్చులు తడిపి మోపెడు అయ్యాయి. ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. 'త్రీ మైల్ ఐలాండ్' (అమెరికా), ఫు–కుషిమా (జపాన్) అణు కేంద్రాలలో సంభవించిన ప్రమాదాలకు దారి తీసిన పరిస్థితులు ఇవే.

## డ్రగ్స్,సైబర్ నేరాల పై పోలీస్ కళాజాత



మఠంపల్లి, జూన్ 07(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు మఠంపల్లి ఎస్ ఐ బాబు మండల కేంద్రంలోనీ పెదవీడు గ్రామంలో సైబర్ నేరాలపైన, అన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్ ఐ పి.బాబు మాట్లాడుతూ ఎస్పీ కె. నరసింహ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు ప్రజలకు పోలీసుకు మైత్రి కలిగి ఉండడానికే పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని గ్రామ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసినారు. ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు ఉందన్నారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు.గ్రామంలో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు.మన గ్రామ వాతావరణం మన పిల్లల, యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది.సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డ్ లలో ఒకసారి నమోదైతే పేరు ఎప్పటికీ అలాగే నిలిచి పోతుంది.పెద్దలను చూసి యువత అదే మార్గంలో నడుస్తుంది.సమస్యలు సృష్టిస్తారు, గొడవలు పాల్పడతారు అని ఒక వ్యక్తిపై రౌడీ షీటర్, సస్పెక్ట్ షిటర్ గా పోలీసు రికార్డ్ లో నమోదైతే జీవితకాలం ముద్ర అలాగే ఉంటుంది.ఎలాంటి అల్లర్లు జరిగిన, ఎన్నికల సమయం వచ్చిన సమస్యలు సృష్టించే వ్యక్తిని ప్రతి సారి బైండోవర్ చేస్తాము. మీ ఇంటికి ఎన్నికల సమయంలో, ఇతర అత్యవసర సమయంలో పోలీసు వారు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు అంటే మీకు చెడు పేరు వస్తుంది. యువత ఒక్కసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే విషయంలో, పాస్ పోర్ట్, విసా పొందే విషయంలో పోలీసు అనుమతులు ఇవ్వబడవు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 8712686056 కి ఫిర్యాదు చేయవచ్చు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది. ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తాము, డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దు. సైబర్ మోసానికి గురి అయితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయవచ్చు. బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు. అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లడి ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు.రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా తాగి వాహనాలు నడపవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామంలోకి రానివ్వద్దు, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.గ్రామంలో ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయవద్దు.బియ్యంతో అక్రమ వ్యాపారం చేయొద్దు.పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలి.శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు.ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది నాగార్జున, మహుముద్, నాగరాజు, శ్రీనివాస్, కళాబృందం ఇన్చార్జి యల్లయ్య,గోపయ్య,చారి, కృష్ణ, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## భూముల అక్రమణలపై విచారణ జరపండి

### - ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా కమిషన్ చూస్తూ ఊరుకోదు. - సుమోటగా స్వీకరించి విచారణకు జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



దుబ్బాక ప్రతినిధి, జూన్07 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా భూంపల్లి అక్బర్ పేట మండలం చౌదర్ పల్లి గ్రామంలో అసైన్డ్ భూముల అక్రమణలపై విచారణ జరపాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ అసైన్డ్ భూముల అక్రమణలపై వివిధ పత్రికలలో వచ్చిన వార్తలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సుమొటగా స్వీకరించి జిల్లా కలెక్టర్ కు విచారణ చేయాలని భూముల అక్రమణల పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి 15 రోజులలో కమిషన్ కు నివేదిక సమర్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అసైన్డ్ భూములు పేదల, బతుకు దెరువు కోసం మాత్రమే ప్రభుత్వాలు పంపిణీ చేశాయని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గుర్తు చేశారు. పెద్దల చేతులలోకి వెళ్ళిన భూములను స్వాధీనం చేసుకొని తిరిగి పేదలకె పంపిణి చేయాలన్నారు.చౌదర్ పల్లి భూమల అక్రమణలపై తమ కమిషన్ కు పిర్యాదు చేయుమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని, రైతులను పత్రికల ద్వారా కొరినా పిర్యాదు చేయకపోయిన, ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ స్వతంత్ర సంస్థగా సుమొటగా కమిషన్ స్వీకరించి విచారణకు ఆదేశించడం జరిగిందన్నారు.ఎస్సీ, ఎస్టీ లకు ఎక్కడ అన్యాయం జరిగిన కమిషన్ చూస్తూ ఊరుకొదన్నారు. భారత రాజ్యాంగం చట్టాలు, హక్కులు ఎస్సీ, ఎస్టీ లకు కల్పించాయని వాటిని కాల రాయడం ఎవరి తరం కాదన్నారు. హక్కుల పరిరక్షణే తమ బాధ్యత అని స్పష్టం చేశారు.

## సికింద్రాబాద్ స్టేషన్‌లో రైలు ఎక్కబోయి జారీ పడి యువకుడు మృతి

సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 07 తెలంగాణ పత్రిక :హనీమూన్‌కు బయలుదేరిన నవ దంపతుల ప్రయాణం విషాదంగా ముగిసింది. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జరిగింది.సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ పట్టణానికి చెందిన ఉరగొండ రమేశ్ కుమారుడు ఉరగొండ సాయి (28) స్థానికంగా గిఫ్ట్ ఆర్టికల్స్ తయారీ సంస్థలో ఉద్యోగి గాపని చేస్తున్నాడు.ఉరగొండ సాయి (28) కి 3 నెలల క్రితం వివాహమైంది. హనీమూన్‌కు గోవా వెళ్లడం కోసం శుక్రవారం ఉదయం వాస్కోడిగామా ఎక్స్ప్రెస్ అప్పటికే రైలు రైల్వేస్టేషన్ లో 9వ నంబరు ప్లాట్ ఫాం పై ఆగి ఉంది. సికింద్రాబాద్ స్టేషన్‌లో భార్య, బావమరిది, స్నేహితులతో కలిసి వాస్కోడి గామా ఎక్స్ప్రెస్ ఎక్కి,తమ తమ సీట్లలో కూర్చోగా రైలు బయలు దేరడానికి ఆలస్యం కావడంతో ప్లాట్ ఫాం పై ఉన్న స్టాల్లో వాటర్ బాటిల్ కొనేందుకు సాయి రైలు దిగాడు.అతడు దిగి వాటర్ బాటిల్ కొంటుండగా,అంతలోనే రైలు బయలుదేరడంతో బోగీలో ఉన్న స్నేహితులు చైన్ లాగారు.దీంతో ఆర్పీఎఫ్ పోలీసులు వచ్చి ప్రశ్నించగా సాయి ఫైన్ చెల్లిస్తామని,వదిలిపెట్టమని కోరుతుండగా రైలు బయలుదేరింది. దీంతో అతడు రైలుఎక్కేందుకు ప్రయత్నించగా కాలు జారీ రైలు ప్లాట్‌ఫాం మధ్య పడిపోయి తీవ్ర గాయాలు అవ్వడంతో వెంటనే అతడిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.చికిత్సపొందుతూ చనిపోయాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి,కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..



## గూడూరు శ్రీ గురుపీఠంలో అద్భుతానుభూతులు: భక్తులను ఆకట్టుకుంటున్న సాయి-దత్త దర్శనాలు

శివ్వంపేట / తెలంగాణ పత్రిక07 మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు లో శ్రీ గురుపీఠంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం మరియు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి దేవాలయంలో గత వారం రోజులుగా అనేక ఆధ్యాత్మిక అద్భుతాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కార్యక్రమాల రెండవ రోజైన ఈ రోజు, షిరిడి నుండి వచ్చిన పండితుడు శ్రీ కేశవ్ ధర్మాధికారి గారి నేతృత్వంలో ఉదయం ఏడు గంటలకు బాబాకు అభిషేకం అత్యంత కమనీయంగా నిర్వహించబడింది. అభిషేకానంతరం బాబా యొక్క అర్చన, షిరిడిలో జరిగే మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మికంగా సాగింది. "షిరిడి మాజే పండరీపుర" అనే హారతిని భక్తులు సమర్పిస్తూ, పరమశాంతిని అనుభవించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి నుండి అనుకోకుండా దేవాలయానికి వచ్చిన మార్కెటింగ్ ఇంజినీర్ శ్రీ కె. దుర్గేష్ గారు తన అనుభవాన్ని పంచుకుంటూ, "తూప్రాన్ వైపుగా వెళ్తుండగా ఎవరో పిలిచినట్టుగా అనిపించి, ఈ దేవాలయానికి రావాలని ఆకర్షితుడినయ్యాను. బాబా స్వయంగా నన్ను రప్పించారని అనిపించింది. నేను అభిషేకంలో పాల్గొనడమేగాక, అర్చనలో కూడా భాగమయ్యాను %–% ఇది నా జీవితంలో ఒక అద్భుతమైన అనుభవం" అని భావోద్వేగంగా చెప్పారు. ఆయన అనంతరం శ్రీ దత్తాత్రేయ మహాస్వామి దేవాలయాన్ని దర్శించి, అక్కడి శాంతిమయమైన వాతావరణాన్ని అనుభవించారు. "ఇక్కడ దత్తాత్రేయ స్వామి ప్రేమ, కరుణ స్పష్టంగా అనిపిస్తుంది. నాకు స్వామి దర్శన భాగ్యం కలిగించి ఆశీర్వదించారు" అని చెప్పారు. షిరిడి పండితులు నిర్వహించిన దత్తాత్రేయ అర్చన కూడా భక్తులను ఆధ్యాత్మికంగా ఉత్సాహపరిచింది. శ్రీ దుర్గేష్ గారు తన అనుభూతిని ముగిస్తూ, "ఈ దేవాలయానికి వీలైనప్పుడల్లా తప్పకుండా వస్తాను" అని పేర్కొన్నారు.



## భారంగా బడిబాట... హెూటళ్లలోనే ప్రచారం... ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా...?



కోనరావుపేట జూన్ 7 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ బడులను బలోపేతం కోసం బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు పాఠశాలలోని సకల వసతులను,పదవ తరగతి విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలను ర్యాంకులను వివరిస్తూ సర్కార్ బడి వైపు విద్యార్థులను ఆకర్షించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇట్టి కార్యక్రమాన్ని కొందరు ఉపాధ్యాయులు బాధ్యతతో కాకుండా భారంగా నిర్వహిస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కానీ ఆ బడిబాటను ఉపాధ్యాయులు హెూటళ్లలోనే పాఠశాలకు సంబంధించిన కరపత్రాలను పట్టుకుని తూ..తూ మంత్రంగా ఫోటోలు దిగి వెళ్లిపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందా, నీరుగారి పోతుందా అని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ ఉపాధ్యాయులు మండలంలో బడిబాట కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



వెల్గటూర్ జూన్ 07(తెలంగాణ పత్రిక): వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఈద్ ఉల్ అధా (?బక్రీద్) పర్వదినం సందర్భంగా ఈద్గాల వద్ద మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందనీ శాంతి,కరుణ,సహనం, సామరస్యం,ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వెల్గటూర్ మండలంలోని శాఖపూర్ గ్రామంలో ముస్లిం మైనారిటీ సోదరులు ఓ ప్రైవేట్ స్థానిక స్కూల్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అలాయ్ బలాయ్ చేకూకున్నారు.ఈ కార్యక్రమం లో మాజీద్ కమిటీ అధ్యక్షులు ఖాజామియా, హమీద్, రహీం, హకీమ్, జలీల్, హకీమ్, నజీర్, అజీద్, మస్తాన్, లాల్ మొహమ్మద్, రసీదు, ఇమామ్, రజాక్, నాభిసాబ్, రఫీ, అఫ్సర్, సాహెబుస్సేన్, సాదుల్ల, షారుక్, ముస్తఫా, సోహెల్, అస్లాం, అరహన్,గాఫూర్, ఉమర్, ఇలియాస్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా గ్రామసభ నిర్వాహన



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 07:కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ పడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కొలుగూరి కిషన్ రావు ,సృజన,గ్రామ ఏఏపిసి చైర్మన్ సుహాసిని, మాజీ ఎంపీటీసీ లు చీటి విద్యాసాగర్ రావు, వేముల గంగ రాజం, జవ్వాజి రవి, జవ్వాజి ఆదిరెడ్డి, మాజీ ప్రాథమిక పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్, కరిపె సత్యం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల:అంబారిపేట చైర్మన్, దాత్రిక ఉమ, ఉపాధ్యాయులు, .రాజెందర్, రాంరెడ్డి, సుజాత,ప్రసన్న కుమారి, .శ్రీనివాస్, పప్పిరాణి,మధన్ మోహన్, శ్రీనివాస్ మరియు కరుణాకర్, పరమేశ్వరి,రత్నకుమారి, సి ఆర్ పి లు అజయ్ కుమార్, కృష్ణ ప్రసాద్, అంగన్వాడీ వర్కర్స్ గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు అన్ని రకాల వసతులు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోటు బుక్కులు,నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని కోరారు.

## ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన సీఐ రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 07 (తెలంగాణ పత్రిక)త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్,పండుగను భువనగిరి పట్టణం లోని ఈద్ గా లో ఈద్ ఉల్ అదాహ్ బక్రీద్,సందర్భంగా ప్రత్యేక ప్రార్థణలు అనంతరం,యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్ట్,ఫెడరేషన్ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్ సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన భువనగిరి పట్టణ సీఐ రమేష్ ఈ సందర్భంగా సీఐ, మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ ను జరుపుకుంటున్న మైనారిటీ సోదరులకు,ప్రత్యేక శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే ఇంతియాజ్ మాట్లాడుతూ పట్టణంలోని ఈద్గాహ్ ల,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,బందోబస్త్ కల్పించి శాంతి భద్రతలు పర్యవేక్షించిన డీసీపీ,ఏసీపీ సీఐ గార్లకు,మరియు పోలీస్ సిబ్బంది కి ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్లికార్జున మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 07:శివ్వంపేట మండలం పిలుట్ల గ్రామంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, కొడకాంచి శ్రీనివాస్ గౌడ్, మురళి, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, దాడిగా నరేష్, సతీష్,శివ గౌడ్ రత్నపూర్ మహేష్,మహేష్ గౌడ్, సుధీర్ కుమార్ గౌడ్, ఆంజనేయులు,ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధరూర్ లో భారీ అగ్నిప్రమాదం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 7జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలో రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో గల ఓ ప్లాస్టిక్ స్క్రాప్ (పాత ప్లాస్టిక్ డబ్బాల) దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది.అస్తి నష్టం భారీగానే వాటిల్లిందని అంచనా, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పక్కనే పెట్రోల్ పంపు ఉండడం మూలాన మరియు టైల్స్ షాప్ ఉండడం మూలాన ఆ మంటలు వాటిలోకి వ్యాపిస్తాయి మరియు జనావాసాలలోకి వ్యాపిస్తాయని ఆందోళన చెందిన చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు. నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పుతున్న సిబ్బంది.

## ముఖ్యమంత్రి కి నాగలి బహూకరించిన బీర్ల శంకర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 7 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాగలిని బహుకరించారు. తుర్కపల్లి మండలం తిరుమలపురం వద్ద జరిగిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరైన సందర్భంగా మొదటగా చాపర్ వద్ద పుష్పగుచ్చం అందజేసిన బీర్ల శంకర్ కార్యక్రమం ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డికి నాగలిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి బహుకరించి తన అభిమానాన్ని రైతులపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలకు, రైతాంగానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సేవ,సహకారాలను అన్నదాతల పక్షాన రైతుల ఆరో ప్రాణమైన నాగలిని అందజేసినట్లు రైతుల పక్షాన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చెప్పినట్లు బీర్ల శంకర్ చెప్పారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం, పార్టీలో కూడా తాను కొనసాగడం గర్వంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న పథకాల కృతజ్ఞతలు సీఎంకు చెప్పినట్లు శంకరు తెలిపారు.బీర్ల శంకర్ తో పాటు ఆలేరు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవస్థానానికి నగదు బహూకరించిన గుజ్జ దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 07 (తెలంగాణ పత్రిక):రాజపేట మండలంలోని రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు 10,116 రూ౹౹ లు గుజ్జ రామచంద్రం కవిత దంపతులు శనివారం బహుకరించారు.కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ను ద్వాదశి పర్వది నాన్ని పునస్కరించుకొని రఘునాథపురం వాస్తవ్యులు గుజ్జా రామచంద్రం ధర్మపత్ని కవిత దంపతులు శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సౌమిత్రి రఘునాథ చార్యులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ స్వామి వారి శాశ్వత ధూపదీప నైవేద్యం కు ఫిక్స్ డిపాజిట్ కి రూ" 10,116/- రూపాయలను ఆలయంలో శ్రీ స్వామివారికి సమర్పణ చేసి అనంతరం ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి కి అందజేశారు.ఈ సందర్భంగా రామచంద్రం కవిత దంపతులను,ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి ఆలయ కమిటీ సభ్యులు శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వము ధ్యేయం

### - జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

హుజురాబాద్ జూన్ 07 (తెలంగాణ పత్రిక):పేద ప్రజలకు ఉండడానికి గూడు నీడ ఏర్పాటు చేయడమే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు జమ్మికుంట మండలంలోని నగురం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు తొమ్మిది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై నగురం గ్రామానికి చెందిన అంతటి సంతోష్ కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం రోజున ఇల్లు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి మొగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 9 సంవత్సరాల ప్రభుత్వము హయాంలో ఏ ఒక్క నిరుపేద ప్రజలకు ఇల్లు కట్టించి ఇచ్చిన పాపాన పోలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనునుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల సమస్యలు తెలుసుకొని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 13 నెలల వ్యవధిలోనే తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడానికి



కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కృతజ్ఞతలు తెలిపారు నగు రం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూర సంపత్ రావు, యువజన కాంగ్రెస్ నగురం గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సంపత్, నగురం మాజీ సర్పంచ్ అంతటి విమల, సమ్మయ్య, చెరుకు దేవేందర్, పోల్సాని శ్రీనివాసరావు, కవ్వంపల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేయడం పద్ధతి కాదు

### - ఆధారాలు ఉంటే బయటబెట్టండి ఎంతటి వారు అయినా తప్పకుండ చర్యలు తీసుకుంటాం-మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..



మంగపేట జూన్ 07 (తెలంగాణ పత్రిక): మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సోంతింటి కళ ను నెరవేర్చలనే ఉద్యేశం తో రాష్ట్రము లో ప్రతి నియోజకవర్గం లో 3500 వందలఐ టి డి ఏ ఇండ్ల మంజురు ప్రక్రియ జరగగా ములుగు నియోజకవర్గం లో 3500 ఐ టి డి ఏ నుండి అదనంగా 1500 వందల ఇండ్లు మంజూరు చేపించగా జిల్లా అధికార యంత్రాంగం తో ఎంక్వైరి చేసి సరైన అర్హులకే పట్టాలు మంజూరు చేయగా కొందరు విలేకరులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి కొందరు నాయకులు డబ్బులు వసూల్ చేస్తున్నారు అని కావాలనే బట్ట కాల్చి మీద వేసేట్లు అసత్య ప్రచారం చేస్తున్నరు ఆధారం లేని ప్రచారాలు చేయకుండా మీ దగ్గర ఆధారాలు ఉంటే మీరు బయటపెట్టండి తీసుకున్న నాయకులు ఎంతటి వారు అయినా ఎవ్వరిని ఉపేక్షింది లేదు కచ్చితంగా చర్యలు తీసుకుంటాం, పార్టీ నీ బద్నామ్ చేయాలి అని తప్పుడు వార్తలు రాస్తే వారిపై కూడ చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం అని తెలియజేస్తూ అదేవిధంగా ములుగు జిల్లా లో చాలా మంది నిరుపేద కుటుంబాలు వున్నాయి ఒకేసారి అందరికి సంక్షేమ పథకాలు అందవు అనే విషయం ను గుర్తుపెట్టుకోవాలి మొదట విడుత లో 5000 వచ్చాయి రెండవ విడుతా కూడ ఉంటుంది ఈ పథకం నిరంతరం జరుగుతుంది అర్హులు అయినా ప్రతి కుటుంబం కు సంక్షేమ పథకం లభిస్తుంది అదేవిధంగా ఈ విడుత లో లబ్ధిదారులకు ఇచ్చిన ఇండ్ల పట్టలలో అనర్హులకు వస్తే మీరు గౌరవ జిల్లా కలెక్టర్ కి, ఎంపీడీఓ పిర్యాదు చేయండి ఎంక్వైరి చేసి రిమూవ్ చేయడం జరుగుతుంది అని తెలియజేశారుజిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సిం హారావ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షు లు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగం భాను చందర్, మాజీ సర్పంచ్ పైగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల నరేష్, బట్ట రామారావు,మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం

### - పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మోడీ ప్రభుత్వం - గజ్వేల్ బిజెపి మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్

గజ్వేల్ టౌన్, జూన్ 7,(తెలంగాణ పత్రిక):రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మెదక్ ఎంపీ మాదవనేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్యక్షతన గజ్వేల్ మండలం దాతర్పల్లి గ్రామంలో శనివారం బిజెపి మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు ఏల్లు రాంరెడ్డి, ఏరుప్పుల వెంకటరమణ ,ఉప్పల మధుసుధన్ ,మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృడ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అని, దానికి అనుగుణంగా మండలంలో ప్రతి బూతు స్థాయి వరకు మోడీ కార్యక్రమాలను పథకాలను తీసుకువెళ్లాలని, ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు. ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధానమంత్రికి అభినందనలు



తెలుపుతుంది అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశాన్ని చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, బారు చంద్రయ్య,భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, ఇప్ప స్వామి,రామకంత్ ,మహేష్ చారి, గ్రామ బూతు అధ్యక్షులు బాసు రాజు, కార్యక్రమ కన్వీనర్లు బారు అరవింద్, శ్రీకాంత్ గౌడ్, మండల నాయకులు అనిల్,రాజు, వినోద్, శివప్రసాద్ , స్వామి, లక్ష్మణ్, చందు,శ్యాం కుమార్, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, చందు,నగేష్, అరవింద్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, గ్రామ బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి డిప్యూటీ తాసిల్దార్ సతీష్ కుమార్




తెలంగాణ పత్రిక ప్రతినిధి జూన్ 07 పుల్కల్ (ప్రతినిధి బి,ఆర్,కే) లిభూ యజమానులు రైతులు తమ భూమి రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉన్న అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోయినా ఇతర భూ సమస్యలు ఉన్న అన్ని గ్రామాల్లో నిర్వహించే భూభారతి రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని పుల్కల్ డిప్యూటీ తాసిల్దార్ సతీష్ కుమార్ కోరారు, సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామంలోని ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ చట్టంతో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించిందికే రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తుందని డిప్యూటీ తాసిల్దార్ పేర్కొన్నారు, రెవెన్యూ సదస్సుల్లో రైతులు దరఖాస్తు చేసుకున్న సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని తెలిపారు, పుల్కల్ రెవెన్యూ పరిధిలోని రాయిపాడు, ముద్దాయి పేట, బస్వాపూర్, ఇసోజి పేట, గ్రామాల్లోని భూ సమస్యలు ఉన్న రైతుల నుండి మొత్తం 55 దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు దరఖాస్తులను పరిశీలించి ఉన్నత అధికారులు తెలిపిన విధంగా సమస్యలన్నీ కూడా పరిష్కరిస్తామని తెలిపారు ,మండల విద్యాధికారి శంకర్ గారు మాట్లాడుతూ బడిబాట గల పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ఇందుకోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీలు ,పోషకాలు ,అందరి సహకారం తో పిల్లలందరూ ప్రభుత్వ బడిలో చేరే విధంగా చూడాలని ఆయన కోరారు ,ఈ కార్యక్రమంలో ఆర్, ఐ ,దావున్, గారు,ఎంఈఓ శంకర్ గారు,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణగారు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్నూరు మాణిక్యం, ఉపాధ్యక్షులు గణపతి, బి ,ఆర్, ఎస్, గ్రామ ఉపాధ్యక్షులు బేగరి రవికుమార్, ఐకెపి, సి,సి వీరేశం, ప్రధానోపాధ్యాయురాలు హేమలతగారు, ఉపాధ్యాయులు ఫారుక్ గారు , అంగన్వాడీ టీచర్, చెర్ల గంగ మరియు నీరుడి మధులత, ఏ,ఎన్,ఎం, భూమమ్మ,, ఆశా వర్కర్ సంతోష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పిలుట్ల మాజీ ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిన్ రెడ్డి



శివంపేట /తెలంగాణ పత్రిక07:శివంపేట మెదక్ జిల్లా శివంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రము గ్రామ మాజీ ఉపసర్పంచ్ నాయిని దామోదర్ రెడ్డి రెండు రోజుల క్రితం నరసాపూర్ పిలువుట్ల గ్రామ మధ్యలో గల గొల్లపల్లి గ్రామ సమీపంలో గల రైస్ మిల్ వద్ద రోడ్డు ప్రమాదంలో మనం ఇవ్వడం జరిగింది. అంటే ఈ ప్రాంతంలో ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి అంతిమయాత్రలకు నరసాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి తో పాటు వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరై అంత్యక్రియలో పాల్గొని నివాళులర్పించారు. మంచి రాజకీయ నాయకుడని, ప్రజల మనిషిని కోల్పోయామని వచ్చిన వారందరూ విచారం వ్యక్తం చేశారు రాష్ట్ర టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి కూడా హాజరైన విషయం తెలిసింది. మీరేమవరం శుక్రవారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖులు నాయిని మురళీధర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి శివంపేట పిఎసి చైర్మన్ చిలుమల వెంకటరామిరెడ్డి వైస్ చైర్మన్ నయన్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను కలిసి మేమున్నామంటూ ఓదారుస్తూ పరామర్శించడం జరిగింది స్వర్ అంత్యక్రియలకు శివంపేట మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున గ్రామాలు ప్రజలు తరలివచ్చి అంత్యక్రియలో పాల్గొని అంత్యక్రియలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## అదుపు తప్పి రేకుల షెడ్డు ను ఢీ కొట్టిన బైక్-అక్కడికక్కడే విద్యార్థి మృతి ...ఒకరికి గాయాలు



ఇబ్రహీంపట్నం జూన్ 07 (తెలంగాణ పత్రిక):–అదుపు తప్పి బైకుతో రేకుల షెడ్డును ఢీకొట్టడంతో అక్కడికక్కడే విద్యార్థి మృతి చెందగా మరొక విద్యార్థి తీవ్ర గాయాల పాలైన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐ జగదీష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.శుక్రవారం గురునానక్ కాలేజీలో ఫేర్వెల్ పార్టీ జరిగిన మూడో సంవత్సరం చదువుతున్న మంచిర్యాలకు చెందిన రుతికేష్ మంగళపల్లి హాస్టల్లో ఉన్న తన క్లాస్మేట్ అయిన సంజయ్,తదితరులు పార్టీ చేసుకుందాం అనుకొని రుతికేష్,శంకర్ ఒక బండిమీద ఇంకా ముగ్గురు వేరొక బండిమీద వెళ్లి అక్కడ పార్టీ చేసుకొని రాత్రి 1.30 నిమిషాలకుప్రయాణంలో ఇబ్రహీంపట్నం వైపు వస్తుండగా ఋతికేష్,శంకర్ ఒక బండి మీద రుతికేష్ బండి నడుపుతూ వస్తూ శేరిగూడ గాంధీ స్టాచు దగ్గరలో శ్రీనివాస మెడికల్ హాల్ దగ్గర బైకు అదుపుతప్పి మెడికల్ హాల్ బయట ఉన్న రేకుల షెడ్డు గుద్దుకొని ఋతికేష్ అక్కడికక్కడే చనిపోవడం జరిగింది.శంకర్ గాయాలతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జాబితాపూర్ లో బడిబాట కార్యక్రమం




జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూన్ 7:జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించు బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ సహకారం తో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే సదుపాయాల గురించి తెలియజేశారు.అత్యధిక విద్య అర్హతలు కలిగిన, ఎక్కువ అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా భోదన జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు శేష చలపతి తెలిపారు. గ్రామంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం,అమరేశ్వరి, బి,రాజసాగర్, రాజు,కే,శ్రీనివాస్,బి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు...

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 07 (తెలంగాణ పత్రిక):మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లీం పెద్దల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాజురా, పిప్రి, నగర్, గడ్చందా, పంచగుడి, ధర్మోరా తదితర గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లీం సోదరులు ఉదయమే నూతన దుస్తువులు ధరించి మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పలువురు మత పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను జరుపుకుంటామని ధనిక,పేద అనే తేడా లేకుండా అందరూ సమానమేనని, ప్రతి ఒక్కరూ సేవా గుణం, దాన గుణం అలవర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎటువంటి రాగద్వేషాలకులకు తావు లేకుండా బక్రీద్ పండగను నిర్వహించుకుంటామని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగణం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 7:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి ముస్లిం సోదరులు ఉదయమే నూతన దుస్తులు ధరించి మసీదులు ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు ఒకరికి ఒకరు అలాయ్ భళాయి చేసుకున్నారుఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండగను జరుపుకుంటామని ధనిక పేద అనే తేడా లేకుండా అందరూ సమానమే అని ప్రతి ఒక్కరు సేవా గుణం దానగుణం అలవర్చుకోవాలని ఎటువంటి రాగద్వేషాలకు తావు లేకుండా బక్రీద్ పండగను నిర్వహించు కుంటున్నారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రెండు ప్రధాన పండుగలలో రంజాన్ తర్వాత అంతటి ప్రాముఖ్యమైన పండుగ ఈదుల అజా దీనినే బక్రీద్ అని అన్నారు ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ ను జరుపుకుంటారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలు కుర్బానీ ఇవ్వడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఒక గొర్రె పొట్టేలు మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని నిరుపేదలకు పంచి పెడతారు, మిగిలిన భాగాలలో రెండో దాని బంధువులకు, మూడో భాగాన్ని తమ కోసం ఉంచు కుంటారు. ఇది పురాతన కాలం నుండి సాంప్రదాయంగా కొనసాగుతుందన్నారు.

# ముస్లిం మైనారిటీ కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా మహమూద్ అలీ



గజ్వేల్ ప్రతినిధి, జూన్ 07,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం నస్రీన్ ఫాతిమా మస్జీద్ కమిటీ ఎన్నికలు శనివారం జరిగాయి. అధ్యక్ష పదవి కోసం ఇద్దరు పోటీపడగా ఎన్నికలు నిర్వహించిన నిర్వాహకులు అధ్యక్ష ఎన్నిక చేపట్టారు. మహమూద్ అలీ, హబీబ్ లు పోటీపడగా మహమూద్ అలీ అత్యధిక ఓట్లతో ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకులు షకీల్ తెలిపారు. మస్జీద్ కమిటీ అధ్యక్షునిగా ఎంఎ స్టీల్ కంపెనీ నిర్వాహకులు మొహమ్మద్ మహమూద్ అలీ, ఉపాధ్యక్షులుగా అబేద్ అలీ, హబీబ్ పాషా, రైటర్ గా అజీమొద్దీన్, కమిటీ సభ్యులుగా మజహర్ అలీ, షౌకత్ అలీ, జలీల్, అజిజ్, షాదుల్ పాషా, మన్సూర్ అలీ, యూసుఫ్, ఇమ్రాన్, సాజిద్, ఉమర్ ఖాన్ ఎన్నికయ్యారు.

# బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ టౌన్, జూన్ 7,(తెలంగాణ పత్రిక):గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం ఉదయం బక్రీద్ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఈద్గా లో ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మోనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, గాడిపల్లి భాస్కర్, సీనియర్ లీడర్స్, గుంటుకు మహేష్, జంగం రమేష్, లక్ష్మారెడ్డి, వూడెం శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, జగ్గయగారి శేఖర్, కొండలు రెడ్డి, దయ్యాల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..!

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 7 (తెలంగాణ పత్రిక):విద్య హక్కు చట్టం - 2009 సెక్షన్ 12 ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో %దీ,ూ,ూ%,మైనార్టీ, పేద వర్గాల విద్యార్థులకు 25% ఉచిత సీట్లు ఈ విద్యా సంవత్సరం నుంచి కేటాయించాలని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ ప్రభుత్వాన్ని కోరారు.. విద్యాహక్కు చట్టం వచ్చి దాదాపు 16 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. పేదలకు విద్యా, వైద్యం అందుబాటులోకి తీసుకొస్తే సరిపోతుందని..మరే ఉచిత పథకాలు ఇవ్వవలసిన అవసరం పెద్దగా ఉండదని అన్నారు .ప్రభుత్వ సబ్సిడీలు , సహాయంతో నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు 25% ఉచిత సీట్లు ఇవ్వడానికి ముందుకు రావాలని కోరారు.లేనిపక్షంలో విద్యార్థి ,యువజన, సామాజిక సంఘాలతో కలిసి ప్రత్యక్ష కార్యచరణకు పూనుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంఘ నేతలు పాల్గొన్నారు.



# ఎర్రజెండాలను అంతం చేయడం ఎవరి తరం కాదు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.కలవేనా శంకర్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 07 ( తెలంగాణ పత్రిక):ఎర్రజెండాలను అంతం చేయడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. శనివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ గార్డెన్లో సిపిఐ మండల పట్టణ పదవ మహాసభలు నిర్వహించడం జరిగింది. మహాసభల సూచకంగా ఎర్రజెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర



సదానందం జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవే న శంకర్ హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీని ఈ జిల్లాలో ఒక బలమైనటువంటి శక్తిగా ఎదగడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈనెల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎంబి గార్డెన్ లో 28 తారీకు రోజున జిల్లా లో నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా వామపక్ష పార్టీలతో పాటు మావోయిస్టు పార్టీలు దేశంలో ఉండవద్దని 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించడం, మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటులతో కర్రెగుట్టలో నరమేదాన్ని సృష్టిస్తున్నారన్నారని ,ఇప్పటికే మావోయిస్టులను 500 మందికి పైగా బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపారని,అడవిలో నివసిస్తున్నటువంటి ఆదివాసీలను కూడా కాల్చి చంపుతున్నటువంటి ఒక దుర్మార్గమైనటువంటి పరిస్థితిని ఈ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పాష వికంగా వ్యవహరిస్తున్న తీరును మేము ఖండిస్తున్నామని అన్నారు.

మావోయిస్టులను చంపుతున్నారు తప్ప ఈ దేశంలో మావోయిజాన్ని చంపలేరు, అణిచివేత ఉన్నంతకాలం నక్సలిజం ఉంటుందని, ఇప్పటికైనా కగార్ ఆపరేషన్ ని నిలిపివేయాలని మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలో , పెద్దపల్లి పట్టణంలో పార్టీ నూతన శాఖలు పార్టీని మరింత బలోపేతం చేయాలని రాబోయే కాలంలో పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడుల పని చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీగా గ్రామాల్లో పట్టణాల్లో ప్రజాప్రతినిధులుగా పోటీ చేసి గెలవాలన్నారు. అప్పుడే పేద ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయని, ఒకప్పుడు పెద్దపల్లి పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు సిపిఐ పార్టీ అండగా నిలిచి భూ పోరాటాల ద్వారా ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించి 20 ఎకరాల భూమిని ల్యాండ్ పర్చస్ స్కీం కింద ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందన్నారు. రాబోయే కాలంలో ప్రజా కార్మిక కర్షక సమస్యల్ని పరిష్కరించేందుకు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ముందు ఉంటదన్నారు. అనంతరం పెద్దపల్లి మండల సిపిఐ పార్టీ నూతన కార్యదర్శిగా పూసల రమేష్, సహకార దర్శిగా మనోజ్ కుమార్ తో పాటు 11 మందిని ఎన్నుకోవడం జరిగిందని పెద్దపల్లి పట్టణ కార్యదర్శిగా చల్లపల్లి నవీన్, మాచర్ల అంజి తో పాటు తొమ్మిది మందితో కమిటీ వేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కడారి సునీల్, మార్కాపురం సూర్య, బాలసాని లెనిన్, పూసల రమేష్, ఆరేపల్లి మనోజ్ కుమార్, చంద్రగిరి ఉదయ్, కల్లేపల్లి నవీన్, దొమ్మటి రాజేష్, రవి, రామస్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించిన: బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుళాచారి...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 07:బీజేపీ తరపున పేదలను గృహ ప్రవేశం చేయిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి పటేల్ అన్నారు.శుక్రవారం ఆయన నగరంలోని నూతన కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న డబుల్ బెడ్ రూం లను బీజేపీ నాయకుల తో కలిసి సందర్శించి మాట్లాడారు. జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రభుత్వ వైఫల్యం కారణంగా పేదలకు అందించకుండా నిలిపివేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు పేదల హక్కు అని,ప్రభుత్వం వెంటనే పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేనిచో 2025 ఆగస్టు 15న బీజేపీ ఆధ్వర్యంలో పేదల కోసం తాళాలు పంపిణీ చేసి గృహ ప్రవేశాలు చేయిస్తామని పేర్కొన్నారు. డబుల్ బెడ్రూమ్లను ఇస్తామంటూ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మూసివేసిన గోడలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.10 ఏళ్ల కేసీఆర్ పాలనలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ప్రజలకు ఇవ్వకుండా మోసం చేశారన్నారు.ఇప్పుడు ఇందిరమ్మ కమిటీలా పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.ఇళ్లపై రాజకీయాలు ఆపి వెంటనే పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేనిచో ప్రజలతో కలిసి బీజేపీ ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ,రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి,జగన్ రెడ్డి,శంకర్ రెడ్డి,మాస్టర్ శంకర్,ఆనంద్,నరేష్, అమంద్ విజయ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభయాంనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్: రేకులపల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 07: నిజామాబాద్ రూరల్ మండలం సారంగాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్:రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ... సారాంగాపూర్ గ్రామస్తులు అందరు కలిసి హనుమాన్ మందిరంలో నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామస్తులందరికీ,కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో, ఆయుష్,ఆరోగ్యాలతో ఉండాలని అన్నారు.గుడికి ఇసుక కావాలని నాకు అడగగా నేను వెంటనే ఇసుకను ఏర్పాటు చేశానాని గుర్తు చేశారు. సారంగాపూర్ గ్రామానికి 100 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు.గ్రామానికి సంబంధించిన అన్ని రంగాలకు కలిపి కోటి రూపాయలు నిధులు ఇచ్చమని అన్నారు.అలాగే సర్వే నంబర్ 101 భూమి సమస్య భూభారతిలో తీరుతుందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు అవుతున్నాయని తెలిపారు.సారాం గాపూర్ లో ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. సారంగపూర్ లో రోడ్డు గురించి నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,త్వర లోనే ఆ రోడ్డు కూడా నిధులు మంజూరు చేయించి రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్



జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముప్పగంగారెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్,సారంగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచపు నగేష్,శ్రీనివాస్ గౌడ్,అశోక్,సుదర్శన్, గౌడ్,పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి వాడికి మేము అండ!

## మల్లూరు సతీమణి ను పరామర్శించిన ఆర్యవైశ్య సంఘం పెద్దలు!

వేంసూరు, జూన్ 7(తెలంగాణ పత్రిక):- సీనియర్ జర్నలిస్టు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి గత నెల 11 న ప్రమాదవశాత్తూ కిందపడగా ఆమె ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అవగా మే 19 న ఖమ్మం నగరంలో శివ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో వైద్యులు నంబూరు సునీల్ కుమార్ సర్జరీ చేసి ప్లేట్స్ స్ప్రింగ్స్ రాడ్స్ కాలులో అమర్చి శస్త్ర చికిత్స చేసిన విషయం పాఠకులకు విదితమే.అట్టి విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం జిల్లా వేంసూరు మండల ఆర్యవైశ్య వైస్ ప్రెసిడెంట్ పసుమర్తి శ్రీనివాసరావు,మాజీ అధ్యక్షులు కొణిజర్ల రాంబాబు,పసుమర్తి సత్తిబాబు లు శనివారం మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో మల్లూరు నివాస గృహంలో మంచానికి పరిమితమైన చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించి కొంత ఆర్థిక సాయం చేశారు.ఎక్కువ



విశ్రాంతి తీసుకోవాలని, ధైర్యంగా ఉండాలని సూచించారు.కుల దైవం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా కృపతో త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాం అన్నారు.ఎల్లప్పుడూ ఆర్యవైశ్య సమాజం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# చిరు వ్యాపారులకు అండగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, జూన్ 7 (తెలంగాణ పత్రిక)ఆమె ఒక డాక్టర్.. ఆమె ఒక ఎమ్మెల్యే.. ఆమె ఒక ప్రజా సేవకురాలు... వీటన్నిటికంటే ముందు ఆమె ఒక తల్లీ, గృహిణి..ప్రతి రోజు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాల్లో బిజీ, బిజీ గా వుంటూ మార్గ మధ్యలో రోజు కు ఒక చోట చిరు వ్యాపారులకు అండగా ఎమ్మెల్యే మట్టా ఆగి ఇంట్లోకి కావలిసిన తాజా కూరగాయలు, సరుకులు తీసుకుంటారు.చిన్న వ్యాపారస్తులు, ఫుట్ పాత్ వ్యాపారుల వద్ద ఆగి వారి వ్యాపార, ఆర్థిక, కుటుంబ ఆరోగ్య వివరాలు స్వయంగా అడిగి తెలుసుకుంటారు. అందుకే ఆమె అందరికి ఎమ్మెల్యే గానే కాకుండా అందరికి అమ్మ కూడా అయ్యింది ఆమె మన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. సత్తుపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు శ్రమకు తగ్గట్టుగా అభివృద్ధిలో రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టారు, అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రోజుకు 18 గంటలకు పైగా రాత్రింబగళు ్ర నిద్రాహారాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారు,

# అక్రమంగా కోడెలను తరలించిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి



వేములవాడ, జూన్, 7, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో గోవదశాలకు అక్రమంగా కోడెలను తరలించిన విషయంలో చట్ట ప్రకారం కేవలం రెండు కోడెలను మాత్రమే నిన్నటి రోజున కాపాడుకోవడం జరిగిందనీ, మిగిలిన నాలుగు కోడెల విషయంలో పూర్తిగా అక్రమ రవాణా జరిగిందని గోవదశాలకు కోడెలు తెచ్చిన వ్యక్తులపై పూర్తి విచారణ జరిపి చట్టపరమైన చర్యలను తీసుకోవాలని పవిత్రమైన వేములవాడ పుణ్యక్షేత్రంలో గోవధశాలలు మూసివేయాలని వేములవాడ పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడాలని హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో రేగుల సంతోష్ బాబు, గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, రేగుల రాజ్ కుమార్,మెరుగు లక్ష్మణ్,మైలారం శ్రీనివాస్,నందగిరి రాహుల్, కోరెపు వెంకటేష్,చిలువేరి పరుశరాం,బండి నరేష్,కిరణ్ హిందూ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఆంజనేయ స్వామి విగ్రహాల పునర్ ప్రతిష్టాపన ధ్వజస్తంభం శిఖర ప్రతిష్టాపన మహోత్సవలో



తెలంగాణ పత్రిక జూన్ 07 న్యాల్కల్ మండల మెటల్ కుంట గ్రామం లో ఆంజనేయ స్వామి విగ్రహాల పునర్ ప్రతిష్టాపన ధ్వజస్తంభం శిఖర ప్రతిష్టాపన మహోత్సవలో బిఆర్ఎస్ పార్టీ న్యాల్కల్ మండల సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి కార్యక్రమంలో మెటల్ కుంట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాండురంగ రెడ్డి మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొల్ల అశోక్ లోకేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

# అడ్వకేట్స్ సొసైటీ ఎన్నికలు పూర్తి..అధ్యక్షునిగా కె. శ్రీనివాస్ ఏకగ్రీవం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 07:నిజామాబాద్ జిల్లా అడ్వకేట్స్ పరస్పర సహకార సొసైటీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్నికలు పూర్తి చేసినట్లు ఎన్నకల ప్రధాన అధికారి ఎర్రం విగ్నేష్ తెలిపారు. అధ్యక్షుడిగా కొండడోళ్ళ శ్రీనివాస్,ఉపాధ్యక్షునిగా బోధన్ రవీందర్,కార్యదర్శి వెంకట రమణ గౌడ్, సంయుక్త కార్యదర్శి విప్లవ్ కిరణ్,కోశాధికారి శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.డైరెక్టర్లుగా మాధాస్తు రాజారెడ్డ,శ్రీనివాస చక్రవర్తి, సంతోష్ నిర్మల్కర్,బిర్లా రామరావు,పి.వెంకటేశ్వర్, నారాయణ దాసు,కృష్ణ గోపాల్ రావు డైరెక్టర్లు గా ఎన్నికయ్యారు.ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ కు విగ్నేష్ ఎన్నికల ధ్రువపత్రాలు అందజేశారు.అధ్యక్షుడు శ్రీనివాస్ మట్లాడుతూ సొసైటీ ఆర్థిక అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.సొసైటీ బలోపేతానికి నాయవాదుల సహకారం తీసుకుని ముందడుగు వేస్తామని అన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 07శివ్వంపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లీం మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా బక్రీద్ పండుగ ఘనంగా నిర్వహించారు.శివ్వంపేట నవపేట్ గోమారం దొంతి బిజిలి పూర్ చిన్నగొట్టి ముక్కుల తదితర గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లీం సోదరులు ఉదయమే నూతన దుస్తువులు ధరించి మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పలువురు మత పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను పేదవాడు ధనవంతుడు అనే తేడా లేకుండా అందరం సమానమే బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు



# దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం విస్మరిస్తుంది: ఎమ్మెల్సీ కవిత....




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 07:దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం విస్మరిస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ ఖిల్లా జైలులో దాశరథి కృష్ణమాచార్యులు శిక్ష అనుభవించిన బ్యారక్ ను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం విస్మరిస్తుంది. దాశరథి తెలంగాణ సంపద, శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించాలి. ఉత్సవాల పై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోతే జాగృతి తరపున జూలై 21,22 తేదీల్లో శత జయంతి ఉత్సవాలు. దాశరథి చరిత్ర కాపాడుకోవాలి. శత జయంతి ఉత్సవాల పై ప్రభుత్వ తీరు దున్న పోతు మీద వర్షం పడ్డట్లు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సోయి మరచింది. ధాన్యం కొనుగోళ్ళు ఇప్పటికీ పూర్తి చేయలేదు అని వ్యాఖ్యానించారు.

# కర్మజీవి కవితా ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 07:నిజామాబాదు నగరానికి చెందిన కవి ఇప్పకాయల సుదర్శన్ రచించిన కర్మజీవి కవితా సంపుటినిశనివారం నిజామాబాదు నగరంలోని మార్కండేయ కల్యాణ మండపంలో నిజామబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజలను చైతన్య వంతుల్ని చేసేలా కవులు కవిత్వం రాయాలని సూచించారు. కర్మ జీవి అనే కవితా సంకలనాన్ని తీసుకువచ్చి భారతీయ సాంస్కృతిక మూలాలను కవితా మయం చేసిన ఇప్పకాయల సుదర్శన్ అభినందనీయులని ఆయన పేర్కొన్నారు. సమకాలీన అంశాలకు చిత్రిక పట్టేలా కవిత్వం రాసిన రచయిత సుదర్శన్ ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. కర్మజీవి ద్వారా ఇప్పకాయల సుదర్శన్ జీవితంలోని జీవనసారాన్ని మొత్తం పుస్తకరూపంలో తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు సిర్ప లింగం ఆలపించిన సామాజిక గీతాలు అలరించాయి.. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు గణపతి అశోక్ శర్మ,కాసర్ల నరేష్ రావు,వీపీ చందన్ రావ్,శ్రీమన్నారాయణ,



నిజామాబాదు నగర పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెంట దత్తాద్రి,చౌటి భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలు,దత్తోపాసకులు ఇప్పకాయల హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

## - ఆర్టిసి టూర్ ప్యాకేజీలను వినియోగించుకోవాలి - నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి



నర్సంపేట జూన్ 07 (తెలంగాణ పత్రిక) పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ కోరారు. నర్సంపేట నుండి 1)భద్రాచలం-పర్ణశాల-కిన్నెరసాని-మల్లూరు-బొగత జలపాతం. 2)కొమురవెల్లి-వేములవాడ-కొండగట్టు-ధర్మపురి-గూడెంగుట్ట. 3)నాగార్జునసాగర్-స్వర్ణగిరి-యాదగిరిగుట్ట. 4)పంచారామాలు:అమరావతి, ద్రాక్షారామం, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, విజయవాడ. 5)విజయవాడ, ద్వారాకాతిరుమల, భద్రాచలం. కి 40మంది ప్రయాణకులు ఉంటే మీరు కోరుకున్న ప్రదేశాలకు బస్సులను నడుపబడును అని తెలియజేసారు. వివరాలకు 995922 6052,9866 373825, 9989038476 నంబర్లను సంప్రదించగలరని కోరారు.

# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

గొల్లపల్లి జూన్ 07(తెలగాణ పత్రిక)గొల్లపల్లి మండలం లోని భీమ్ రాజుపల్లె లో చిన్నారులు చదువుతో పాటు ఇతర క్రీడారంగాల్లోనూ రాణించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని బి బి కే ఫౌండర్ బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో యువతకు సీజన్ 2, మహిళలకు ఆట పాటల పోటీలు నిర్వహించడంతోపాటు, చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంపు లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. సమ్మర్ సీజన్ 2 ముగింపు కార్యక్రమంలో భాగంగా బి బి కే ఫౌండర్ కుమార్ మాట్లాడుతూ సమ్మర్ సెలవుల్లో చిన్నారులు ఎక్కువగా ఫోన్ కు ఆడిక్ట్ అవుతున్నారని.. వాటినినుంచి దూరం చేసేందుకు ఈ ఆటల పోటీలు ఎంతో దోహదపడ్డాయన్నారు. ఆటల పోటీలు వారిలో ఎంతో ఉత్సాహాన్ని నింపాయన్నారు. చిన్నారులు క్రమశిక్షణతో మెలగాలని నాయకత్వ లక్షణాలు అర్వచుకోవాలని చెప్పారు. తల్లిదండ్రులు గురువులు చెప్పే మాటలు వినాలని వారి అనుభవాలను పాఠాలుగా అధ్యయనం చేయాలని సూచించారు. చిన్నారులు నేర్చుకునే



గుణం ఎక్కువగా ఉంటుందని వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి మరింత మెరుగు పెట్టడమే ఉపాధ్యాయ తో పాటు తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. సీజన్ 2 క్రీడ పోటీలను విజయవంతం కావడానికి కురిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి, భక్తికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ పండుగ

## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.

కొత్తగూడెం ఆర్ సి జూన్ 7 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. త్యాగనిరతికి, భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పండుగ,బక్రీద్, సందర్భంగా పాల్వంచ పట్టణం పరిధిలోని ఇందిరకాలనీ లోని ఈద్గా, వద్ద,కొత్వాల, తోపాటు కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు, తెలిపారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రైస్తవులు కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని కాపాడాలన్నారు. ఆపదలో వున్నవారి ని, సహాయాన్ని అర్థించిన వారిని ఆదుకునే తత్త్వం అందరికి ఉ



ండాలని,కొత్వాల, అన్నారు. ,మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు, రిటైర్డ్ ఏ డి ఈ ,వై, వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, చాంద్ పాషా, ఉండేటి శాంతివర్ధన్, బాషా, అజిత్, షఫి, వేణు, రమేష్, యాకుబ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి ఉద్యోగి ప్రమాద

# మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

కొత్తగూడెం ఆర్ సిజూన్ 7 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో, వున్న ప్రసిద్ధి చెందిన పెద్దమ్మతల్లి దేవాలయంలో రికార్డు అసిస్టెంట్, గా పని చేస్తున్న కుంచాల సూర్యనారాయణ, ప్రమాదవశాత్తు మరణించారు. శనివారం కేశవాపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో భౌతికకాయానికి,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు,కొత్వాల. ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.,మాజీజడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, కోడి వెంకటేశ్వర్లు, అజ్మీరా రమేష్, ముగిస్తే ముసలయ్య, గంధం వెంగళరావు, పాల్గొన్నారు.



# ఖమ్మం టూటౌన్ మండల కార్యవర్గ సమావేశం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 7)ఖమ్మం : భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరికోటేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం రెండవ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ధనియాకులవెంకటనారాయణయాదవ్ అధ్యక్షతన ఖమ్మం టూటౌన్ మండల కార్యవర్గ సమావేశంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొంగలసత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ 11 సంవత్సరాల పాలనలో అభివృద్ధి చెందిన భారతదేశంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని , ఎన్డీఏ ప్రభుత్వంలో మనందరం పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు . టూ టౌన్ కమిటీ మొదటి కార్యవర్గ సమావేశంలో ఖమ్మం టూ టౌన్ లో ప్రజా సమస్యలపై ఏకపక్ష నిర్ణయంతో పరిష్కారం దిశగా , పార్టీ అభివృద్ధి దిశగా , కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, టూ టౌన్ పదాధికారులు నిర్ణయించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో మందడపు సుబ్బారావు , అల్లిక అంజయ్య , కన్నెకంటి కృష్ణ చారి , రుద్ర గాని మాధవ్ , అప్పారావు



, ఈశ్వర ప్రగడ రామారావు , దాసరి మధు , జ్యోతుల యుగంధర్ , శ్రీనివాసరెడ్డి , పువ్వాడ నాగేందర్ , బుక్క వెంకట్ , దాసరి వీరభద్రం , శ్రీలత , రజిని రెడ్డి, ఉపేంద్రమ్మ , తోడుపునూరి రవీందర్ , మహేంద్ర సింగ్ , పోలింగ్ బూత్ అధ్యక్షులు , టూ టౌన్ పదాధికారులు , శక్తి కేంద్ర ఇన్చార్జిలు , నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# త్యాగానికి ప్రాముఖ్యత ఇచ్చి సాటి మనిషికి సహాయ పడే మనసు అలవర్చుకోవాలి:ఎస్సై కూచిపూడి జగదీష్



తిరుమలాయపాలెం (తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 7):స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి ప్రతి వ్యక్తి త్యాగానికి ప్రాముఖ్యత ఇచ్చి సాటి మనిషికి సహాయం చేసే మనసు అలమరుచుకోవాలని ఎస్ఐ కూచిపూడి జగదీష్ అన్నారు. మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసుల్లో స్వార్థం ద్వేషం విడనాడి



సాటి మనిషికి సహాయపడే మనసు అలవర్చుకోవాలని ఆయన కోరారు. హిందూ ముస్లింలు స్నేహపురకంగా ఉంటూ మనసుల మధ్య త్యాగరీతిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. బక్రీద్ పండుగ ఉద్దేశం బక్రీద్ సారాంశం. హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగను జరుపుకుంటారన్నారు. త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగ స్ఫూర్తిగా సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ మసీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ సైదా మదర్ సాబ్ సయ్యద్ ఇమామ్ షేక్ ఇబ్రహీం షేక్ జబ్బర్ డీలర్ సయ్యద్ మదర్ చందు తదితరులు పాల్గొన్నారు

## అంతర్గత సామర్థ్యానికి

# పదును పెట్టేందుకే సమ్మర్ క్యాంపులు

కొత్తగూడెం ఆర్ సి జూన్ 7 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో గత 36 రోజులుగా విద్యార్థులకు. జరుగుతున్న సమ్మర్ క్యాంపు శుక్రవారంతో ముగిసింది. ముగింపు వేడుకల్లో కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లతో పాటుగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతు ఈ సమ్మర్ క్యాంపులో నిస్వార్థంగా బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, ఖో-ఖో, వాలీ బాల్, క్రికెట్, కబడ్డీ, యోగా, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చిన కోచ్ లకు, ఈ క్యాంపులను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో 14 క్యాంపులు ఉండగా ప్రస్తుతం 33 సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యతో పాటుగా క్రీడల్లోనూ విద్యార్థులకు ఆసక్తిని పెంచుతున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని వారిలో నైపుణ్యాన్ని వెలికితీస్తే పతకాల వేటలో దూసుకుపోతారన్నారు. ఈ సమ్మర్ క్యాంపు విజయవంతం అవడానికి కోచ్ లతో పాటు పిల్లల తల్లితండ్రుల పాత్ర కీలకమన్నారు. ఈ




కార్యక్రమంలో డే సో పరంధామ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,చీఫ్ ప్యాట్రన్ సాబీర్ పాషా,కోశాదికారి కాశీ హుస్సేన్ మరియు కోచ్ లు ,తల్లింద్రులు , పురప్రముఖులు పాల్గొన్నారు.

# 39వ డివిజన్ ను ఎస్సీ రిజర్వేషన్ చేయాలి

## మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు, వేల్పుల భాస్కర్ మాదిగ. డిమాండ్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 7 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.సుజాతనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన 39వ డివిజన్ ను ఎస్సీ రిజర్వేషన్ చేయాలని కోరుతూ శనివారం నాడు సుజాతనగర్ మండల కేంద్రంలో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాదిగ ,బేడ బుడగజంగాలు ,మాల కుల నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్పొరేషన్ ఏర్పాటు అధికార యంత్రాంగం సుందరయ్య నగర్ అంబేద్కర్ నగర్ హరిజనవాడ గొల్లగూడెం కోమటిపల్లి నిమ్మల గూడెం ప్రాంతాన్ని కలిపి 39 వ డివిజన్ గా ఏర్పాటు చేశారని, డివిజన్లో మొత్తంగా చూసుకుంటే దళితులే ఎక్కువగా ఉన్నారని, ప్రధానంగా మాదిగ ,బేడ బుడగజంగాల ,మాల సామాజిక వర్గం ప్రజలు అత్యధిక ఓటర్లు ఉన్నారని, ప్రభుత్వం అధికార యంత్రాంగం ఈ డివిజన్ కుఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని అన్నారు ,దీని విషయమై డివిజన్ పరిధిలో ఉన్న దళితులం అందరం ఐక్యతగా మిగతా వర్గాలను కలుపుకొని సంతకాల సేకరణ చేపడతామని, మా ఆవేదన వినతిని సంబంధిత పాలకులకు కార్పొరేషన్ కమిషనర్ కు మరియు కలెక్టర్ కు లిఖితపూర్వకంగా అందజేస్తామని తెలిపారు ,ఎస్సీ రిజర్వుడుగా అధికారిక ప్రకటన వచ్చేంతవరకు దశల వారి నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు, కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, బుడగ జంగాల జిల్లా నాయకులు సిరిగిరి మురళి, ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ ,మాల కుల సంఘం నాయకులు మంచాల శ్రీనివాస్, మాదిగ కుల మండల నాయకులు కత్తి వెంకన్న ,కేసు పాక వెంకటేశ్వర్లు, కత్తి యోగేష్ ,తోకల వెంకటేశ్వర్లు, కత్తి తిరుపతిరావు ,బుడగ జంగాల నాయకులు సిరిగిరి రవి, పసుపులేటి నాగేశ్వరరావు ,మారయ్య ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటాలి

## -ముక్క అనిల్, బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి



నంగునూరు, జూన్ 7 (తెలంగాణ పత్రిక): ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని బీ జే పీ ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ కోరారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుత మైన పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ పథకాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చేరే విధంగా బిజెపి కార్య కర్తలు పాటుపడాలని సూచించారు. భారత్ ను ప్రపంచం లోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థ గా తీర్చి దిద్దిన ఘనత మోడీకే దక్కుతుందని చెప్పారు. ఖరీఫ్ పంటలకు గత సంవత్సరం కంటే ఈసారి ధర పెంపు చేసి రైతులలో సంతోషాన్ని నింపారని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల తరపున ప్రధానమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లు సందీప్, మండల కార్యదర్శి రమేశ్, నాయకులు నారాయణ, చంద్రం, నాగరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ పోలీస్ శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 7 బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు.మతసామరస్యాన్ని ప్రతీకగా బక్రీద్ పండుగ ప్రశాంతంగా వాతావరణంలో నిర్వహించుకోవాలి. ప్రజలకు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేసి, అవసరం ఉన్న చోట పోలీస్ పికెట్స్ బందోబస్తు ఏర్పాటు. ప్రజలంతా మతసామరస్యాన్ని కాపాడుకుంటూ సామరస్యంగా, శాంతియుతంగా పరస్పరం ఇతర మతాలను గౌరవించుకుంటూ తమ పండగలను సంతోషంగా జరుపుకోవాలి.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదు సోషల్ మీడియా పై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు.ఎవరైనా వివాదాస్పదంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు.జిల్లా ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## చీకుర్తి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం




తెలంగాణ పత్రిక జూన్ 07 న్యాల్ కల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తి లో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని హెచ్ఎం రేష్మ యాస్మిన్ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ,ఉచిత దుస్తులు, డిజిటల్ విద్య ,మధ్యాహ్న భోజనం, ఆటలు మొదలైన కార్యక్రమాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు.గ్రామంలోని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలని, ఆర్థికంగా లబ్ధి పొందాలని ,ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి జీవితాలను నాశనం చేయవద్దని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత పాఠాలు చెప్పడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు సుధాకర్, హంస ,రాజేశ్వరి, స్వరూపారాణి, స్వామి, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న- చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 7:వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన వల్లంపట్ల(పటేల్).దానయ్య- కిరణ్మయి దంపతుల కుమార్తె,కుమారుడు నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం భీమవరం జి.యం కళ్యాణ వేదికలో శనివారం ఘనంగా జరిగింది.ఈ వేడుకలకు శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టీ.యు.సి రాష్ట్ర కార్యదర్శి బంటు.చొక్కయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ వల్లంపట్ల.అబ్రహం,ఆమనగల్లు తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, మెరుగు జానీ, వల్లంపట్ల అశోక్ (టీచర్), మాజీ ఉప సర్పంచ్ కోల సైదులు, తక్కెలపల్లి లింగయ్య, మెరుగు.దావీదు,ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోల పెద్ద సైదులు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్, యర్కచర్ల ప్రేమ్ సాగర్,బంటు.రాము, కోల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఆలయాల పరిరక్షణ మనందరి బాధ్యత : ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 07:హిందూ ఆలయాల పరిరక్షణ మనందరి బాధ్యత అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.నిజామాబాద్ నగరంలో శుక్రవారం జరిగిన పలు దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "హిందూ ఆలయాలను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత. ఇలాటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, దేవాలయాల సందర్శన ద్వారా పిల్లలకు మన సాంస్కృతిక విలువలను తెలియజేయాలని సూచించారు.ఆలయాల అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు.

# రాజకీయ అవగాహన లేని సన్నాసులు..!

## పదేళ్ల మోసాలన్నీ నాకు తెలుసు -షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






ఇందిరమ్మ ఇండ్లపై అవాకులు చవాకులు%ౌ% గుడి వెనక దండం పెట్టినట్టుగా రాజకీయాలు..! పాపిరెడ్డిగూడ (కేశంపేట మండలం), జూన్ 7(తెలంగాణ పత్రిక)"రాజకీయ అవగాహన లేని కొందరు వెధవ సన్యాసులు పొద్దున్నే లేచినప్పటి నుండి చిల్లర రాజకీయాలు చేస్తూ, బాగా పనిచేసే నాయకుల్ని టార్గెట్ చేస్తున్నారు. అలాంటి వారి అవాకులు చవాకులకు భయపడే ప్రసక్తే లేదు" అని షాద్‌నగర్ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు.పాపిరెడ్డిగూడ గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రం మరియు వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో "వీరావేశం"తో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ, "ఎవరూ శాశ్వతం కారు, పదేళ్లుగా ఎవరు ప్రజలను ఎలా మోసగించారో నాకు, గ్రామస్తులందరికీ బాగా తెలుసు" అని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల గురించి అవాస్తవాల్ని ప్రచారం చేస్తున్న నేతలు మొహం కడిగి బస్సెక్కాలి. గత పదేళ్లలో ఒక్క ఇంటి కట్టడం లేకుండా, దళిత బంధుతో ఒకరికి ఇస్తే ఇక అందరికీ ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్న గులాబీ నాయకులు ఇప్పుడేం ధర్మపురాణాలు చెబుతున్నారు?" అని ప్రశ్నించారు.ఇప్పుడున్న ఇండ్లు సరిపోకపోతే మరో 25 ఇండ్లు పెంచుతా కానీ, ఇచ్చిన మాట తప్పను. ప్రజాపాలన అంటే ఇదే. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ గులాబీ నాయకులు అక్కసు చెంది బదులు మాటలతో తీర్చుకుంటున్నారు" అని ధ్వజమెత్తారు."క్రీడలు పెద్ద ఎత్తున జరపండి, 100 టీములు వచ్చినా నేనే అన్ని ఏర్పాట్లు చేస్తాను" అని యువతను ఉత్సాహపరిచారు.తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి స్పందిస్తూ "ప్రజల సమస్యలు తెలుసుకునే నాయకత్వం ఎమ్మెల్యే శంకర్ది. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల డబ్బా రాజకీయాలకు ఇది తగిన సమాధానం. గ్రామాల్లో అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు.

## జొన్నల డబ్బులకోసం ఇంకెన్ని రోజులు వేచి చూడాలి



బోథ్, జూన్ 7,తెలంగాణ పత్రిక బోథ్ మండల కేంద్రంలో జొన్న పంటని గత నెల రోజుల క్రితం మార్కుఫెడ్ ఆధ్వర్యంలోని ప్యాక్స్ కి జొన్నలు అమ్ముకున్న రైతులకి ఇంత వరకు కూడా తమ బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు జమ చేయలేదని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న విచారం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పటికైనా రైతుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని రైతులకు జొన్నల డబ్బులు తొందరగా ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకి ఒక పక్క పంట రుణమాఫీ కాకా, సకాలంలో పంట పెట్టుబడి కింద ఆర్థిక భరోసా సహాయం అందక, మరొక పక్క బ్యాంక్ పంట రుణాలు సరైన సమయంలో అందక పోవడంతో తమ ఆర్థిక స్థితి బాగాలేకపోవడం మూలంగా తాను కష్టపడి రబిలో పండించిన జొన్న పంటని అమ్ముకున్న రైతులకు ఇప్పటి వరకు జొన్నల డబ్బులు జమ కాలేటువంటి పరిస్థితి దాపూరించిందని ఆయన అన్నారు. రైతుల చేతిలో కొన్ని డబ్బులున్నట్లయితే ప్రస్తుత పరిస్థితిలో తాను సాగుచేస్తున్న పంట భూమిలో విత్తనాలు కొనుక్కొని విత్తనాలు వేసుకునే సమయం, కాని రైతుల చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే జొన్నల డబ్బులు కోసం వేయి కళ్ళతో వేచి చూస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఈ రెండు,మూడు రోజులలో డబ్బులు జమచేయలేకపోతె రైతులతో కలిసి రోడ్ మీదికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు.

## బిజెపి నూతన మండల కమిటీ, వివిధ శాఖల మోర్చాల అధ్యక్షుల కమిటీ ఎన్నిక



మఠం పల్లి: జూన్ 7 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల భారతీయ జనతా పార్టీ నూతన మండల పూర్తి కమిటీని, వివిధ శాఖల మోర్చాల అధ్యక్షుల ను సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు మఠంపల్లి మండల ప్రభరి గా వ్యవహరించిన బొలిశెట్టి కృష్ణయ్య పర్యవేక్షణలో మఠంపల్లి మండల బిజెపి అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకట శివ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో పూర్తిస్థాయి మండల కమిటీ, వివిధ శాఖల మోర్చాల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగినది. మఠంపల్లి మండల బిజెపి మండల అధ్యక్షులుగా బొమ్మన బోయిన వెంకట శివ, మండల వైస్ ప్రెసిడెంట్లు సౌదాసోతు సైదా నాయక్, పందిరి నరసింహారెడ్డి, మూడవత్ శౌరి నాయక్, బాణోతు బాలు నాయక్, జనరల్ సెక్రెటరీలు రమావత్ నాగు నాయక్, రావుల హసేన్ గౌడ్, సెక్రటరీలు కార్లపాటి అంజయ్య, చెడ పంగు జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, శీలం కవిత, ట్రెసుర్స్ భూక్య తులసి నాయక్, మెంబర్స్ శీలం అనిత, బొమ్మన బోయిన లక్ష్మి, లను ఎన్నుకోవడం జరిగింది.మఠంపల్లి మండల బి జె పి ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా భూక్య శివాజీ నాయక్ ను,మండల బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా ఆరాల సైదులు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా సంపతి ఆదినారాయణ, బిజెపి మండల యువ మోర్చా అధ్యక్షులుగా తుంగం వీరయ్య, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులుగా త్రిపురం శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నిమ్మల నాగమణి, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా ఎస్డి రసూల్ ఎన్నికైనారు.

## వ్యూహాత్మక విధానంతో ప్రభుత్వం పై ఒత్తిడి హామీల అమలుతోనే ముదిరాజుల అభివృద్ధి

### డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి, జూన్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ ఇచ్చిన హామీల అమలు తోనే,ముదిరాజులకు అసలైన అభివృద్ధి సాధ్యమని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. బిబిపేట్ మండల్ ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా పలు గ్రామాల్లోనీ పూజ కార్యక్రమాల్లో పాల్గొని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడారు. పెద్దమ్మ తల్లి.. పండగలు.. సంస్కృతి సాంప్రదాయాల నిర్మాణం... గ్రామ గ్రామాన,ముదిరాజ్ జండాలను ఆవిష్కరణతో చైతన్యం,ఏర్పడింది. దీంతో పాటే ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల,ఏర్పాటుకు నిరంతర పోరాటం చేయడంతో నేడు ఫలితాలను ఇస్తుంది. పెద్దమ్మ తల్లి ఆలయాల నిర్మాణం,ఉమ్మడి జిల్లాలో(కామారెడ్డి-నిజామాబాద్) చురుకుగా,సాగుతున్న తీరుకు నిదర్శనం. ముదిరాజ్ ల సాంప్రదాయం, సంస్కృతి నిర్మాణం ఒక్కవైపు వృద్ధి సాధిస్తూమేమెంతో మాకంత అనే వాట కోసం రాజ్యాంగ స్ఫూర్తి తో..ధర్మ యుద్ధ పోరాటం చేస్తూనే ఉన్నాం.న్యాయస్థానాల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ,తిరుగుతూ చట్టపరమై ఆర్థిక,రాజకీయ విద్యా ఉపాధి వాటకై..కొట్లాడడంలో, ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ క్రియాశీలకంగా వ్యవహరించింది. మరోవైపు వ్యూహాత్మక విధానంతో. విద్యా ఉపాధి అవకాశాల కోసం %దీజ%"%ూా%"అమలుతో విద్య,ఉద్యోగాలలో సరైన వాట కై - నా ఘర్షణ..మా సంఘర్షణ.(ఐక్యంగా)అని చాలాసార్లు జిల్లా అధ్యక్షులు%ఎ% డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ వివరించారు. తరం..తరం..నిరంతరం..తరతరాల అణిచివేత పై అలుపెరగని ఉద్యమ బావుట ను ఎగురవేస్తూ.. ముదిరాజ్ జాతి చైతన్యానికి ఆయన నిదర్శన గా నిలిచారని పలువురు అభిమానులు కొనియాడారు. మత్స్య శాఖలో సభ్యత్వాలు సాధనే లక్ష్యంగా - - ప్రభుత్వం పై ఒత్తిడే... నా పంతం'అని ధర్నాలతో,పెద్దఎత్తున నిరసన ర్యాలీలతో,ఊరేగింపులతో, రాస్తారోకోలతో,బహిరంగ సభలతో, కలెక్టర్, రెవెన్యూ కార్యాలయాల ముట్టడితో ముదిరాజ్ ల పక్షాన నిలబడి పోరాడుతున్న విషయం,అందరికీ తెలిసిందే. చరిత్రనుతిరగేస్తూ డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్,చేస్తున్న ఉద్యమం అందరికీ స్ఫూర్తి దాయకం. నిస్వార్థంగా మొదటి నుండి నేటి వరకు"జాతి కోసం "కాలుకు గజ్జ కట్టుకునీ తిరిగుర్తుతున్న విజేత విట్టలన్న" అని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాణ బెస్త కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగంపేట మండల అధ్యక్షులు సాయికుమార్ ముదిరాజ్ , సంద బాలయ్య ముదిరాజ్,కిషన్ ముదిరాజ్, రవి ముదిరాజ్,గంగయ్య ముదిరాజ్ , కరుణాకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా బక్రీద్ వేడుకలు



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల కేంద్రంలో స్థానిక ఈద్గా వద్ద ఈదుల్ ఆజా ప్రత్యేక నమాజ్ చేశారు.అనంతరం ఒకరికొకరు అలై బలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా కో ఆప్షన్ ఎండి ఖలీల్ మాట్లాడుతూ ప్రేమ త్యాగం సహనం పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని ప్రతి ఒకరు కులమతాలకు అతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సదర్ షాబుద్దీన్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులుఎండి.షర్ఫుద్దీన్,అన్వర్,బురాన్,సిరాజ్,ఇర్ఫాన్, అబ్బాస్,జలీల్,ఖుద్బుద్దీన్,జహంగీర్,గౌస్, రహమత్ యాకూబ్ ,ఆదిల్ ఆజాం సఫాన్ నమాజ్ ఖలిద్ నూరుద్దీన్ బషీర్ తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 07:ఈ రోజు బక్రీద్ పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య, ఐపీఎస్., నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాలు మరియు మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటులను క్షుణ్ణంగా పర్యవేక్షించినారు. ప్రధానంగా నిజామాబాదు లోని శాంతి నగర్ ఈద్గా మరియు బోధన్ లోని నర్సి రోడ్డు ఈద్గాలు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, సీసీఆర్బీ ఏసీపీ రవీందర్, మరియు సి.ఐ లు, ఎస్సైలు గలరు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి జిల్లా,చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక చిన్నంబావి జూన్ 07:చిన్నంబావి మండలంలోని తన స్వంత గ్రామమయిన పెద్దదగడ గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికారులను పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.అలా ఊరు మొత్తం కలియతిరిగి అనంతరం ఇదే మండలములోని కొప్పునూర్‌గ్రామంలో కురుమలఆరాధ్య దైవం బీరప్ప నూతన గుడి ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని బీరప్పను దర్శించి అందరూ భక్తి శ్రద్ధలతో బీరప్ప పండుగ జరుపుకోవాలని ఆకాక్షించారు.అదే విధంగా బీరప్ప గుడి అభివృద్ధి కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ కార్యకర్త మాజీ సింగిల్విండో డైరెక్టర్‌ఉలుపాల పక్కీర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,బీచుపల్లి యాదవ్,కృష్ణ ప్రసాద్ యాదవ్,బాలు,చక్రధర్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,వడ్డేమాన్ బిచ్చన్న, కాశన్న,మద్దిలేటి, నాని,విష్ణు,రమేష్, భరత్,గోవింద్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభయ ఆంజనేయ ఆలయ శంకుస్థాపన



తెలంగాణ పత్రిక:ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/కొనిజర్ల జూన్ 7:ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో, నేడు అభయ ఆంజనేయ ఆలయ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం. గ్రామ పెద్దలు అయిన ఏలూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని, ఆలయ కమిటీ తెలియజేశారు. అభయ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి వేద పండితులతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు అలాగే హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం చేయండి

## హంగార్గ ఫారంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 7.పోతంగల్ మండలంలోని హంగార్గ ఫారంలో బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు అలింగానం చేస్తూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఉదయం నూతన వస్త్రాలను ధరించి మసీదులకు వద్ద ప్రత్యేక ప్రార్థనలను చేస్తారు. ముస్లిం మత పెద్దలు మసీద్ ఈద్గాల వద్ద ప్రార్థనలలో పాల్గొని వారు మాట్లాడుతూ....బక్రీద్ పండుగను పేద ధనవంతుడు అని భేదభావం లేకుండా అందరూ సమానమే అనే నినాదంతో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు గ్రామ మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ జన్మదిన వేడుకలు..



నర్సంపేట జూన్ 07 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా 21వ వార్డులో కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, కొంకిస కిరణ్ గౌడ్, 21వ వార్డు బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## చిన్నంబావి లో భారీ వర్షం




వనపర్తి జిల్లా చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక తేదీ జూన్07చిన్నం బావి మండల కేంద్రంలోని హఠాత్తుగా భారీ వర్షం కురిసింది.సాయంత్రం వరకు బాగా ఎండగా ఉండి అనుకోకుండా ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది.అనుకోకుండా వర్షం కురవడంతో వ్యాపారస్తులు ప్రయాణికులు జనాలు ఇబ్బంది పడ్డారు.మండల కేంద్రంలోని డ్రైనేజి లేకపోవడంతో రోడ్డుపై పెద్ద ఎత్తున వర్షం నీరు పారి పాదాచారులకు,వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగింది.సుమారు గంటన్నర పైగా భారీ వర్షం కురిసి సామాన్య ప్రజలను అతలాకుతలం చేసింది.

## పిల్లలకు ఒత్తిడి లేని చదువులపై డాక్టర్ గమనంచే ప్రత్యేక శిక్షణ

వనపర్తి జిల్లా జూన్ 07 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శ్రీ రితంభర ఇంటర్నేషనల్ విద్యాలయంలో విద్యార్థుల, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పిల్లల చదువులపై ఒత్తిడి లేకుండా ఎలా చదివించాలి, వారి పట్ల ఎలా ప్రవర్తించాలి అనే విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గమనం మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని తల్లి గర్భంలో నుంచే మనం చేసే ప్రవర్తనను బట్టి పిల్లలు కూడా ఉంటారని, ప్రహ్లాదుడు గా విద్యార్థులు పెరుగుతూ, ఎదుగుతూ ఆలోచించాలని, పిల్లలతో తల్లిదండ్రులు కూడా అన్ని విషయాలు షేర్ చేసుకుంటూ పిల్లలకు సమయం కేటాయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రితాంబర విద్యాలయం మేనేజ్మెంట్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# బడి బాట బాలల భవితకు బంగారు బాట కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి మనయ్య




రాయికోడ్ జూన్ 7 తెలంగాణ పత్రిక జూన్ 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు బడి బాట కార్యక్రమం సందర్భంగా శనివారం మండల విద్యాశాఖ అధికారి టి మనయ్య రాయికోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖైరత్ అలీ ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు బడి పిల్లల గుర్తింపు, కర పత్రాలతో,ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఉపాధ్యాయులు ఇంటింటా తిరిగి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తామని. ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపియాలని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రేమలత మాట్లాడుతూ ఇల్లంతకుంట పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్, ఐ ఎఫ్ పి డిజిటల్ బోర్డులు, మరెన్నో మంచి సదుపాయంలున్న ఉత్తమ పాఠశాల అని,బడి ఈడు పిల్లలందరు బడిలో చేరాలని సూచించారు.తమ పాఠశాలలో సైన్స్ నందు రాష్ట్రీయ , జాతీయ మరియు అంతర్జాతీయ,స్థాయికి వెళ్ళిన విద్యార్థులు ఉన్నారని, అదేవిధంగా ఆటలు, సాంస్కృతిక రంగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. అంతే కాకుండా మొన్న ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ మైన అదే విధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాలు మాట్లాడుతూ విద్యార్థులకు ఆట పాటలతో విద్యను అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## బేతిగల్ లో హుజురాబాద్ డివిజనల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.

వీణవంక ప్రతినిధి, జూన్ 7( తెలంగాణ పత్రిక).వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో శనివారం హుజురాబాద్ డివిజనల్ స్థాయి టోర్నమెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మసాడి చొక్కరావు స్పాన్సర్ గా పోటీలు ప్రారంభించడం జరిగింది.శనివారం కొరపల్లి, గంగారం సైదాబాద్, బేతిగల్ టీం లు అడగా నాలుగు రోజుల్లో వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల టీమ్ లు పాల్గొంటాయి.. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాసాడి చొక్కా రావు గారు మాట్లాడుతూ...యువకులు మానసికంగా, శారీరకంగా అన్ని అంశాల్లో బాగుండాలని, యువతకు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి అలవాట్లు చేసుకోవాలని క్రికెట్ ఆడటం మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక వ్యాయామాన్ని కలగజేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. వారికి



క్రీడాకారులందరూ మనస్ఫూర్తిగా స్వాగతం పలికారు..ఈ కార్యక్రమం లో సిరువేరి రంజిత్ ప్రజాపాతి,ఇజ్జిగిరి వెంకటేష్, మడ్డీ అనిల్, మడ్డీ రాకేష్, గౌతం, పోతుల రమేష్, మోరే అరుణ్, శ్రీనివాస్, సంపత్, పాల్గొన్నారు.

# ప్రాణ త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండగ

## ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి, మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జూన్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శనివారం బక్రీద్ పర్వదిన సందర్భంగా కామారెడ్డి కోర్టు రోడ్డు వద్ద గలహాఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా నమాజ్ చేసి అందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.హాఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ...హాత్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అనిహాత్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండుగ కలుగచేస్తుందన్నారు. విశ్వమానవాళికి సమానంగా అందిస్తున్నదని తెలిపారు.బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని ప్రసంగించారు.హాసకల మతవిశ్వాసాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్రంలో దేశంలో పాలన కొనసాగాలని పేర్కొన్నారు.హాఅన్నివర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలసి జీవించేలా, గంగా జమునా తహజీబ్‌ను కాపాడుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాతో ప్రార్థించానని అన్నారు.హాతెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగాలని అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



# మతాల మధ్య ఐక్యతే మానవతా విలువలకి మూలాధారం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్‌లో ఘనంగా బక్రీద్ ఈద్ మిలాప్ తెలంగాణ పత్రిక /షాద్ నగర్ పట్టణంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండి సర్వర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమం మతాల మధ్య ఐక్యత, సోదరభావం, మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, భీశ్వ కిష్టయ్య, మాజీ జెడ్పిటీసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్, మరియు పలువురు రాజకీయ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.కృతుంగ బ్లాంకెట్ హాల్‌లో జరిగిన ఈ వేడుక పులకరించిన శాంతి, సౌభ్రాతృత్వాల వేదికగా నిలిచింది. అన్ని మతాలకు చెందిన సోదరులు పాల్గొని ఐక్యతను ప్రతిబింబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, "మతాల మధ్య ఐక్యత ఈ ప్రపంచానికి అవసరమైన అద్భుతమైన విలువ. ఈద్ మిలాప్ లాంటి వేడుకలు శాంతిని, మానవతను, స్నేహాన్ని పెంపొందిస్తాయి. విభిన్న మతాలు, సంస్కృతులు ఒక్కటిగా కదిలితే సమాజ అభివృద్ధికి మార్గం సుగమమవుతుంది" అని తెలిపారు.తెలుగుదేశం పార్టీ నేత బక్కని నర్సింలు మాట్లాడుతూ, "ఇలాంటివి సామాజిక స్నేహం పెంపొందించే వేదికలు. మతపరమైన ఐక్యతే ప్రజాస్వామ్యంలో బలమైన మూలం" అని అభిప్రాయపడ్డారు.అందరికి ఈద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఐక్యత, శాంతి, ప్రేమ ఈ సమాజానికి అవసరమైన మూల్యాలు కావాలని నేతలు పిలుపునిచ్చారు.



# జీవితంలో మైలురాయిని ఎంచుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలి:దోమకొండ ఎస్సై డి. స్రవంతి




కామారెడ్డి, జూన్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విద్యార్థి దశలోనే ఒక మైలురాయిని ఎంచుకొని జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేంతవరకు ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ముందుకు సాగాలని దోమకొండ ఎస్సై డి. స్రవంతి అన్నారు. శనివారం మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన ముదాం శ్రీవల్లి పదవ తరగతిలో 566 మార్కులు సాధించింది. శ్రీవల్లి భిక్కనూరు మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో పదవ తరగతి పూర్తి చేసింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విద్యార్థి శ్రీవల్లిని ఎస్సై శాలువా తో సత్కరించి అభినందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ అనుకున్న గోల్ ను రీచ్ అయ్యేంతవరకు కష్టపడాలన్నారు. సాధించాలనే తపన దృఢంగా ఉంటే అనుకున్నది జీవితంలో తప్పకుండా చేరుకోగలమని సూచించారు. ఎంతటి వడిదడుగులు వచ్చిన చదువులో ముందుండాలని, కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, స్వామి పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల కూల్చివేతకు చర్యలు:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:- ప్రతినిధిజూన్ 7 తెలంగాణ పత్రికజిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల కూల్చివేతకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కుభీర్ మండలంలోని అంతర్ని గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం కూలిన ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. కూల్చివేతకు అనుమతులు తీసుకున్నప్పటికీ, ఇటీవలి వర్షాల కారణంగా ఆలస్యమైందని వెల్లడించారు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారని, వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని, ప్రమాదం లేకుండా క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల శిథిల భవనాల కూల్చివేతకు రోడ్లు, భవనాల శాఖ నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తీసుకొని తక్షణమే కూల్చివేత ప్రక్రియ చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భద్రతాయుత వాతావరణంలో చదివేలా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.





## మరణించిన వారికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం ఆర్థిక సహాయం





( తెలంగాణ పత్రిక ) జూన్ 7 కూసుమంచికూసుమంచి మండల కేంద్రంలో ఇటీవల అకస్మాత్తుగా మరణించిన బోగీ శ్రీకాంత్ %బా/రా% వెంకన్న కుటుంబానికి, మరియు అనారోగ్యంతో మరణించిన కొండ సత్యనారాయణ గారి కుటుంబానికి, పాలేరు శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు గౌ" శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ద్వారా ఆర్థిక సహాయం (10,000/-) అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, చెన్న మోహన్ రావు, గుండా చిన్న బుచ్చిరెడ్డి, బారి వీరభద్రం, అంతోటి వెంకన్న, నాగిరెడ్డి రంగారెడ్డి, షేక్ మీరా, శానం ముత్తయ్య, యూత్ విభాగం బెల్లంకొండ సాయికిరణ్, అర్వపల్లి జనార్దన్, బారి సురేష్, అర్వపల్లి మాధవరావు, ఆలెటి రాము, మొహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

## కూసుమంచి మండలం లో వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ..



తెలంగాణ పత్రిక)జూన్ 7 కూసుమంచి పాలేరు కూసుమంచి మండలం నరసింహుల గూడెం గ్రామం జక్కుల లింగయ్య గార్ల కుమారుడు వేణు రమ్యాలను, బోడియ తండ భూక్య హుస్సేన్ ఉషా గార్ల కుమార్తె రాఘవి మోతిలాల్, చింతల్ తండా బానోతు సోమ్లా భద్రమ్మ కుమారుడు మల్సూర్ - ప్రియా లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్, జక్కుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మల్లేడి వెంకన్న, బీసీ సెల్ అధ్యక్షులు నూకల మల్లయ్య దాసరి వెంకన్న సోషల్ మీడియా అధ్యక్షుడు వద్యా బాలకృష్ణ, బులికొండ వెంకన్న,మాజీ ఎంపీటీసీ బజ్జురి రామిరెడ్డి,హరి,పాపి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భూక్యా రవి,శీలం శంకర్,మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభ కార్యక్రమం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 7)ఈరోజు పాలేరు నియోజకవర్గం. ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో మరికొన్ని ఇండ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. అందులో భాగంగా . గ్రామస్తులు వాళ్ల సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల నాయకులు సూదగాని ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు (పొంగులేటి అనుచరుడు) రమేష్ గునిగంటి, మాజీ సర్పంచ్ చిలివేరు బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పుగండ్ల ప్రసాద్, సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు గన్నోజు గోవిందమ్మ ,గునిగంటి గాంధీ, %+% రమేష్,తదితరులు పాల్గొన్నారు

## చెట్టును ఢీ కొట్టిన ద్విచక్రవాహనం

దుబ్బాక ప్రతినిధి, జూన్07(తెలంగాణ పత్రిక):ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉనత పాఠశాల వద్ద చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా బాలాజీ నగర్, హైదరాబాద్ కు చెందిన కిషోర్ రెడ్డి, అతని స్నేహితుడు వాసు నాయక్ దౌల్తాబాద్ నుంచి గజ్వేల్ వైపు వెళ్తుండగా మార్గమధ్యలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుర్గమ్మ గుడి మూలమలుపు వద్ద అతివేగంగా, అజాగ్రత్తగా ద్విచక్ర వాహనం నడుపుకుంటూ చెట్టును బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కిషోర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు పోలసులకు సమాచారం అందించడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడహాప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



## న్యాయవాది బాపురావును పరామర్శించిన ప్రొఫెసర్ కాశీం



దుబ్బాక ప్రతినిధి, జూన్07(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది బాపురావు మాతృమూర్తి లక్ష్మమ్మ ఇటీవలే మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం, హైకోర్టు న్యాయవాది స్నేహలత, కోర్టు న్యాయవాదులు రవిబాబు, కనకయ్య శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక నూతన ఎస్సై ఆవుల తిరుపతి ని సన్మానించిన బిజెపి నాయకులు



వీణవంక ప్రతినిధి, జూన్ 7( తెలంగాణ పత్రిక).వీణవంక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన,ఆవుల తిరుపతి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్, నరసింహ రాజు, అది రెడ్డి, సదానందం, రవీందర్, పెద్ది మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బాబురావు, వెంకన్న, తిరుమల్, తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన గ్రామ నాయకులు



వనపర్తి జిల్లా జూన్ 07 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండలం బునాదిపురం బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు బునాదిపురం గ్రామ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, నరేందర్ వనం మల్లేష్ యాదవ్ నాగన్న యాదవ్ డీలర్ ఎల్లస్వామి గుడిసె మహేష్ మోహన్ గౌడ్ కురుమన్నా శ్రీను సత్యం తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల నూతన కమిటీ నియామకం




తుర్కపల్లి, జూన్ 7 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండల నూతన కమిటీని శనివారం మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. మండల ఉపాధ్యక్షులుగా ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను, వాకుడోత్ సాయికుమార్ నాయక్, తాటికొండ నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శులు ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, కార్యదర్శులు పోలబోయిన మహేష్, గోనె విజయ్, ,వజ్రోజు బాలకృష్ణ,గుగులత్ కరుణ, నరసింహ నాయక్ , కోశాధికారి గా కోట భాగ్యలక్ష్మి విజయ్, లను నియమించారు.

## సంగారెడ్డి లో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు.

సంగారెడ్డి జూన్ 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...బక్రీద్ పర్వదినం సందర్భంగా సంగారెడ్డి లోని ఈదుగ వద్ద ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కొత్త బట్టలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాగల వద్దప్రతి మనిషిలో మానవత్వం చాటుకుని ముస్లిం సోదరులకు ప్రార్థన చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తాళ్లపల్లి శివారులోని ఈదుగ వద్ద ముస్లిం సోదరులు ఘనంగా ప్రార్థన చేసుకున్నారు ముస్లిం సోదరులకు అతీతంగా నిర్వహించిన బక్రీద్ పర్వదినం సందర్భంగా అన్నీ ఈద్ గల వద్ద ముస్లిం ప్రార్థనలు నిర్వహించారు మత పెద్దలు పర్వదినం విశిష్టతను వివరించారు.



# సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్కు సంప్రదించాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ - సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువ.- సైబర్ నేరాలకు ప్రజలకు అప్రమత్తత ప్రధాన అస్త్రం- గతవారం జిల్లాలో దాదాపు 15 ఫిర్యాదులు నమోదు

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– జూన్ 07 :- జిల్లా సైబర్ బృందం చే ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు. భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు వహించాలని సూచన. రానున్న భవిష్యత్తు ప్రపంచంలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన ఖచ్చితంగ కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ హవర్ లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు. ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి గత రెండు నెలలుగా జైనం బ్రోకింగ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ లో పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. ఈ గ్రూప్‌లో సభ్యులు మొదట స్టాక్ ట్రేడింగ్‌పై దృష్టి సారిస్తారు. అయితే, స్టాక్ మార్కెటింగ్‌లో పెట్టుబడి పెట్టి సుమారు 28 లక్షల రూపాయలు నష్టపోయాను. ఈ విషయాన్ని పరిశీలించి, వాట్సాప్ గ్రూప్ "కాండ్విక్ ఫారికాస్ట్ 262" లో ఉన్న సభ్యులు నన్ను మోసగించారని నేను గుర్తించి, సైబర్ కార్యాలయాన్ని సంప్రదించడం జరిగింది. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఒక వ్యక్తి ఒక నకిలీ అక్రమ వెబ్‌సైట్‌లోని బెట్టింగ్ కార్యకలాపాల్లో పాల్గొనమని డబ్బులు ఎక్కువగా సంపాదించవచ్చు అని తప్పుదారి పట్టించిన సైబర్ నేరగాళ్లు. వారు మ్యాచ్ ఫలితాల ముందస్తు అంచనాలు ఇచ్చి, ఖచ్చితమైన లాభాలు వస్తాయని హామీ ఇచ్చారు. అయితే, చెల్లింపు చేసిన తర్వాత తనకు ఎటువంటి సహాయం గానీ, గెలుపు మొత్తం గానీ అందలేదు. అప్పుడే ఇది ఒక మోసం వెబ్‌సైట్ అని అతనికి తెలియ వచ్చింది. ఈ మోసం నందు అతను పదివేల రూపాయలను పోగొట్టుకోవడం జరిగింది. ఉట్నూరు మండలంలోని చేతన్ కుమార్ అనే వ్యక్తికి వాట్సాప్ లో ఒక మెసేజ్ వచ్చింది. మెసేజ్ పంపిన వ్యక్తి పేరు మిస్సు పల్లవి ఝా, ఆమె తనను ప్రైవేట్ కంపెనీలో రిసెప్షనిస్ట్ ఇన్‌ఛార్జ్ అని పరిచయం చేసుకుంది. ఆమె చెప్పినది ఏమిటంటే, "మీరు ఇంటి నుంచే చేసుకోగలిగే పార్ట్ టైం జాబ్ ఇస్తున్నాం, వర్కింగ్ అవర్స్ ఫ్లెక్సిబుల్ గా ఉంటాయి. జాబ్ మరియు జీతం వివరాలు చెప్పనా?" అని అడిగింది. ఆ తరువాత ఆమె వివరించింది %–% "జాబ్ ఏంటంటే, గూగుల్ మ్యాప్స్ లో హోటల్స్ కి 5 స్టార్ రివ్యూలు ఇవ్వాలి. మీరు రోజుకి పూర్తిచేసే టాస్కులపై ఆధారపడి రోజుకి ?2000 నుంచి ?8000 వరకు జీతం ఉంటుంది. మీరు ఒక్క టాస్క్ పూర్తి చేస్తే వెంటనే జీతం వస్తుంది, ఆపై తరువాత టాస్క్ ఇస్తాం" అని చెప్పింది. విత్‌డ్రా కోసం సీనియర్ రిసెప్షనిస్ట్ చందా ని సంప్రదించమంది. నా డబ్బు తిరిగి ఇచ్చింది. అప్పుడే నాకు ఇది నమ్మకంగా అనిపించింది. తర్వాత ఆమె మరో ప్రీపెయిడ్ టాస్క్ ఇచ్చింది. నేను ముందుగా తిరస్కరించినా, ఆమె తిరిగి తిరిగి అడుగుతూ మెంటల్‌గా ఒత్తిడి చేసింది. చివరికి నాకు మైండ్ వాష్ అయిపోయి, "ఇంకా డబ్బు వస్తుందేమో" అనే ఆశతో అంగీకరించాను. అప్పుడు ఆమె నాకు మరో టీచర్ ఐడీ పంపింది %–% పేరు అంద్రే కోవల్స్కి మొదటి ఆర్డర్‌కు నేను ?9700 చెల్లించాను. ఆ తరువాత అతను మరో టాస్క్ ఇచ్చాడు, అది ?38,000. రెండు ప్రీపెయిడ్ టాస్కులు చేసిన తరువాత "ఇవి సరిపోతాయి" అని అనుకున్నాను. కానీ అతను మళ్లీ మరో టాస్క్ ఇచ్చాడు %–% అది ?77,000. ఆ డబ్బు చెల్లించకపోతే "మీ డబ్బంతా పోతుంది" అని బెదిరించాడు. నాకు భయంగా అనిపించి, నా స్నేహితుని సహాయం తీసుకుని ?77,000 రుణంగా తీసుకుని అతనికి పంపించాను. కానీ ఆ తరువాత కూడా మళ్లీ ఇంకొక టాస్క్ ఇచ్చాడు. ఇలా టాస్క్ మీద టాస్కులు ఇచ్చి నప్పుడు ఆయన మోసపోయానని గ్రహించి సైబర్ పోలీసులకు సంప్రదించాడు. ఇలా విడతలవారీగా ఆయన ఒక లక్ష




30 వేల రూపాయలను పోగొట్టుకోవడం జరిగింది. ఇచ్చోడ మండలంలోని ఒక వ్యక్తికి టెలిగ్రామ్ ద్వారా ఒక మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌ను వాట్సాప్‌లోకి మారుస్తూ, "మీరు పెట్టుబడి పెడితే మీకు డబ్బు డబుల్ చేస్తాం" అని చెప్పారు. వారు నాకు "ఎంత పెట్టుబడి చేయాలనుకుంటున్నారు?" అని అడిగారు. బాధితుడు ?20,000 పెట్టుబడి చేస్తానని చెప్పాడు. తరువాత వారు చెప్పారు, "మీకు ?1,39,900 లాభంగా వచ్చింది, కానీ మీరు దానిని విత్‌డ్రా చేసుకోవాలంటే ముందుగా 25 శాతం చెల్లించాలి" అన్నారు.ఆ కిందా బాధితుడు ?34,975 చెల్లించాడు. ఆ తరువాత, "మీకు ఖాతా క్రియేట్ చేయాలంటే ?39,999 మరోసారి చెల్లించాలి" అని చెప్పారు. నా దగ్గర డబ్బు లేకపోవడం వల్ల నేను పంపలేకపోయాను. దాంతో, వారు నా ఖాతాను బ్లాక్ చేసి, వాట్సాప్ చాటింగ్‌ను కూడా క్లోజ్ చేశారు. టెలిగ్రామ్ కూడా డిలీట్ చేశారు. అని ఫిర్యాదు చేయగా, బాధితుడు మొత్తం చెల్లించిన మొత్తం ?54,975. మోసపోవడం జరిగింది. బాధితుడికి గుర్తు తెలియని టెలిగ్రామ్ ఐడీ నుండి ఒక మెసేజ్ వచ్చింది, అందులో క్రిప్టోకరెన్సీ/బిట్‌కాయిన్‌లో పెట్టుబడి పెట్టమని సూచిస్తూ ఒక లింక్ ఇవ్వబడింది. ఆ లింక్ ద్వారా బాధితుడు నమోదు అయ్యాడు. అనంతరం టెలిగ్రామ్‌లో పెట్టుబడి ఎలా చేయాలో వారికి గైడ్ చేశారు మరియు బాధితుడు డబ్బును పెట్టుబడి చేశాడు. తరువాత పెద్ద మొత్తం పెట్టుబడి చేసిన తర్వాత, బాధితుడు ఆ డబ్బును విత్‌డ్రా చేసుకోలేని పరిస్థితి ఎదురైంది. అప్పుడు అతనికి ఇది ఒక మోసం అని తెలిసి, 1930 నంబర్‌ను సంప్రదించాడు.

# రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి..!

### - రైతే పెద్ద శాస్త్రవేత్త..!!- రైతు స్వతహాగా విత్తనాలను తయారు చేసుకోవాలి.- ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పోటీపడాలి.-కోదండ రెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్.






హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 7 (తెలంగాణ పత్రిక) రాష్ట్రంలో రైతే పెద్ద శాస్త్రవేత్త అని రైతులేని రాజ్యం లేదని రైతు స్వతహాగా విత్తనాలను తయారు చేసుకునే స్థాయికి ఎదగాలని రాష్ట్రరైతు సంఘం చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న కిసాన్ మేళా కార్యక్రమాన్ని రెండవ రోజు కోదండ రెడ్డి సందర్శించి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడేలా ఇక్కడ రైతు మహోత్సవం జరుగుతోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు యంత్రపరికరాలపై అవగాహన కల్పించుకోవాలని,రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోతున్నారని, రైతులు మళ్లీ స్వతహాగా విత్తనం తయారు చేసుకోవాలని, అధిక దిగుబడులకోసం చేస్తున్న ప్రయోగాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రసాయనాలు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి పెట్టాలని అన్నారు. పెస్టిసైడ్ వాడకుండా కూడా చాలామంది రైతులు అధిక దిగుబడి తెస్తున్నారని మంచి విత్తనాలు రైతులకు అందించాలని సీడ్ కార్పొరేషన్ ద్వారా రైతులకు మేలైన విత్తనాలు అందిస్తున్నామని తెలిపారు సీడ్ కార్పొరేషన్ ఇచ్చే విత్తనాలను నమ్ముకోవాలని ప్రైవేట్ కంపెనీల ప్రచారాలకు మోసపోవద్దని రైతులకు సలహా ఇచ్చారు. సీడ్ కార్పొరేషన్, యూనివర్సిటీ ద్వారా వచ్చే విత్తనాలు ఈ స్టాల్స్ లో ఉంచామని, దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణాలో రుణమాఫీ చేశామని కోదండ రెడ్డి గుర్తు చేశారు ధాన్యం కొనుగోలు కూడా రికార్డు స్థాయిలో చేశామని రాష్ట్రంలో వరిసాగు పెరిగింది, ఐనా ప్రతిగింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆయన మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కష్టాన్ని నమ్ముకుంటే దేనినైనా సాధించ వచ్చు తల్లి తండ్రులను విస్మరిస్తే జీవితం వృధా

### - నీతి, నిజాయితీకి మారు పేరు ఫారూఖ్ హుస్సేన్- నేటి యువత ఫారూఖ్ హుస్సేన్ ను స్ఫూర్తి గా తీసుకోవాలి



నంగునూరు, జూన్ 7 (తెలంగాణ పత్రిక): కష్టాన్ని నమ్ముకున్న వారు ఏదైనా సాధిస్తారని, ఇందుకు మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ నిలువెత్తు నిదర్శనమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జేపీ తండా పిట్టల గుడిసెల ప్రజలకు మాజీ ఎమ్మెల్సీ షారుఖ్ హుస్సేన్ తన తల్లిదండ్రులు మహెముదా బాను, మొహమ్మద్ హుస్సేన్ ల జ్ఞాపకార్థం వంట పాత్రలు, కుర్చీలు, టేబుళ్ళను శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ఎంత ఎదిగినా సద్ది తిన్న రేవు తలిస్తే బర్కతి ఉంటుందని చెప్పారు. ఎవరైనా మంచి పని చేస్తే గుర్తుంచుకోవాలని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ షారుఖ్ హుస్సేన్ ది నిస్వార్థమైన నిజాయితీ గల సేవ అని ప్రశంసించారు. కష్టపడి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత మద్యానికి, ఆన్ లైన్ బెట్టింగ్ లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎంత ఎదిగితే అంత ఒదిగి నప్పుడే మంచి జీవితాన్ని పొందవచ్చునన్నారు. మాజీ ఎమ్మెల్సీ షారుఖ్ హుస్సేన్ జేపీ తండా పిట్టల గుడిసెల వాసులను గుర్తుపెట్టుకుని తనకు తోచిన సాయం చేయడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ఫారూఖ్ హుస్సేన్ కోటీశ్వరుడు కాదని, ఒక సాధారణ కుటుంబంలో పుట్టి కష్టపడి ఎదిగాడని గుర్తు చేశారు. షారుఖ్ హుస్సేన్ కుల మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని అన్నారు. కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ కొన్ని పార్టీలు రాజకీయంగా లబ్ధి పొందుతున్నాయని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ షారుఖ్ హుస్సేన్ మాట్లాడుతూ పిట్టల గుడిసెల ప్రజలకు తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘ అధ్యక్షులు కార్యవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక



రాయికోడ్ తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు జూన్ 07 జిల్లా అధ్యక్షులు. పృధ్వి రాజ్. మల్లికార్జున్.ప్రధాన కార్యదర్శి. రాజు. కోశాధికారి. శివ కుమార్. ఉప కోశాధికారి. రాజేశ్వర్ స్వామి. ఉపాధ్యక్షులు. సంగు శెట్టి ఉపాధ్యక్షులు. శివ కుమార్. సెక్రటరీ. చంద్రశేఖర్ సెక్రటరీ. మల్లికార్జున్ శెట్టి. నూతన మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం. గౌరవ అధ్యక్షులు. సింగితం శంకరయ్య స్వామి. అధ్యక్షులు. దాదువై పవన్ కుమార్. ఉపాధ్యక్షులు. హస్నాబాద్ జగన్ పాటిల్. కాశి అనిల్ కుమార్ పాటిల్. యువత. దొంతి ఆకాష్. ఉపాధ్యక్షులు. వీరేందర్ పాటిల్. ప్రధాన కార్యదర్శి. యెంటూరి వీరన్న. ప్రధాన కార్యదర్శి. ధర్మాపూర్ శివ శంకర్. ధర్మప్రచార అధ్యక్షులు. కాశి విట్టల్ పాటిల్. కార్యదర్శి. పీపాడ్ పల్లి అనిల్ కుమార్. కోశాధికారి. యేనికేపల్లి. వీరేందర్ పాటిల్. సోషల్ మీడియా కన్వినర్. యేనికేపల్లి. నర్సిములు పాటిల్.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఇంటర్ డిస్టిక్ క్రికెట్ టోర్నమెంట్

వనపర్తి జిల్లా జూన్ 07 తెలంగాణ పత్రిక: పెబ్బేరు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ క్రీడ మైదానంలో అండర్ -19 ప్లేయర్స్ వనపర్తి జిల్లా వర్సెస్ నాగర్ కర్నూల్ జిల్లా మ్యాచ్ కు చీఫ్ గెస్ట్ గా ఇంటర్నేషనల్ కామెంట్రీ షోయబ్ విచ్చేశారు. ఈ సందర్భంగా శంకర్ క్రికెట్ అకాడమీ కోచ్ జంపల్లి శంకర్ మాట్లాడుతూ నేను కోచింగ్ మొదలుపెట్టినప్పటి క్రికెట్ ఆడేటప్పటి నుండి స్టిల్ ఇప్పటిదాకా ప్రతి విషయంలో కూడా శంకర్ క్రికెట్ అకాడమీకి స్పాన్సర్ చేస్తానే ఉన్నాడు బాల్స్ క్రికెట్ కిట్టు నెక్ట్స్ మంత్ లో స్పాన్సర్ చేస్తానని చెప్పడం జరిగింది. మీరు ఎల్లప్పుడూ ఇలానే అకాడమీకి అన్ని సందర్భంలో ఉండాలని ఆశిస్తున్నాను అకాడమీ తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు అన్నారు.







# షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, జూన్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ని కలిసి జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, జిల్లా కార్యదర్శి భూమా గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రాగౌడ్, తిరుపతి రెడ్డి కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు తనను కలిసిన కాంగ్రెస్ నాయకులనుద్దేశించి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ దాన ధర్మాలకు ప్రతీక బక్రీద్ అని అన్ని గుణాల్లోని దానగుణమే ఉత్తమమైనదని అన్నారు సకల మత విశ్వాసాలను, సంప్రదాయాలని గౌరవిస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాలన కొనసాగుతున్నదని పేర్కొన్నారు అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాని ప్రార్టించానని నియోకజవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం

## - మౌలిక వసతులు, ప్రజాసంక్షేమానికి పెద్దపీట.-విద్యా, వైద్య రంగానికి రూ223.42 కోట్ల నిధులు వెచ్చించాం, 47.87 కోట్ల ప్ర తిపాదనలు పంపాము.- ఏడాదిన్నర పాలనాభివృద్ధి అంశాలను ప్రజాలముందుంచిన ఎమ్మెల్యే -కొత్తగూడెం శాసనసభసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రెస్ మీట్.





కొత్తగూడెం ఆర్ సి జూన్ 7 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె, సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, మనేం వెంకన్న, చెరుకూరి శేఖర్, బీవీ సత్యనారాయణ, ఆవుల సతీష్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులు బట్టి, పొంగిలేటి, తుమ్మల కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ గిరజన చట్టాలకు ఎటువంటి ముప్పు ఉండబోదని పాల్వంచ ఐడెంటిటీ కాపాడే బాధ్యత తనదని తెలిపారు. విద్యారంగం: 223.42 కోట్ల నిధులు మంజూరైనవి, 47.87 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు చేశాం. ఆర్ అండ్ బి: 652 కోట్ల నిధులు మంజూరైనవి. మున్సిపాలిటీ: 12ం 10 కోట్లు పాల్వంచ మున్సిపాలిటీ, 18 కోట్లు కొత్తగూడెం మున్సిపాలిటీ కి నిధులు మంజూరైనవి పనులు కొనసాగుతునవి. పంచాయతీరాజ్: 65 కోట్ల నిధులు మంజూరైనవి, 25.5 కోట్ల నిధుల కోసం అనుమతులు వచ్చి ఉన్నాయి. ఇరిగేషన్: 59.5 కోట్ల నిధులు మంజూరైనవి, నియోజవర్గంలో ఇప్పటివరకు మొత్తం 24 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుంది, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 15 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందే విధంగా నిర్మాణం జరుగుతుంది కానీ నా ప్రతిపాదనలతో అదనంగా మరో 25 వేల 409 ఎకరాలకు సాగునీరు అందేం ఉన్నది. మిషన్ భగీరథ: 11.8 కోట్ల నిధులు వెచ్చించాం, మరో ఆరు కోట్ల నిధులు పైప్ లైన్ నిర్మాణానికి అవసరం ఉన్నది ప్రతిపాదనలు పంపించాం. వైద్యరంగం: రాష్ట్రంలోనే అత్యధికంగా దయాలిసిస్ బెడ్లు కలిగిన నియోజకవర్గం ఉన్నది. కొత్తగూడెం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో 15 దయాలిసిస్ యూనిట్లు నడుస్తున్నవి మరొక ఐదింటికి ప్రతిపాదనలు పంపి ఉన్నాము. పాల్వంచ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చటానికి ప్రతిపాదనలు పంపాము. పాల్వంచ ఆస్పత్రిలో వివిధ విభాగాల పరికరాల కొనుగోలుకు 80 లక్షలు వెచ్చించాం. కొత్తగూడెం కేంద్రంగా ఈఎస్ఐ హాస్పటల్ త్వరలోనే ఏర్పాటు చేస్తాం.రెవెన్యూ: అతి త్వరలోనే కొత్తగూడెంలో ఆగిపోయిన 76జీవో అమలుకు, పాల్వంచలోని 444,727,817,999 సర్వే నెంబర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం వస్తుంది. పాల్వంచ కొత్తగూడెంలో రెండు పట్టణాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు పంపి ఉన్నాం. సీఎం రిలీఫ్ ఫండ్: 1300 చెక్కులు 2 కోట్ల 61 లక్షల 23 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రజలకు అందించాం. క్రీడలు: పాల్వంచలో కొత్తగూడెంలో వేరువేరుగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపి ఉన్నాం. ట్రైబల్ వెల్ఫేర్: 9.83 కోట్ల నిధులు మంజూరైనవి, 55.3 కోట్ల నిధుల కు ప్రతిపాదనలు పంపాము. జియో లాజికల్ పార్క్ ఏర్పాటుకు, పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఐటీ హబ్%ం% ఇండస్ట్రియల్ పార్కుల అతి త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం. జర్నలిస్టులకు బిపిఎల్ క్రింద ఇంటి స్థలాలను కేటాయించి తీరుతాం.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు...



ఎల్లారెడ్డి, జూన్7(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలంలో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సదాశివనగర్,పద్మాజీవాడి,ధర్మరావుపేట్,అడ్లూర్ ఎల్లారెడ్డి,కుప్రియల్,ఉత్నూర్,కల్వరాల్ ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేశారు.ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమాజ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పండుగ సందర్భంగా ఈద్గాలో ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి,సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు. మానవత్వాన్ని,సహాయ సహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు.ఖుర్బానీ చేసి మాంసాన్ని బంధుమిత్రులతోపాటు పేదలతో కలిసి పంచుకున్నారు.పండుగకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన వంటకాలు బిర్యానీ,శీర్ ఖుర్మా,మటన్ కబాబ్‌లు ముస్లిం కుటుంబాల్లో ఉత్సాహం నింపాయి.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..!

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 7 (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ప్రతి కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీకి పూర్వ వైభవం వస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు .హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబుతో కలిసి నాయకులు కేంద్ర మంత్రిని కరీంనగర్ లోని తన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బిజెపి నాయకులతో కేంద్ర మంత్రి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపునకు కృషి చేయాలని నాయకులను సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.బండి సంజయ్ కుమార్ ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, శాలువాతో సన్మానించి, మంత్రి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి



వీరాచారి, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి బానోత్ అనిల్ నాయక్, బీజేవైయం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన. టిపిసిసి సభ్యులు, నాగా సీతారాములు.



కొత్తగూడెం ఆర్ సి జూన్ 7 (తెలంగాణ పత్రిక ) ఉమ్మడి ఖమ్మం జిల్లా,వైరా నియోజక వర్గం,కారేపల్లిలోని వైస్సార్ గార్డెన్స్ నందు కొత్తగూడెం పట్టణ ఓ.బీసి, అధ్యక్షులు,అమదగాని.జయప్రకాష్, మేనకోడలు జాహ్నవి వెడ్స్ శరత్ యాదవ్ వివాహ విందు వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, వీరితో పాటుగా సిటీయు నాయకులు బలయ్య ,టీబీసి నాయకులు బొబ్బల.వెంకట్ యాదవ్ , బండెల.శ్రీనివాసరావు ,శశి , జంగా.శ్యామ్, సర్వేశ్ రావు , భరత్ అగర్వాల్, మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి.



హుజురాబాద్ జూన్ 07 (తెలంగాణ పత్రిక)ఈ నెల 14-06-2025 నాడు హుజురాబాద్ లోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో మీ ఇష్టం పూర్వకంగా రాజీపడే కేసులలో రాజీపడేటట్లు సద్వినియోగం చేసుకోండి.ఈ నెల 14-06-2025 జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇరువర్గాల మధ్య చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ్డ దగిన కేసుల్లో ఇరువర్గాల ఆలోచించుకొని వారి ఇష్టపూర్వకంగా చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే కుటుంబ కి చెందిన వారు ఒకే గ్రామంలో,పట్టణంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని సూచించారు.

# ఘనంగా బోనాల పండగ గంగమ్మ జాతర

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 7:యద్గార్పూర్ గ్రామంలో గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి కుటుంబం నుండి ఒకరు గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. ఐదేవల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామదేవత ఆలయాల ప్రతిష్ఠాపన అనంతరం నేడు మొదటిసారి బ్రహ్మదేవులకు బోనం సమర్పించి శాంతింపజేశామని గ్రామదేవతలను కొలిచినప్పుడే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని పంటలు సమృద్ధిగా పండుతాయని పూజారి శివశాస్త్రి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం యాద్గార్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామదేవతల ఆలయాల ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం నేడు గ్రామ దేవతలమెంటుకి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు ప్రతి కుటుంబం నుండి ఒకరు బోనమెత్తి భాజా భజంత్రీలతో, మంగళ హారతులతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులందరూ చెరువు కట్ట వద్ద గంగమ్మ ఆలయానికి అభిషేకము, హారతి తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూజారి శివ శాస్త్రి మాట్లాడుతూ... గ్రామ చావిడి వద్దనుండి మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున ప్రతి ఆలయానికి వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యం సమర్పించి బోనాలు సమర్పించినట్లు చెప్పారు. అనంతరం గంగమ్మ గుడి వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. డీజే పాటలకు ఆడపడుచులందరూ చేసిన నృత్యాలు ఆకట్టుకున్న ఆయన చెప్పారు. గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల పండగ సందర్భంగా నేడు గంగమ్మ జాతర,



గ్రామ దేవతలకు బోనాలు సమర్పించినట్లు చెప్పారు. గ్రామదేవతలను కొలిచినప్పుడే గ్రామం సుభిక్షంగా ఉంటుందని, పంటలు సంవృద్ధిగా పండుతాయని చెప్పారు. గ్రామస్తులంతా కలిసి ఇలాగే వీలైనప్పుడల్లా గ్రామదేవతల పండగ చేయాలని సూచించారు. రామదేవతలు గ్రామస్తులను చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్కంటి కిష్టయ్య, గడ్డం కృష్ణకుమార్, మేత్రి సాయిలు, సంగెం లక్ష్మణ్, టాక్లి లాలయ్య, గడ్డం లాలు, ముత్తయ్య, మహేష్ గౌడ్, దొడ్డ కిష్టయ్య, శ్రీధర్, కాశీరామ్, ప్రశాంత్,బరిశెట్టి ఆంజనేయులు, బోధన్ సాయిలు,బోధన్ హన్మంత, పుల్కంటి వీరేందర్,భూమేష్, సాయిబాబు, బోధన్ ఆనంద్,బోధన్ శ్యామ్, బరిశెట్టి సాయిలు,బరిశెట్టి శ్రీనివాస్, బోధన్ లక్ష్మణ్, సంగెం శ్రీకాంత్, గడ్డం శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# గుంటి పిచ్చయ్య కు గిన్నిస్ రికార్డ్ అవార్డు



మఠంపల్లి, జూన్ 07(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లికి చెందిన ప్రముఖ కళాకారుడు గుంటి. పిచ్చయ్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించారు.మహారాష్ట్ర సాంగ్లీ జిల్లా లో నిర్వహించిన కళా ప్రదర్శన లలో పిచ్చయ్య ప్రదర్శించిన అద్భుత ప్రదర్శన కు ఈ ఘనమైన ఖ్యాతి లభించింది.గ్రామ స్థాయి నుండి అంచలంచలుగా ఎదిగి ఈ స్థాయి కి చేరడం ఎంతో సంతోషం అని యస్. ఐ, పి బాబు అభినందించారు.అప్పె మేమేలో, శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో దివ్యాంగుల హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు జొనేఫ్,దేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పి. శ్రీనివాస్, నందిపాటి మట్టయ్య తో పాటు పాల్గొన్నారు.

# 50 సంవత్సరాల మోరిని కబ్జా చేసిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు

## - మురికి నీరు బయటకు వెళ్లకపోవడంతో వృద్ధి చెందుతున్న దోమలు



కామారెడ్డి , జూన్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామలో 50 సంవత్సరాలుగా ఉన్న మోరి స్థలాన్ని బిజెపి, కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసినట్లు బాధితుడు జనగామ గ్రామానికి చెందిన దాకూరి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇంటి నెంబర్ 4 – 73 గల ఇంటి నుండి వృథా నీరు వర్షపు నీరు వెళ్లడానికి మోరీ కోసం గజం వెడల్పు, 65 గజాల పొడవుతో కొనుగోలు చేసిన స్థలాన్ని బిజెపి గ్రామ దాకూరి అమ్రేష్ తో పాటు కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజులు కబ్జా చేసి, ఇట్టి స్థలం కి ఇంక్వైరీ కి వచ్చిన ప్రభుత్వ అధికారుల ముందు ఇతరులు మాట్లాడకుండా అన్ని తానే అంటూ పాత రాజు మాట్లాడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ బిజెపి గ్రామ అధ్యక్షుడైన దాకూరి అమ్రేష్ కుటుంబ సభ్యులతో మోహన్ కుటుంబ సభ్యులను పై దాడి చేసినట్లు బాధితుడు మోహన్ పేర్కొంటున్నారు. ఈ స్థలాన్ని అమ్మినట్లుగా స్థల యజమాని కుమారుడైన మద్దూరి కిష్టారెడ్డి చెబుతున్నప్పటికీ అతని పేరు మీద లేని స్థలాన్ని అతను ఎలా అమ్ముతాడని తిరకాసు పెడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు. 35 సంవత్సరాల క్రితం ఏ గ్రామంలోనైనా కొద్ది స్థలాన్ని కొంటె సాదా బైనామాల ద్వారానే కొనుగోలు అమ్మకాలు జరిగేవని, నేటికీ గ్రామాలలో పురాతన ఇండ్లు గ్రామపంచాయతీ ఆన్లైన్ రికార్డుల్లో లేవు, సాధారణ నామాలపై కొనుగోలు చేసిన చాలా ఓపెన్ స్థలాలు ఇండ్లు ఉ న్నాయని, వాటిని ఎవరు ఆక్రమించాలని అని బాధితుడు పేర్కొంటున్నాడు. నేను నా మోర్ గురించి ఫిర్యాదు చేస్తే ఊరు మొత్తంలో మోరీలు ఉ న్నాయని ఈ మోరి కిలోమీటర్ వరకు ఉందని జనగామ గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు చెబుతూ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కబ్జా చేసిన వారిని పక్కన ఉంచుకొని విచారణ చేస్తే అతని ముందు గ్రామస్తులు నిజాన్ని చెప్పకపోవడంతో అదే నిజమని బిబిపేట ఎంపీ ఓ నమ్మి తన ఇంటిలో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్న అధికారులు పట్టించుకోక తనకు తన కుటుంబ సభ్యులకు ఎక్కడ డెంగ్యూ, మలేరియా తొందొనని భయాందోళనలకు గురి అవుతున్నానని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు అన్నారు.

# తల్లాడలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు..

తెలంగాణ పత్రిక ( తల్లాడ జూన్ 7)బక్రీద్ పర్వదినాన్ని ముస్లిమ్ సోదరులు శనివారం తల్లాడలో ఘనంగా జరుపుకున్నారు. తల్లాడతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ పండుగను ముస్లిములు వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలలోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు తమ పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ ను బోధించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ముస్లిం మత పెద్దలుషేక్ ఈసూబ్, షేక్ మస్తాన్, షేక్ పాషా, షేక్ నిజాం, షేక్ మౌలిసా, షేక్ బాబా, షేక్ డాక్టర్ సైదా, షేక్ జానీ, షేక్ అక్బర్, షేక్ సలీం, షేక్ నాగుల్, షేక్ మెహరాజ్, షేక్ లాల్ మియా, షేక్ మజార్, షేక్ బడే మియా, షేక్ జాన్ పాషా, షేక్ సలీం, షేక్ మజార్, షేక్ మున్నా, షేక్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

## -పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట జూన్ 07 (తెలంగాణ పత్రిక) ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు..నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 21వ వార్డులో నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేటలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు, గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ దాదాపు అమలు చేస్తుందని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ వేముల సాంబయ్య గౌడ్, 21వ వార్డు వార్డు ఇంచార్జ్ కొంకిస అరుణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, కొంకిస కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..



# లక్షెట్టిపేట లో ఘనంగా బక్రీద్ వేడుకలు..



,లక్షెట్టిపేట తెలంగాణ పత్రిక జూన్ 07 లక్షెట్టిపేట పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.. శనివారం రోజు పట్టణంలోని క్లబ్ రోడ్ లో ఉన్న ఈద్గా వద్ద బక్రీద్ పండుగ ప్రార్ధనలు నిర్వహించారు.. ప్రార్ధనల అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ... బక్రీద్ పండుగ వేడుకలు త్యాగానికి గుర్తుగా, సహనాన్ని చాటి చెప్పే పండగ బక్రీద్ అని కొనియాడారు.. ఈ సందర్భంగా అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో టెంట్లు, తాగునీరు ఏర్పాటు చేశారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై గోపతి సురేష్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు...

# మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ వేడుకలు



రాయికోడ్ జూన్ 07 తెలంగాణ పత్రిక :రాయికోడ్ మండలంలో అన్ని గ్రామాలలో త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పర్వదినాన్ని శనివారం రోజున ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు.ఈద్గాల వద్ద ముస్లింలు సామూహిక ప్రార్ధనలు చేశారు.ముస్లిం మత పెద్దలు,ప్రజాప్రతినిధులు, సోదరులకు పర్వదిన దిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ వారు మాట్లాడుతూ ఈద్ నమాజ్ కొరకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు.బక్రీద్ పండుగ త్యాగం,సహనం,ఐకమత్యానికి ప్రతీక అని,దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా జరుపుకునేదే బక్రీద్ పండుగ అని అన్నారు.ప్రజలందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని వారు ఆకాంక్షించారు.

# రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్.



సంగారెడ్డి జూన్ 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....కొండాపూర్ మండలంలోని రేషన్ దుకాణాన్ని తహసిల్దార్ అశోక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం స్టాక్ రిజిస్టర్, మరియు బియ్యం నిల్వలను పరిశీలించారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఈనెల 30వ తేదీ వరకు నెలకు సంబంధించిన బియ్యాన్ని పంపిణీ చేస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ క్రమంలో బియ్యం ఇవ్వడం పంపిణీ ఆలస్యం అవుతుందని అలాగే ఐదు సార్లు ఆరుసార్లు తంబు పెట్టవలసి వస్తుందని కార్డు హోల్డర్స్ ఎమ్మార్వో తెలపడం జరిగినది. మూడు నెలల పంపిణీ కాబట్టి తప్పకుండా ఆలస్యమైతుంది కాబట్టి ఓపికతోటి నెల అయిపోయే వరకు తీసుకోవాలని ఎమ్మార్వో చెప్పడం జరిగినది. కావున కార్డు ఓనర్స్ అందరూ ఈ యొక్క మూడు నెలల బియ్యం ఇస్తున్నాం కాబట్టి ఈ పంపిణీ ఈ నెలపాటు జరుగుతుంది కాబట్టి తొందరపడకుండా ఉచితంగా తీసుకోవాలని తెలపడం జరిగిందని తెలియజేశారు.

# పిల్లల భవిష్యత్తుకై ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి.!

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 7 (తెలంగాణ పత్రిక)పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, పిడిశెట్టి రాజు అన్నారు శనివారం కోహెడ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం సందర్భంగా ప్రజలను, విద్యార్థుల తల్లి దండ్రులను ప్రభుత్వ బడులపట్ల సామాజిక చైతన్యం కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం పట్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ బడుల్లో పిల్లల నమోదు పెంపుదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పిల్లల తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించి పిల్లలను ప్రయివేట్ స్కూళ్లకు పంపి నష్టపోవద్దన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మెరుగయ్యాయని,నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ వారి పిల్లలను సర్కారు బడులకే పంపించాలని సూచించారు.ఈకార్యక్రమంలో కోహెడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమండ్ల రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం,అంగన్వాడీ ఆయా స్వరూప,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం జూన్ 07 (తెలంగాణపత్రిక) గీసుగొండ మండల కేంద్రంలోని నంద నాయక్ తండ,సింగ్యా తండ,దూద్యతండా,ఎలుకుర్తి హవేలీ,ఊకల్ హవేలీ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు.పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది,గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. ఇందిరమ్మల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా లోన్ సదుపాయం కల్పించామని, ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఇందిరమ్మల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా లోన్ సదుపాయం కల్పించామని,అలాగే ఉచిత ఇసుకను పంపిణీ చేస్తున్నామని,ఉద్యమ, తెలంగాణ



సెంటిమెంట్ తో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తామని చెప్పి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారన్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు

# ఎర్రజెండా ద్వారానే అసమానతలు లేని సమాజం వ్యవస్థ సాధ్యం

### పల్ల.వెంక రెడ్డి సిపిఐ జాతీయ సమితి సభ్యులు




తెలంగాణ పత్రిక, వేములపల్లి జూన్ 7:వేములపల్లి మండల ఏడవ మహాసభ జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగినది మహాసభ కు సిపిఐ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్ల.వెంక రెడ్డి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆర్థిక సమనత్వం కోసం ఒక మనిషిని ఒక మనిషి దోపిడీ చేయని సమ సమాజ పరిణామ స్థాపన కోసం సిపిఐ పార్టీ పోరాటాలకు సిద్ధం కావాలని వారన్నారు.వేములపల్లి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఏడవ మండల మహాసభ జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘమైనటువంటి చరిత్ర కలిగినటువంటి పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ పెట్టుబడి దారుల దోపిడీదారుల సమాజంలో అసమానతలు విపరీతంగా పెరిగి ధనికులు మరింత ధనికులుగా పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయ తాండవం చేస్తుందని వారన్నారు పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క లక్షణాలు అసమానతలు పెంచుకొను పోషిస్తుందని ఈ విధానాలు ప్రత్యామ్నాయంగా ఈ సమాజంలో అసమానతలు పోవాలంటే దోపిడి పోవాలంటే అసమానతలు లేని దోపిడీ లేని వ్యవస్థ రావాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని వారన్నారు అసమానతలు లేని సమాజం సోషలిస్ట్ వ్యవస్థ నిర్మాణం కోసం పోరాటం తప్పదని సోషలిజం సమ సమాజం కోసం అవిశ్రాంతి పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిర్వహిస్తుందని పేదల తరపున కష్టజీవుల తరుపున నిరంతరం ఉద్యమాలు నిర్వహించి అసమానతలు లేని సమాజం కోసం పేదల పక్షాన నిలబడి ప్రజా పోరాటాలు చేస్తామని వారన్నారు చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు ఉద్యమాలలో ప్రజలు అధిక సంఖ్యలో మరింత చైతన్యవంతంగా పాల్గొనా లని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తెప్పి కొట్టాలని వారు కోరినారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేసినారు రాబోయే స్థానిక సమస్త ఎన్నికలలో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కృషి చేయాలని కోరినారు. ఈ మహాసభలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజన్న పెల్లి రామలింగం దామర్చర్ల మండల సహాయ కార్యదర్శి శాంతమ్మ ఉదయ్ జిల్లాల శ్రీనివాస్ రెడ్డి మద్దిరాల వెంకటరెడ్డి పుట్టల నాగయ్య పుట్టల కృష్ణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రనాయకులు వల్లంపట్ల ఎంకన్న చాయ్ మున్నయ్య ప్రజానాట్యమండలి నియోజకవర్గ నాయకులు వెన్నెల వెంకన ఒలంపట్ల సుధాకర్ పాల్వాయి సుధాకర్ పుట్టల జయ మాతంగి సత్యం బసక పరమేశు దాసరి లింగయ్య పెదపంగా ఆనందం జిల్లా ఆనందం జిల్లా ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.పి.ఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీలను పూర్తి చెయ్యండి

### -కందుకూరి సోమన్న మాదిగ హనుమకొండ జిల్లాఇన్చార్జి

ధర్మసాగర్ జూన్ 7 (తెలంగాణ పత్రిక): ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ మండల ముఖ్య నాయకుల సమావేశం ధర్మసాగర్ మండల ఇంచార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన శనివారం మీ జరిగింది.ఈ కారక్రమానికి ముఖ్య అతిథిలుగా హన్మకొండ జిల్లా ఇంచార్జీ ఎంఎస్పి సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న మాదిగ కో ఇంచార్జీ ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగలు విచ్చేసి మాట్లాడుతూ జులై 7న ఎం ఆర్ పి ఎస్ 31వ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని పిలుపునిస్తూ ఈ నెల రోజుల పాటు ఎం ఆర్ పి ఎస్ సంస్థాగత నిర్మాణం పూర్తి చేయాలని హనుమకొండ జిల్లాలోని అన్ని మండలలాలు ప్రతి గ్రామంలో నూతన ఎం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటు జరగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని ఎం ఆర్ పి ఎస్ ముఖ్య నాయకులను 14 మండలాలకు ఇంచార్జీ కో ఇన్చార్జీలుగా నియమించారు. వీరి నేతృత్వంలో గ్రామాలలో మాదిగల సమావేశాలను నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రతి గ్రామ గ్రామానికి మేము



వస్తామని అన్నారు. నూతన కమిటీల ఏర్పాటుతో ఒక సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ మాదిగఎం ఎస్ ఎఫ్ నాయకులు పుట్ట సిద్ధార్థ కొట్టె సంజీవ్ ద్రావిడ్కొట్టె అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టో హామీలను అమలు చేయాలి

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి

చర్ల, జూన్ 07 (తెలంగాణ పత్రిక) చర్ల మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి పాల్గొని మాట్లాడారు.5 వాయిదాలకు గాను ఒక్క డీఏ ప్రకటించి 2 వాయిదాలు విడుదల చేసినట్లు ప్రకటించటం ఉద్యోగులను మభ్యపెట్టడమేనని, ఆరు నెలల తర్వాత ఇస్తామని ఇప్పుడే వెల్లడించటం విడ్డూరంగా ఉందని, 6 నెలలు గడిచేటప్పటికి మరో 2 వాయిదాలు బకాయి పడుతుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి బకాయి పడిన 3 వాయిదాల డీఏ ను 15 రోజుల్లో విడుదల చేస్తామని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినప్పటికీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా హామీని నిలుపుకోలేక పోయిందని విమర్శించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అన్ని యాజమాన్యాల ఉద్యోగులకు వర్తింపజేయాలని, పీఆర్సీ ఇప్పటికే 23 నెలలు ఆలస్యమైనందున వెంటనే నివేదిక తెప్పించుకుని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖలో పర్యవేక్షణ అధికారులు డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవో పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరారు. వేసవి సెలవులు ముగిసేలోగా ఖాళీగా ఉన్న 700 హైస్కూలు ప్రధానోపాధ్యాయుల పోస్టులకు, ఇంకా స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు



పదోన్నతులు ఇవ్వాలని రవి డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి బి రాజు మాట్లాడుతూ బడిబాట ముగిసేవరకు ఉపాధ్యాయుల సర్దుబాటును వాయిదా వేయాలని, మెమో 1267 ను సవరించాలని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి మురళీ మోహన్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు నంది కృష్ణ, జిల్లా కార్యదర్శి సోడె విజయ్ కుమార్,గిరిజన సంక్షేమ విభాగం కన్వీనర్ తేజావత్ బాలు, మండల ప్రధాన కార్యదర్శి ఉయిక బాలకృష్ణ, శ్యామల సావిత్రి, యం యాదమరాజు, హిమగిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం



యాచారం జూన్ 07 (తెలంగాణ పత్రిక):-నిరుపేద సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతూ పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ముందడుగు వేసి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం లక్ష్యంగా మాల్ గ్రామానికి చెందిన యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ముందుకు వెళ్తున్నారు.శనివారం మాల్ గ్రామానికి చెందిన గుదుగుంట్ల సునీత రమేష్ కుమార్తె పూజ,గుదుగుంట్ల నిర్మల కుమార్ కుమార్తె కవిత,గుదుగుంట్ల పద్మ రాములు కుమార్తె అశ్విని,వస్కుల అండాలు రాములు కుమార్తె శివలీల,ముదిగొండ మంజుల రామచంద్రి కుమార్తె అనూష వివాహాలకు పెళ్ళికానుకగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఒక్కొక్కరికి రూ 10,000 చొప్పున మొత్తం కలిపి రూ 50,000/- ల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా నిరుపేద కుటుంబాల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు.అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బట్టు శ్రీనివాస్ లాంటి వాళ్ల ప్రతి గ్రామంలో ఉండాలన్నారు.వారు గ్రామంలోని పేదలందరికీ అండగా నిలుస్తున్నారని గుర్తుచేశారు.ఈ యొక్క కార్యక్రమంలో విహెచ్ పీఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్,మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్,మాజీ వార్డు సభ్యులు గొల్లపల్లి వెంకటేష్,చిన్నోళ్ల వెంకటయ్య,నాయకులు కప్పాటి యాదయ్య,గుదుగుంట్ల రాములు,గుదుగుంట్ల కృష్ణ,గుదుగుంట్ల కుమార్,చిన్నోళ్ల బుచ్చయ్య,కలకొండ పర్వతాలు,కంబాలపల్లి సాయిలు,జాపాల రాములు,ఎర్రం సోమయ్య,జాపాల కృష్ణయ్య,కొప్పుల వెంకటేష్,మిద్దె పెద్ద జంగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లీడి- కొండ్రు కుటుంబాల వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 7)ఖమ్మం: ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల కుమారుడు సాయి రాహుల్ వివాహం, నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన కొండ్రు కోమలి కుమార్తె సాయి నవ్యశ్రీతో శుక్రవారం రాత్రి ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. వధూవరుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించిన నామ వారి సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య , సోదరి తులసమ్మ, అడ్వకేట్ పోట్ల మాధవరావు ల తో కలసి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, కోలేటి నవీన్, మాలంపాటి మధు, నామ సాయిరాం, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, జీఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

మంచాల జూన్ 07 (తెలంగాణ పత్రిక):-మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఈద్గా వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం,భక్తి విశ్వాసానికి ప్రతీక అయిన ఈ పండుగను అందరు సోదరభావంతో జరుపుకోవాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాంఎండి యూసఫ్ అలీ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రావుల భాషయ్య,గుడ్డిమల్ల చంద్రయ్య,మారగోని మాసయ్య గౌడ్,మార సురేష్,అంతటి రాజు గౌడ్,పొలామోని అనిల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాషా,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండి బురాన్,ఎండి షాకేర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘన్ముక్ల లో ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం..

వీణవంక ప్రతినిధి,జూన్ 7( తెలంగాణ పత్రిక).వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామంలో భవాని శంకర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివుడు పార్వతి దేవి మధ్య అధికారిక లేదా ఆచార వివాహం అనే భావన హిందూ పురాణాలలో ఒక ప్రముఖ ఇతివృత్తం. శివ పార్వతి కళ్యాణం అని తరచుగా పిలువబడే శివ పార్వతిల దివ్య వివాహం, దైవిక పురుష , స్త్రీ శక్తుల కలయికను సూచిస్తుంది.హిందూ సంస్కృతిలో వివిధ ప్రాంతాలు దేవాలయాలలో వారి వివాహం వివిధ రూపాల్లో జరుపుకుంటారు. వివాహ వేడుక శివ పార్వతి మధ్య విడదీయరాని బంధాన్ని సూచిస్తుంది అన్నారు .



### మహిళ యస్ఐతో దురుసుగా ప్రవర్తించిన

# ఏడుగురుపై కేసు నమోదు

## అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసు సిబ్బంది



కల్లూరు జూన్ 7(తెలంగాణ పత్రిక): విధి నిరవహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ యస్ ఐ హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులోకల్లూరు పట్టణం యన్‌యస్ పిక్రాస్ రోడ్డులోని చౌదరి హొటల్ వద్దకువచ్చి గొడవ చేస్తున్నారని హొటల్ యజమాని మాగంటి బోసు బాబు కల్లూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబరు 102/2025 U/s 329(4), 296 (ఎ),79,189 (2) r/w 190 బిఎన్ఎస్ కేసు నమోదు చేసి,కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికివెళ్తున్న





విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు తనఅనుచరులతో మరల హొటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హొ టల్ సిబ్బందిని,యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురిచేస్తానని హొటల్ నడవనివ్వనని హొటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడనే సమాచారంతో పోలీస్ సిబ్బందితో హొటల్ వద్దకు వెళ్ళిగాఎస్సై ఎదురుగానేరాయల రామారావుతోపాటు అతనిఅనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని,వారిని అక్కడి నుండిపంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో యస్ఐవారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామా రావు అతని అనుచరులు డ్యూటీలో ఉన్నమ హిళా అధికారి విధులకు ఆటంక పరుస్తూ దౌర్జన్యంగా దాడిచేసి బెదిరింపులకు దిగా రని తెలిపా రు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు Cr.no-103/2025 U1s 74,189,191 (2),195,132, 351(2) 2/2 190 BNS. See 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం పదిమందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందుతుడు రాయల రామారావుతో పాటు మొత్తం ఏడుగురిని రిమాం డ్‌కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావుపై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు..

### ఆయిల్‌పాం పెంపకం..

# రైతులకు ఆదాయం



జఫర్‌గడ్, : వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్న ప్రధాన ఉద్దేశంతో ఆయిల్‌పాం తోటల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహి స్తోంది. సాగుకు తక్కువ మొత్తంలో ఖర్చు కావడం, ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుండడం, తెగుళ్ల బెడద పెద్దగా లేకపోవడం వంటి కారణాలతో రైతులు ఆయిల్‌పాం సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. పలుచోట్ల రైతులు అంతర పంటలను సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందుతున్నారు. ప్రభుత్వం ఆయిల్‌పాం సాగును ప్రోత్సహిస్తుండడంతో రైతులు సాగుపై ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో మూడేళ్ల కిందట ఆయిల్‌పాం మొక్కల పెంపకాన్ని చేపట్టారు. ఇప్పటి వరకు మొత్తం 5,880 ఎకరాల్లో ఆయిల్‌పాం ను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా రైతులు ఇప్పటికే జిల్లాలో 200 ఎకరాల వరకు సాగుకు శ్రీకారం చుట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది జిల్లాలో 3వేల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు చేసేలా ఉద్యానశాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఆయిల్‌పాం సాగు వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలు, మార్కెటింగ్ సౌకర్యం, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వంటి అంశాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆయిల్‌పాం సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు రైతులకు పలు రాయితీలు ఇస్తున్నాయి. ఒక్కో మొక్క ఖరీదు రూ.193 కాగా, రాయితీ పోను రైతులు రూ.20 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. మొదటి ఏడాది నుంచి నాలుగేళ్ల వరకు ఎకరానికి తోటకు వాడే ఎరువులు, పురుగు మందులు, నిర్వహణ ఖర్చుల కింద ఏటా రూ.2,100లతో పాటు అంతర పంటలు సాగు చేసుకునే వారికి మరో రూ.2,100 చొప్పున చెల్లిస్తారు. అంటే నాలుగేళ్లలో నిర్వహణ, అంతర పంటల కోసం ఎకరానికి రూ.16,800 చెల్లిస్తారు. ఈ పంట సాగుకు బిందు సేద్యం పద్ధతిలో నీరు అందించాల్సి ఉంటుంది. ఈ బిందు సేద్యానికి కూడా రాయితీ కల్పిస్తారు. ఆయిల్‌పాం సాగు చేస్తున్న రైతులకు ఏటా అందించే నిర్వహణ(ప్రోత్సాహక) నిధులు ఎట్టకేలకు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలు రావడం, కోడ్ అమలులో ఉండడం, ప్రభుత్వం మారిపోవడంతో గత ఏడాది నుంచి నిధులు రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

కాగా, రెండో ఏడాది (2022-23) ఆయిల్ పాం సాగు రైతులకు రావాల్సిన నిర్వహణ నిధులు జిల్లాలోని 3,200 ఎకరాలకు గాను ప్రస్తు తం 2,850 ఎకరాలకు, 915 మంది రైతులకు మొత్తం రూ.1.15 కోట్ల నిధులు వారి ఖాతాల్లో జమ అయ్యాయని సంబంధిత శాఖ అధికారు లు తెలిపారు. మిగతా 350 ఎకరాలకు నిధులు వారం, పది రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ అవుతాయని చెబుతున్నారు. జిల్లా కేంద్రంలోని నర్సరీలో ఆయిల్‌పాం మొక్కలు రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. 5వే ల ఎకరాల వరకు సాగు చేసేందుకు సుమారు 3.30 లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఉద్యాన శాఖాధికారి కేఆర్.లత తెలిపారు.

# ప్రశాంత్ వర్మ.. ఏంటా చాలెంజ్..?



ప్రశాంత్ వర్మ 'హనుమాన్' సినిమా ద్వారా పాన్ ఇండియా హిట్ సాధించిన సంగతి తెలిసిందే. ఈసినిమాకు సీక్వెల్ గురించి ప్రకటించిన తర్వాత బాలీవుడ్ లో రణ్వీర్ తో ఓ సినిమా చేయాలని అనుకున్నాడు. కానీ అది మొదట్లోనే క్యాన్సిల్ అయ్యింది. తాజాగా ఆయన మోక్షజ్ఞ నందమూరికి సంబంధించిన ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మోక్షజ్ఞ లాంచింగ్ ఈవెంట్ జరగబోతుందని వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. అఫీషియల్ క్లారిటీ రాకపోయి నప్పటికి ఈ కాంబినేషన్ ఫైనల్ అని ఇండస్ట్రీలో అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో,ప్రశాంత్ వర్మ ఇటీవల తన సోషల్ మీడి యాలో ఒక క్రేజీ పోస్ట్ పెట్టారు, ఇది ప్రేక్షకులలో మరియు సినీ ప్రే మికుల్లో ఆసక్తి కలిగిస్తోంది. ఆయన ఒక ఫోటోను షేర్ చేస్తూ "చాలెంజ్ స్వీకరించబడింది" అని ట్వీట్ చేశారు.

ఇది ఎంతవరకు మోక్షజ్ఞ డెబ్యూ సినిమా సంబంధమా లేదా 'హనుమాన్' సీక్వెల్ గురించి ఉద్దేశించినదా అనే ప్రశ్నలు కలుగుతున్నాయి. ప్రశాంత్‌వర్మ మోక్షజ్ఞ కోసం ఒకొత్త కథను సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఈకథలో బా లకృష్ణ అతిథి పాత్రలో కనిపిస్తారని ముందు నుంచీ ప్రచారం జరుగుతోంది. బాలకృష్ణ ఈ సినిమాలో కృష్ణుడిగా దర్శనమివ్వబోతున్నా రని లేటెస్ట్‌గా వస్తున్న మరొక టాక్. 'హనుమాన్' సిని మాలోఉన్న మైథలాజికల్ టచ్,సూపర్ హీరో అంశాలను, ఈ సిని మాకు కూడా అన్వయించనున్నట్లు సమాచారం.

# అగ్నిప్రమాదానికి గురైన గోడౌన్ సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 7:జగిత్యాల అర్బన్ మండలం థరూర్ గ్రామంలో ప్లాస్టిక్ గోదాం అగ్నిప్రమాదానికి గురికావడంతో విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి అగ్నిప్రమాదంలో నష్టపోయిన గోదాం బాధితులను పరామర్శించారు.

జీవన్ రెడ్డి మాట్లాడుతూ జరిగిన నష్టం చాలా తీవ్రం అయింది.నేను హైదరాబాద్ లో ఉండగానే విషయం తెలిసింది వెంటనే అధికారులతో మాట్లాడాను.. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో తొందరగా స్పందించారు మంటలు అదుపు చేశారు. మంటలు అదుపు కాకపోతే చాలా నష్టం జరుగుతుండే పక్కనే జన నివాసీత ప్రాంతం మరో పక్కన పెట్రోల్ బంక్ ఉన్నాయి.నాలుగు అగ్నిమాపక వాహనాలు సరైన సమయంలో చేరుకోవడంతో మంటలు అదుపులోకి వచ్చాయి అని అన్నారు.అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు ప్రభుత్వం తగు నష్టపరిహారాన్ని అందిస్తుంది అని అన్నారు.

# భాగ్యశ్రీ జోరు మామూలుగా లేదు



నక్కతోక తొక్కి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టినట్టుంది పూణే భామ భాగ్యశ్రీబోర్సే. తెలుగులో ఈ ముద్దుగుమ్మ నటించిన ఒక్క సినిమా కూడా ఇంతవరకూ విడుదల కాలేదు. కానీ అవకాశాలు మాత్రం వరుస పెట్టాయి. దానికి కారణం కేవలం భాగ్యశ్రీ అంద మే. లుక్ పరంగా తెలుగు నేటివిటీకి దగ్గరగా ఉండటం కూడా ఓ కారణం కావొచ్చు. రవితేజ 'మిస్టర్ బచ్చన్'లో భాగ్యశ్రీ కథానా యికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

ఈ సినిమా విడుదల కాకు ండానే మరో మూడు తెలుగు సినిమాలకు సంతకం చేసేసింది ఈ అందా లభామ. అందులో విజయ్ దేవరకొండ కథానాయకు డిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న సినిమా ఒకటి. ఈ సినిమా షూటింగ్‌లో కూడా ఇప్పటికే భాగ్యశ్రీ పాల్గొన్నట్టు తెలు స్తున్నది. ఇక రెండో సినిమా నానిది.

ఆయన హీరోగా సు జిత్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. అందులో కూడా భా గ్యశ్రీ బోర్సేనే కథానాయిక. వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లన ుంది. అలాగే.. 'లక్కీభాస్కర్' తర్వాత దుల్కర్ సల్మాన్ మళ్లీ తెలుగు లోనే ఓ సినిమా చేయనున్నారట.

రవి అనే కొత్త దర్శకుడు తెరకెక్కించనున్న ఈ సినిమాలో కూడా భాగ్యశ్రీబోర్సేనే కథానా యికగా కన్ఫర్మ్ అయ్యిందట.

# ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో



తమిళ చిత్రం 'విరాటు'తో 2014లో సినీ రంగ ప్రవేశం చేసిన ప్రగ్యా జైస్వాల్ తెలుగు లో కూడా అదే టైమ్ లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు లో మొదటి సినిమా మిర్చి లాంటి కుర్రాడు సినిమా నిరాశ పరిచింది. మొదటి సినిమా నిరాశ పరచినా కూడా 'కంచె' సినిమాలో నటించే అవకాశం ప్రగ్యాకు వచ్చింది. క్రిష్ దర్శకత్వంలో కంచె సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్ కి జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించింది. ఆ సినిమాతో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఫేమస్ అయ్యింది. కంచె సినిమా మంచివిజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆసినిమాలో ప్రగ్యా అందానికి, నటనకు మంచి మార్కులు పడ్డాయి. కంచె సినిమా తర్వాత టాలీవుడ్‌లో ప్రగ్యావరుసగా ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ ఆమె ఎత్తు టాలీవుడ్‌లో ఉన్న చాలా మంది యంగ్‌హీరోల కంటే కాస్త ఎక్కువగానే ఉంది. దాంతో ప్రగ్యాతో నటి ంచేందుకు చాలా మంది ఆసక్తి చూపించలేదు. కంచె తర్వాత ఆమె చేసిన సినిమాలు కొన్ని పర్వాలేదు అనిపించుకోగా, ఎక్కువ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. అయినా కూడా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. బాలయ్యకు జోడీగా నటించిన అఖండ సినిమా భారీవిజయాన్ని సొంతం చేసుకుంది. అయినా కూడా ఆశించిన స్థాయిలో ఈమెకు ఆఫర్లు రాలేదు. సినిమాల్లో ఆఫర్లతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈమె అందమైన ఫోటోలనుషేర్ చేస్తూ ఉంటుంది. అన్ని భాషల నెటిజన్స్ ప్రగ్యా జైస్వాల్ యొక్క అందమైన ఫోటోలకు ఫిదా అవుతూ ఉంటారు. నెట్టింట ఆమె షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా మరోసారి ప్రగ్యా జైస్వాల్ అందమైన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈసారిలేత గోధుమ రంగులో ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షోకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయిలో అందంగా ఉన్నా కూడా పాపం ప్రగ్యా జైస్వాల్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఖండ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈ అమ్మడు బాలకృష్ణతో మరోసారి నటిస్తోంది. బాలకృష్ణ, బాబీ కాంబోలో రూపొందుతున్న సినిమాలో ఒక హీరోయిన్ గా ప్రగ్యా కనిపించబోతుందనే వార్తలు చాలా రోజులుగా వస్తున్నాయి. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన రాలేదు. సినిమా టైటిల్ ను ప్రకటించిన సమయంలో ప్రగ్యా పాత్ర గురించి మేకర్స్ ఒక క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. బాలయ్య109వ సినిమాను ఇదే ఏడాదిడిసెంబర్ లో విడుదలచేయాలని భావిస్తున్నారు. బాలయ్య సినిమా వచ్చిన తర్వాత అయినా ప్రగ్యాకు మళ్లీ వరుస ఆఫర్లు వస్తాయేమో చూడాలి.

# యాక్షన్‌తో రఫ్ఫాడిస్తుంది



ఇటీవలే 'అరణ్మనై-2' చిత్రంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అగ్ర కథానాయిక తమన్నా. కథాంశాల ఎంపికలో కొత్తదనానికి పెద్దపీట వేస్తూ కెరీర్‌లో దూసుకుపోతుందీ భామ. తాజా తెలుగు చిత్రం 'ఓదెల-2'లో ఈ అమ్మడు యాక్షన్ విన్యాసాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నది. అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్ నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు.

ఈ సన్నివేశాల కోసం తమన్నా ప్రత్యేక శిక్షణ తీసుకుందని, ఆమెలోని ఇంటెన్స్ యాక్షన్ కోణాన్ని ఆవిష్కరించే చిత్రమవుతుందని దర్శకుడు తెలిపారు. 'ఓదెల' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిస్తున్న ఈ సినిమా యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరి తంగా సాగు తుందని నిర్మాతలు తెలిపారు. హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్ ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాత: డి.మధు, దర్శకత్వం:

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## ఉద్యోగులకు బాసటగా ప్రజా ప్రభుత్వం..!-

# దీర్ఘకాలంగా పెండింగ్ సమస్యలకు మోక్షం

**- రెండు డీఏల చెల్లింపుకు అంగీకారంతో ఊరట- ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటుతో లాభం-త్రిసభ్య కమిటీ దృష్టికి వచ్చిన ఇతర అంశాలను సైతం పరిశీలించాలి-ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి-మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు- కాబినేట్ నిర్ణయాల పట్ల సీఎం, ఇతర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు -మీడియా సమావేశంలో ఉద్యోగుల జేపీసీ చైర్మన్ లచ్చిరెడ్డి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 07:రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు బాసటగా నిలుస్తుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర కాబినేట్ ఉద్యోగుల విషయంలో గురువారం తీసుకున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. రెండు డీఏల చెల్లింపు, ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రతి నెల రూ.700 కోట్ల విడుదల, ఎన్నికల సమయంలో జరిగిన బదిలీ అయిన ఉద్యోగులు సొంత జిల్లాలకు తిరిగి వెళ్లేలా, తదితర అంశాలపై తీసుకున్న నిర్ణయాల పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలను తెలిపారు.నాంపల్లి సీసీఎల్ఏ కార్యాలయం ప్రాంగణంలోని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయం శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. దీంతోనే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో చైర్మన్‌గా నవీన్‌మిట్టల్ సారథ్యంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపడమే కాకుండా వినతులను తీసుకుందన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కాంటిజెంట్ ఉద్యోగులు మరియు పెన్షనర్ల సమస్యలను పరిగణలోకి తీసుకుని ఆమోదించిన తీర్మానాలను మూడు విభాగాలుగా చేసి అత్యవసర, ఆర్థికేతర, ఆర్థిక సమస్యలు అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానంరద్దు చేసి, పాత పెన్షన్ పునరిద్ధంచాలని, పొరుగు సేవల ఉద్యోగుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 317 ద్వారా మరి కొన్ని రకాల బదిలీలకు అవకాశం కల్పించాలని కోరామన్నారు. ఇదే కాకుండా ప్రభుత్వ ఖజానా పై తక్షణ భారం పడని 24 అంశాలను తొలుత పరిష్కరించి, ఆ తర్వాత మిగిలిన 14 పైగా ఆర్థిక భారం పడే అంశాలను దశల వారీగా పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. రూ.10 లక్షల లోపు బిల్లులను ఈ-కుబేర్ ద్వారా క్లియరెన్స్ చేయాలని కోరామన్నారు. దీనికి ప్రభుత్వం ప్రతి నెలలో రూ.700 కోట్లు క్లియర్ చేసేందుకు అంగీకారం తెలిపిందన్నారు. ఇది ప్రతి ఉద్యోగికి ఎంతో లాభమన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించేందుకు అత్యుత్తమ ఆరోగ్య పథకం కోసం ట్రస్ట్‌ను ఏర్పాటు చేయనుందన్నారు. ఈ ట్రస్ట్‌లో ఉన్నతాధికారులు, ఉద్యోగులే సభ్యులుగా ఉండే విధంగా రూపొందించడంతో ఇబ్బందులు తలెత్తవన్నారు. సాధారణ బదిలీలు, మరియు సాధారణ ఎన్నికల సమయంలో బదిలీ అయిన



అధికారులను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని కోరామన్నారు. దీనిపై కూడా కాబినేట్ సానుకూలంగా స్పందించడంతో చాలా మంది ఉద్యోగులకు లాభం జరుగుతుందన్నారు. మరో కొన్ని అంశాలను కూడా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు. వాటిలో ప్రధానంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి, ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) పునరుద్ధరణ చేయాలన్నారు. జీ.ఓ. 317 ప్రకారం, అంతరజిల్లా దంపతుల కేసులను భవిష్యత్తులో ఖాళీల్లో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే సీనియారిటీ ఆధారంగా ఇతర జోన్లు/జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను, వారు ముందుగా పనిచేసిన ప్రాంతాలలోభవిష్యత్‌లో వచ్చే ఖాళీల్లో తిరిగి తీసుకోవాలని కోరారు. మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సైతం రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి క్యాబినేట్ నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేలా చొరవచూపాలని కోరారు. సమావేశంలో జేఏసీ కో- చైర్మన్లు కె. రామకృష్ణ(తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం), ఎస్. రాములు(తెలంగాణ తహసీల్దార్ల సంఘం), కె.హన్మంత్ రావు(తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, దేవేందర్(తెలంగాణ కమర్షియల్ టాక్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్), జి.కృపాకర్ (తెలంగాణ వ్యవసాయ అధికారుల అసోసియేషన్), కె. రాములు(తెలంగాణ అగ్రికల్చర్ డాక్టర్ల అసోసియేషన్), బాణాల రాంరెడ్డి(తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ , డా.జి. నిర్మల(తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్,అశ్వథామారెడ్డి(తెలంగాణ మజ్దూర్ యూనియన్,ఎల్.దర్శన్ గౌడ్(తెలంగాణఉద్యోగుల యూనియన్), డా.కత్తి జనార్ధన్ (తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్), హబీబ్ మస్తాన్(తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం), గరికే ఉపేందర్ రావు(తెలంగాణ అసోసియేషన్), ఎస్.వి. సుబ్బయ్య(తెలంగాణ న్యాయ విభాగ ఉద్యోగుల సంఘం), మహిపాల్ రెడ్డి(సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ఉదరి గోపాల్ ఉద్యోగుల యూనియన్), పీహెచ్. రవి(తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ (డిఆర్) సంఘం), ఎస్. నర్సింలు(రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్,రొక్కం దేవిక(తెలంగాణ వైద్య ఆరోగ్య మహిళా ఉద్యోగుల సంఘం), బి. సుదర్శన్ గౌడ్(తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ అధికారుల సంఘం), ఎం. చంద్ర శేఖర్ గౌడఉపాధ్యాయ సంఘం), కొంగల వెంకట్ ఉపాధ్యాయ సంఘం),కె. సాయిరెడ్డి(తెలంగాణ వైద్య - పబ్లిక్ హెల్త్ ఉద్యోగుల యూనియన్ , పి. లక్ష్మయ్య(తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల , ఎస్. నర్సింలు(రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ , ఆవుల సైదులు(తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఉద్యోగులు, టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ శిరందాసు రాందాస్(ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సంఘం,డా. రామకృష్ణ(తెలంగాణ ఆదర్శ పాఠశాలసంఘం), ఎస్. హరి కిషన్(గిరిజన ఉపాధ్యాయుల సంఘం , కె. సందీప్ కుమార్(తెలంగాణ ఉద్యోగుల సంఘం), మహమ్మద్ మోహినుద్దిన్(మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,ఆర్. కిరణ్ కుమార్(టెక్నికల్ ఎడ్యుకేషన్ ఉద్యోగుల సంక్షేమ సంఘం), శీకాంత్(తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల సంఘం)వామలత(తెలంగాణ భాషసాంస్కృతిక శాఖ ఉద్యోగుల సంఘం), జి. మహేష్ కుమార్(తెలంగాణ సీడ్ కార్పొరేషన్ అసోసియేషన్), సుగంధిని ఎస్. వివేక్(స్పాస్ ఫోరం), తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్

### -మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 7: బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్, రంజాన్ పండుగలను ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకొంటారని , ఈ రెండు పండుగలు త్యాగాలకు ప్రతీకగా నిర్వహించుకోవడం మనం చూస్తున్నామని అన్నారు.బక్రీద్ సందర్భంగా అందరూ బాగుండాలని ఆయన అల్లాను ప్రార్థించారు. దేశంలోని పరిణామాలను గమనిస్తూ మతసామరస్యం పాటిస్తూ సెక్యులర్ భావాన్ని కాపాడుకుంటూ రాష్ట్ర ,జిల్లా ప్రజలు ముందుకు వెళ్లాలన్నారు. తాము ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికై మొదటినుండి కృషి చేస్తున్నామని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొట్లాడి కల్పించడం జరిగిందని, ఇప్పటికీ అది కొనసాగుతున్నదని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని, వారి సొంత కాళ్లపై వారు నిలబడే విధంగా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోవడంతో పాటు, వ్యాపార రంగంలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అంతేకాక పేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టామని, ఏ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని



, మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గాను దశలవారీగా, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి పేదవాడికి అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. నల్గొండ పట్టణంలో 34 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా దీనిని ప్రారంభించుకోబోతున్నామని,ఈ కేంద్రం ద్వారా మహిళలు టైలరింగ్ తో పాటు, ఎంబ్రాయిడరీ తదితర అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, మహిళలు, పేద వారు సొంతంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ హరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మత పెద్ద హాఫీసుద్దీన్, తదితరులు ఉన్నారు.

# టైగర్ జోన్ పేరుతో గ్రామాలను, సాగు భూములను ఖాళీ చేయించే కుట్రలను జిల్లా ప్రజలు తిప్పికొట్టాలి

తెలంగాణ పత్రిక.,(ఆసిఫాబాద్)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెవెన్యూ గ్రామాలను, భూములను ఫారెస్ట్ భూములుగా మార్చాలని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను జిల్లా ప్రజానికం, రైతాంగం ఐక్యమై తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ గారు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ దుర్గం దినకర్ అధ్యక్షతన పట్టణంలోని కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ కాగజ్ నగర్ ప్రాంతాన్ని టైగర్ జోనుగా ప్రకటించడం అన్యాయమని అన్నారు. దీనిలో భాగంగానే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకాలను, రోడ్లు, మంచినీటి బోర్లు, త్రీఫేస్ కరెంటు, అంగన్వాడి బిల్డింగ్ లను, స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణాలను మొదలుకొని జిల్లా సాగునీటి ప్రాజెక్టులైన కుమురం భీం, జగన్నాథ్ పూర్ ప్రాజెక్ట్ వరకు నిధుల కేటాయింపు నిలిపివేశారని ఆరోపించారు. పట్టాలు ఉన్న భూముల్లో కూడా వ్యవసాయం చేయకుండా అడ్డుకోవడం రోజురోజుకి పెరుగుతుందని, 1950 కి ముందు మ్యాప్ ప్రకారం అటవీ ఉందని, శాటిలైట్ మ్యాప్ లు ఉన్నాయని భూములు ఖాళీ చేయించడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. గ్రామాలలోని గిరిజన, గిరిజనేతర ప్రజలను ఖాళీ చేయించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. కేంద్రం చేస్తున్న ఈ ప్రయత్నం పట్ల కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు వెతక వైఖరి అవలంబించకుండా పోరాటానికి ముందుకు రావాలని సూచించారు. పాత టైగర్ జోన్ ని




కొత్త ప్రాంతాలకు విస్తరింపజేస్తూ కాగజ్ నగర్ టైగర్ జోన్ నీ ప్రకటించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న అటవీ భూములను, ఖనిజ సంపధను బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ లోని ఆదివాసీలు పుల్లతో సావాసంచేసిన వారేనని, కానీనేడు పులుల పేరు చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వ్యవసాయం చేయనీయకుండా, సొంత ఇల్లు కట్టుకోకుండా అడ్డుకోవడం సరికాదని దీనికి వ్యతిరేకంగా ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గొడిసెల కార్తిక్, మాల శ్రీ, టికానంద్, సాయి క్రిష్ణ, జె.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

### రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 7. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో ఉన్న భీమ లింగేశ్వర శివలింగం దగ్గర బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొని. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ విమర్శించారు. మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల మూసీ నది ఒడ్డున ఉన్న భీమలింగేశ్వర స్వామి ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రధాని మోదీ పై చేసిన విమర్శలకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు,రాష్ట్ర ముఖ్యమంత్రి సంగెం గ్రామాన్ని సందర్శించి ఇక్కడున్న శివయ్య దేవాలయం అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు ప్రకటించడం జరిగిందని మూసి ప్రక్షాళన చేస్తానని మూసి నీరును సాగు తాగుకు ఉపయోగపడే విధంగా శుద్ధి చేస్తానని ప్రకటించడం జరిగిందని,ఇప్పటి వరకు ఏది కూడా జరగలేదని ఎద్దేవా చేశారు, మోడీ ప్రభుత్వాన్ని విమర్శించే బదులు ప్రభువు అభివృద్ధి పైన ఆలోచన చేయాలని, అభివృద్ధి చేసే దిశలో బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడిచిన అమలు చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల



అమలులో తమ పార్టీ ప్రజాపక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి కందుల తానేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్ గౌడ్, బిజెపి మండల నాయకులు లోడే లింగస్వామి గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎలిమినేటి వెంకటేశం మందుల నాగరాజు ఎదురుగట్ల వెంకటేశం మందడి రంజిత్ రెడ్డి బుంగమట్ల మహేష్ కొత్త రామచంద్రం పబ్బు రమేష్ చెరుకు దానయ్య సంఘం గ్రామం నుండి బిజెపి పార్టీ నాయకులు గంగపురం శ్రీనివాస్ గంగపురం నరేష్ టి హెచ్ విస్తారి బి మహేష్ బి లింగస్వామి జే మహేష్ టీ మహేందర్ బొడిగె లింగస్వామి జి శంకర్ కే జయమ్మ పద్మ,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల రాజ్యం కోసం సిపిఐ పోరాటం..!

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

హుస్నాబాద్ ప్రతినిధి, జూన్ 7 (తెలంగాణ పత్రిక) శ్రమజీవుల రాజ్యం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్త స్థాయి నుండి నాలుగు దశాబ్దాల పాటు అలు పెరుగని ప్రజా పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ అన్నారు.సిపిఐ నాయకులు వెల్పుల బాలమల్లు వర్దంతి సభను హుస్నాబాద్ లోని సిపిఐ భవన్ లో నిర్వహించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ కొహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన బాలమల్లు చిన్నతనం నుండే అనాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు మహ్మదపూర్ మృతవీరులు అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డి పోరాటాల చరిత్ర చదివి ఇందుర్తి శాసన సభ్యులు దేశిని చిన మల్లయ్య చాడ వెంకటరెడ్డి చేసిన ప్రత్యేక్ష ప్రజా ఉద్యమాలకు ఆకర్షనీయులైన వెల్పుల బాల మల్లు విద్యార్థి యువజన వ్యవసాయ కార్మిక సంఘం దళిత హక్కుల పోరాట సమితిలో పనిచేసి సిపిఐలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తు మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ ప్రాంతానికి వరద కాల్వ ద్వారా సాగునీరు అందించేందుకు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం కొసం 2003లో అప్పటి కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శిగా 2013లో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాదయాత్రతో పల్లే ప్రజలను చైతన్య పరిచిన గొప్ప నాయకుడు వెల్పుల బాలమల్లు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గడిపె మల్లేశ్ అన్నారు. బాలమల్లు ఆశించిన పేదల రాజ్యం తాగు సాగు నీరు కోసం



యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం పేదలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు పొందడంలేదని, సిపిఐ ప్రజా సంఘాలు చేస్తున్న ప్రజా పోరాటాల్లో నేటి యువత భాగస్వామ్యులై అవినీతి పాలకులు నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ అధికారుల పనితీరుపై పోరు సాగించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎగ్గోజు సుదర్శన్ చారి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల నాయకులు పొదిల కుమారస్వామి,మెటే మాధవ్ పొదిల కనకస్వామి కొమ్ముల జమున,వెల్పుల బాలమల్లు కుమారుడు కుమార్తె చంద్రశేఖర్, చందన తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట బాలల భవితకు బంగారు బాట

ఇల్లంతకుంట జూన్ 7 తెలంగాణ పత్రిక :బడి బాట కార్యక్రమం సందర్భంగా శనివారం ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు బడి పిల్లల గుర్తింపు, కర పత్రాలతో,ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఉపాధ్యాయులు గ్రూపులుగా ఏర్పడి. మండలంలోని, జంగం రెడ్డి పల్లి,తిప్పాపూర్, వెంకటాపూర్,ముస్కానిపేట, వంతడుపుల,, ఒబులాపూర్, వెంకట్రావుపల్లి, గొల్లపల్లి, సోమారంపేట గ్రామాలలో ఇంటింటా తిరిగి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తామని. ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపియాలని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రేమలత మాట్లాడుతూ ఇల్లంతకుంట పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్, ఐ ఎఫ్ పి డిజిటల్ బోర్డులు, మరెన్నో మంచి సదుపాయంలున్న ఉత్తమ పాఠశాల అని,బడి ఈడు పిల్లలందరు బడిలో చేరాలని సూచించారు.తమ పాఠశాలలో సైన్స్ నందు రాష్ట్రీయ , జాతీయ మరియు అంతర్జాతీయ,స్థాయికి వెళ్ళిన విద్యార్థులు ఉన్నారని, అదేవిధంగా ఆటలు, సాంస్కృతిక రంగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు.




అంతే కాకుండా మొన్న ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ మైన మార్కులు(564) సాధించి మన జిల్లా లోనే మంచి పేరు సంపాదించిం దని పేర్కొన్నారు.అదే విధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాలు ఆగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఆట పాటలతో విద్యను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వి. మహేష్ చంద్ర, ఆర్. రమణారెడ్డి, ఎస్. మధుసూదన్ రావు పాల్గొన్నారు

# వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి పరీక్షా శిబిరం

భద్రాచలం జూన్ 7(తెలంగాణ పత్రిక):భద్రాచలం డివిజన్ కార్యాలయం లో (భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా) జూన్ 9న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కంటి పరీక్షలలో కేటరాక్టు సమస్య కలిగిన వారిని వరంగల్ ఆసుపత్రికి వారి సొంత వాహనములలో వరంగల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని అన్నారు. అంతే కాక వారికి ఉచిత మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యము కల్పిస్తారని, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహిస్తంన్నట్లు తెలిపారు. కావున ఈ శిబిరమునకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకుని రావాల్సిందిగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు




వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి తెలియపరిచారు. అంతే కాక రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, హెల్త్ కార్డు కలిగిన పోలీసులు, జర్నలిస్టులు, హెల్త్ కార్డు పై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు కూడా (హెల్త్ కార్డు కలిగిన) అర్హులేనని అన్నారు.